D-000166
174

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

CONTENTS


Oral Answers to Questions

Business of the House

Oral Answers to Questions

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT

*Forty-sixth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Monday, the 31st July, 1967.*

The House met at Half-past-Eight of the Clock.

[ *Mr. Speaker in the Chair* ]

## ORAL ANSWERS TO QUESTIONS.

### VILLAGE OFFICERS AND WATANDARS

641—

* 532 Q.—Sri A. Bhagavantha Rao (Kuchinapudi) :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) whether the Government is aware of the demands of Village Officers and Watandars for statutory protection ;

(b) if so, its nature and scope; and

(c) what action the Government propose to take thereon?

The Minister for Revenue (Sri V. B. Raju) :—(a) Yes, Sir.

(b) & (c) The matter is under consideration of the Government.

శ్రీ ఎ. భగవంతరావు:—ఈ వతనుదారుల విషయం యెంత తొందరగా పరిష్కారం చేస్తే అంత మంచిదని గవర్నమెంటు భావిస్తుందా ?

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, గవర్నమెంటు కూడా చాలా తొందరగా పరిష్కారం చేయాలని భావిస్తున్నది. రెండు మూడు నెలలలోపల ఒక నిర్ణయం తీసుకోబడుతుంది.

శ్రీ ఎం. వీరరాఘవరావు (ప్రత్తిపాడు):— మొదటి ప్రశ్నకు అవునని చెప్పారు. వివరాలు తెలవిస్తారా?

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వారసత్వ పద్ధతి మీద నియామకం జరగదు కనుక యిప్పుడు చేసేటటువంటి నియామకం అంతా కూడా టెంపరరీ బేసిసు మీద చేయాలని ప్రభుత్వ ఉత్తరువులు యిచ్చింది. అట్లా కాకుండా పెర్మనెంటు బేసిసు మీద చేయవలసినదిగా వారి కోరిక. ఇంకొక కోరిక యేమిటంటే జాయింటు స్టాపు కౌన్సిలు యేర్పాటు చేయాలని. తరువాత exemption from passing prescribed tests. అని ఒకటి. తరువాత మినమం యెడ్యుకేషనలు క్వాలిఫికేషన్సు విషయంలో రిలాక్సేషను యివ్వాలనేది. అయిన తరువాత యిక్కడ విలేజి సర్వెంట్సు సేత్సింది. నీరడి వీరి జీతాలు 50 రూపాయలకు పెంచాలని, కమిషను స్కేలు పెంచాలని యివన్నీ కూడా వారి కోరికలు.

శ్రీ టి. సి. రాజన్ (పాలమనీర్):—ఈమధ్య వారు సమ్మె చేసినప్పుడు మంత్రి గారు రాయబారం జరిపి సమ్మె విరమింప చేసిన తరువాత వతనుదారులపైన ప్రభుత్వం యేవో కొన్ని చర్యలు తీసుకున్న మాట పత్రికలలో వచ్చింది నిజమేనా?

శ్రీ వి. బి. రాజు:— అటువంటి విషయం ప్రభుత్వ దృష్టిలోకి వచ్చినది. కాని ప్రభుత్వంయొక్క కోరిక ఏమిటంటే అటువంటి చర్యలేమీ తీసుకోకూడదు, సమ్మె సంబంధించి తీసుకోకూడదు. యితర విషయాలలో లోపాలుంటే తీసుకోవచ్చు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—వతనుదారుల కోర్కెల విషయంలో చాలా ముఖ్యమైనటువంటిది పర్మనెంటు చేయాలనే కోరిక విషయంలో ప్రభుత్వం సుముఖంగా ఉన్నదా విముఖంగా ఉన్నదా?

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, వారసత్వ హక్కయితే ఉండజాలదు... There can be no privileges. కాని విలేజి రీ ఆర్గనైజేషనులో యింతమంది ఉండాలనా వద్దా అనేది, ఆర్టికలు 309 క్రింద రూల్సు తయారుచేసి వేటిక్రింద నియామకం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. విలేజి రీ ఆర్గనైజేషను దీనితో సంబంధించి ఉంది. రిట్రెంచిమెంటు వల్ల అనెంప్లాయిమెంటు కలుగుతుంది కనుక చాలా దీర్ఘంగా ఆలోచిస్తున్నాము.

శ్రీ కె. ఆంజనరెడ్డి (హిందూపూర్).—అధ్యక్షా, ఇప్పుడు ఉన్న వతనుదారులు వారి జీతాలు చాలవనే నిరుత్సాహంతో రైతులకు అన్యాయం చేసే ప్రమాదం ఉన్నది కాబట్టి వారికి లోయరు డివిజను గుమాస్తా స్కేలు యిచ్చి పకడ్బందీగా పని చేయడానికి ఆలోచన ఉందా?

శ్రీ వి. బి. రాజు:—ఇంతవరకు ఒకసారి మనవిచేసి ఉన్నాను. ప్రతి గ్రామానికి ముగ్గురు విలేజి ఆఫీసర్సు ఉన్నారు. పట్వారీ, మాలీ పటేలు, పోలీసు పటేలు. వారికి స్కేలుమీద కొంత ప్రతినెల ఆదాయము ఉంది. డి. యే. యెట్లాగు అలవెన్సు ఉంది. ఆంధ్ర ప్రాంతం కంటె నాలుగైదు రూపాయలు తక్కువ ఉన్నమాట నిజమే కాని యల్.డి.సి. స్కేలు యివ్వడానికి—యింతమందికి యిచ్చే శక్తి ప్రభుత్వానికి లేదు.

శ్రీ ఆర్. మహానంద (దర్శి):— అధ్యక్షా, పంచాయితులకు యెగ్జిక్యూటివు ఆఫీసర్సును వెయ్యాలనే ఆలోచనలో ఉందంటున్నారు. వీరిని యెక్సఫిషియో యెగ్జి

క్యూటివు ఆఫీసర్సుగా వేస్తే విలేజి లెవెలు వర్కరు పని గ్రామాధికారి పని యిచ్చి రెమ్యూనరేషను కల్పించే విషయం ఆలోచిస్తారా ?

శ్రీ వి. బి. రాజు:—వారి విషయంలో మనవిచేశాను. విలేజి రీఆర్గనైజేషను మీద కూడా వీరి భవిష్యత్తు ఆధారపడి ఉంది. విలేజి లెవెలు వర్కరు, పంచాయతీ శక్రటరీగా చార్జి తీసుకుని యీ మూడు ఫంక్షన్సు ఒకరికే కంబైను చేసి ఉన్నితను కమిటీ చేసిన సిఫార్సు ప్రకారం రీఆర్గనైజు చేసి యెకనామికు యూనిట్సుగా చేసి వేతనం పెంచే విధముగా చేయదానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కాని దీనివల్ల రిట్రెంచిమెంటు అవుతుందనే భయంవల్లనే ముందడుగు వేయలేకుండా ఉంది.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల):—అధ్యక్షా, శిస్తు వసూలుచేసే కార్యక్రమాన్ని పంచాయతులకు అప్పచెప్పి గ్రామాధికార్లను పంచాయతి సిబ్బందిగా మార్చి జీత భత్యాలు పంచాయతీనుండి యిచ్చే సదుపాయాలు చేస్తారా, ప్రభుత్వం జీతాలు యివ్వలేనప్పుడు మరి ?

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, శిస్తు వసూలు చేయడం పంచాయతులకు అప్ప చెప్పితే జరిగే పని కాదు. పంచాయతి ప్రాపర్టీ టాక్సులు వసూలు చేయాలంటే కూడా చేయలేకుండా ఉన్నారు. శిస్తు వసూలు చేసేటప్పుడు గవర్నమెంటు ఉద్యోగి చేతిలోనే ఉండవలె. శిస్తువేసే అధికారం ఉండవచ్చు. శిస్తువేయడం ఒకటి, వసూలు చేయడం ఒకటి. వసూలు చేసే యేజెన్సీ ఒకటే ఉండడం మంచిదని ప్రభుత్వం యొక్క అభిప్రాయం.

శ్రీ సి.వి.కె. రావు (కాకినాడ):—వారసత్వం ఉండదని మంత్రిగారు ఖచ్చితంగా చెబుతున్నారు. మన సమాజంలో పెద్ద పెద్ద ఆస్తిపరులు, మిగతావారికి వారసత్వం ఉందికదా, చిన్న ఉద్యోగులకు కొన్ని వందల సంవత్సరాలనుంచి యీ పరిపాలనలో అట్ట అడుగున ఉండి పని చేసేటప్పుడు వారసత్వం రద్దు చేయడం మంచిది కాదని అనుకుంటాను. తిరిగి ఆలోచిస్తారా ?

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, ఒకటి, ఉద్యోగము: రెండు ఆస్తి. ఆస్తికి వారసత్వం ఉంది. కాన్‌స్టిట్యూషను ఒప్పుకుంటున్నది. కాని ప్రభుత్వ ఉద్యోగానికి వారసత్వ హక్కు కాన్‌స్టిట్యూషను ఒప్పుకోదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల): అధ్యక్షా, మంత్రిగారు శలవిచ్చినట్లు విలేజి రీఆర్గనైజేషనులో చాలా ముఖ్యమైన సమస్య ఆలస్యముగా పరిష్కారమైతే మొత్తం కార్యక్రమాలు నష్టపోతాయి కాబట్టి ఉన్నితను కమిటీ మీద ఆధారపడి నిర్ణయం తీసుకుంటారా లేక వేరే కమిటీని వేసి దానిని సాధ్యమైనంత త్వరలో కూలంకషముగా పరిశీలనచేసి నిర్ణయానికి వచ్చేటట్లు చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—మిగతా కమిటీలు అనవసరం. ప్రభుత్వం ముందర అంత బోగట్టా ఉన్నది. దాని మీద నిర్ణయం తీసుకోవడమే. అదే మనవిచేశాను. ప్రభుత్వ పక్షాన నిర్ణయం తీసుకొనే ముందు ప్రభుత్వ విధానం యేమిటో దాని వైటు పేపరు సభ ముందర ఉంచబడుతుంది, రెండు మూడు నెలల కాలంలోపల.

శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు (నర్సాపూర్) :— అధ్యక్షా, పంచాయతీలు విధిస్తున్న యింటిపన్ను వగైరాలు గ్రామాధికారులు వసూలుచేసే పద్ధతి ఆలోచనలో ఉన్నదా?

శ్రీ వి. బి. రాజు :— అదే మనవిచేశాను. పంచాయతి పన్నులు గాని అన్ని ప్రభుత్వ పన్నులు గాని కూడా విలేజి ఆఫీసర్సు ద్వారా వసూలు చేయించి పంచాయతి సెక్రటరీగా నియామకం చేయడానికి వీలుంటుందేమోననేది ఆలోచన యోగ్యం అయి ఉంది అని ప్రభుత్వం ఆలోచనచేస్తున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— ఈ సంవత్సరం శిస్తులు వసూలుచేయడం ఆపేశారు కదా రెమ్యూనరేషను యే పర్సెంటేజి మీద యిస్తారు? తెలంగాణా గ్రామోద్యోగులకు పర్సెంటేజి ప్రకారం యిస్తారు, యీ సంవత్సరం యేమి చేస్తారనే అనుమానం వస్తున్నది. యేమి చేస్తారు?

శ్రీ వి. బి. రాజు :— ప్రభుత్వం యీ విషయంలో కమీషను దొరకడానికి వీలులేకపోయింది. కాబట్టి వెనుక సంవత్సరంలో యే స్కేలు దొరికిందో యెడ్వాన్సుగా యివ్వడానికి వీలుంటుందేమో ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

REGULARISATION OF THE SERVICES OF TAHSILDARS

642—

* 117 Q.— Sarvasri S. Jaganadham and Ch. Satyanarayana (Ponduru) :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) whether it is a fact that services of several Tahsildars in the State of Andhra Pradesh have not been regularised and their increments have not been paid for the last 10 years; and

(b) if so, the reasons therefor?

Sri V. B. Raju :—(a) No Sir, the Services of all the Tahsildars have been regularised. This regularisation was done in a good number of cases in May 1967. The increments due to some of them have not been declared to have satisfactorily completed their probation.

(b) The main reason for not declaring the probation in the case of some Tahsildars is that they worked for some period as B. D. Os during which period they would not have acted as Tahsildars in the parent Revenue Department had they remained there. The point is what portion of their service should count as service in the cadre of Tahsildars for purpose of probation etc., in that cadre on this point some orders were issued in 1958 which were subsequently cancelled in 1962. Again in 1964, these orders were cancelled reverting to the original orders issued in 1958. Several Collectors regularised the services of Tahsildars based on the orders issued in 1962. Even in doing so they did not follow a uniform procedure. So the dates of Commencement of probation of Tahsildars as ordered by the Collectors were since revised and a revised common gradation list as approved by the Government in G. O. Ms. No. 1272 Revenue Dated 2-11-1966. With reference to these revised dates of commencement

of probation, the Board has taken up the working of probation period in each case and declaration of probation. This will be done very soon. This difficulty is not there as regards the Telengana Tahsildars.

(ఎ) లేదండి. తహసిల్దార్ల యొక్క సర్వీసెసు, వారియొక్క ఉద్యోగం విషయాలు రెగ్యులరైజేషను సరిచేయడం జరిగిపోయింది. కాని వారియొక్క యింక్రిమెంట్సు విషయంలో, కొంతమంది యింక్రిమెంట్సు విషయంలో ఆటంకం కలిగింది. ఆ ఆటంకం కూడా విడివిడిగా ప్రతి తహసిల్దారుకు యింక్రిమెంటు, స్కేలులో ఉన్న యింక్రిమెంటు దొరకడానికి ఆటంకాలు తీసివేయబడుతున్నాయి.

(బి) అటువంటి ఆటంకం రావడానికి కారణం యేమిటంటే యిది తెలంగాణా ప్రాంతంలో తహసిల్దార్లకు వర్తించదు. వారికి యిబ్బంది లేదు. ఆంధ్ర ప్రాంతం తహసిల్దార్లు కొంతమంది వారు బి.డి.వో. పనిచేస్తున్నప్పుడు ఆ కాలంలో వారు రెవిన్యూ డిపార్టుమెంటులో ఉన్నట్లయితే తహసిల్దారు పనిచేసి ఉండేవారా లేదా అనుమానం రావడం వల్ల 1958 నుంచి యీ విషయం చర్చ జరుగుతూ వచ్చింది. ప్రొబేషను పీరియడు అయినదా లేదా అని నిర్ణయం తీసుకోవడం కోసం 1962 లో నిర్ణయం తీసుకొనబడినది. కొంతమంది కలెక్టర్లు అమలుచేశారు. 1964లో మళ్లా నిర్ణయం రద్దు చేసినప్పుడు 58లో తీసుకున్న నిర్ణయం అమలుచేయడానికి ప్రయత్నం జరిగినది. ఈ విధముగా కొంత వెనక్కు వెళ్ళడం, ముందుకు రావడం సందిగ్ధావస్థ ఉన్నప్పుడు కొంతమంది తహసిల్దార్లు ప్రొబేషను పీరియడు డిక్లేరు చేయడం జరగ లేదు. దానివల్ల యింక్రిమెంటు ఆటంకం కలిగింది. రెవిన్యూబోర్డు పరిశీలించి నిర్ణయానికి వచ్చింది. తొందరగా పరిష్కారం అయిపోతుంది.

శ్రీ చౌదరి సత్యనారాయణ :—అధ్యక్షా, రెవెన్యూబోర్డు సర్టిఫికెట్సు ఇవ్వడములో చాల జాప్యం జరుగుతోంది. ఈ జాప్యానికి కారణము రెవెన్యూబోర్డు వారిది అయివుంది. 7, 8 సంవత్సరాల నుంచి increments ఇవ్వవలసి వుంది. 7, 8 వేల రూపాయల వరకు తహశీల్దార్లు మా శ్రీకాకుళం జిల్లాలో వున్నారు. నరసన్నపేట తహశీల్దారుకు 8 సంవత్సరాల నుంచి increment రావాలి. తొందరగా రెవెన్యూబోర్డు నుంచి సర్టిఫికెటు పంపే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :— ఇప్పుడే మనవిచేశాను. 1958 నుంచి జాప్యము జరుగుతూ వచ్చింది. కాని 2-11-1966 తేదీన ప్రభుత్వము common gradation list ని approve చేసి ఉత్తర్వులు యిచ్చినది. ముందు ఆలస్యము జరగకుండా తొందరగా పరిష్కారమవుతుంది.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :—అధ్యక్షా, జాయింటు పట్టాలను విడ తీయడానికి తహశీల్దార్లను వేసే ఆలోచన ప్రభుత్వము వద్ద వున్నది. తొందరగా స్పెషల్ తహశీల్దార్లను appoint చేసి ఇంతభూమి, ఇంతశిస్తు అని నిర్ణయించడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :— ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ టి. నాగేశ్వరరావు (మంగళగిరి) :—ఒక్కరోజు కూడ R. I. గా పని చేయని వారికి, ఏదో రెవెన్యూ డిపార్టుమెంటులో lien వుండడము వల్ల ఎవరినైన తహశీల్దార్ల లిస్టులో వేయడము జరిగినదా.

Sri V. B. Raju :—Notice, Sir.

శ్రీ ప్రగడ కోటయ్య:—అధ్యక్షా, increment ఇవ్వడములోను, regularise చేయడములోను తెలంగాణాకు ఏమీ ఇబ్బంది జరగలేదు. ఆంధ్రకు జరిగింది అన్నారు. అసలు ఇప్పటికైనా integrated list తయారయిన దంటారా? లేక తయారు కాలేదంటారా?

శ్రీ వి. బి. రాజు :— ఆ భోగట్టా ఇప్పుడు నా దగ్గరలేదు. సీనియారిటీ విషయములో ఏమీ ఇబ్బందిలేదు. ప్రశ్న probation period. Increment కి సంబంధించినది.

SALE OF GOVERNMENT LAND BY PATELS AND PATWARIES

643—

* 719 Q.—Sri K. Rajamullu (Chinnur) :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) whether it is a fact that extensive tracts of Government land where scores of grape yards are in sight along the road sides leading to Mahaboobnagar, Nagarjunasagar, Warangal, Alwal, Medchal and Sholapur which had beed lying idle for decades were sold to private investors from different parts of the country by the local patels and patwaries claiming that they were the owners of the lands; and

(b) if so, whether the Government will probe into the whole matter in order to find out the ownership of the lands?

Sri V. B. Raju :—(a) Lands were sold to vine growers by private owners, some of whom may be patels and patwaris.

(b) In the absence of specific complaint no investigation as to how they got those lands can be taken up. Since the patels and patwaries in the Telangana area are watandars, they might have inherited their ancestral lands.

(ఎ) హైదరాబాదు పట్టణము చుట్టుప్రక్కల చాల భూములు ద్రాక్షతోటలకు అమ్మబడినవి. ఆ అమ్మిన వారిలో పటేలు, పట్వారీలు కూడ వుండి వుండవచ్చు. ఎందుకంటె వారసత్వముగా వారికి సంక్రమించిన భూములు వుండవచ్చు. ఆ భూములు అమ్ముకొని వుండవచ్చు.

(బి) ఏదైన ప్రత్యేకమైన కేసు లేనిదే ఇన్వెస్టిగేషను చేయడానికి వీలుండదు. ఇది జనరల్ క్వశ్చన్. కనుక ఇన్వెస్టిగేషన్‌కు అవకాశంలేదు.

CHIEF MINISTERS CONFERENCE

644—

* 611 Q.—Sri K. Rajamallu :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state ;

(a) the decision taken at the meeting of the Chief Ministers on April 8th and 9th in regard to stepping up of local procurement and other measures necessary for meeting the food situation in the country; and

(b) whether the Government of Andhra Pradesh has agreed in the meeting of Chief Ministers to help any of its neighbouring deficit States by supplying foodgrains from its surpluses if available?

Sri V. B. Raju :—(a) It was decided that every effort should be made to intensify procurement of rice in the country both in the surplus and deficit states.

(b) Yes, Sir.

(ఎ) ఆ సమావేశములో రాష్ట్రములో ఎక్కువ ధాన్యసేకరణ జరిపి, తరుగు రాష్ట్రాలకు, రాష్ట్రములోని తరుగు ప్రాంతాలకు సప్లయి చేయడానికి రాష్ట్రప్రభుత్వము గట్టి చర్యలు తీసుకోవాలని నిర్ణయించడము జరిగింది.

(బి) అవును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఆంధ్రదేశము నుంచి యెంత ధాన్యము ఇస్తామన్నారు. ఏ యే రాష్ట్రానికి యెంత పంపించారు.

శ్రీ వి. బి. రాజు :—ఇక్కడ నుంచి తరుగు రాష్ట్రాలకు 6 లక్షల టన్నుల బియ్యమును సప్లయి చేయగలుగుతాము అని అంచనా వేసి చెప్పగలిగాము. మనకు కేంద్రము 2 లక్షల గోధుమలు, మైలో సప్లయి చేయాలని కోరినాము. మొన్న 29—7—67 వరకు రాష్ట్రమునుంచి బయటకు 3,65,753 టన్నులు పంపించగలిగాము. ఇందులో 2 లక్షల 73 వేల టన్నుల బియ్యము కేరళకు పంపగలిగాము. బీహారుకు 31,609 టన్నుల seed పంపగలిగాము.

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, ఇతర రాష్ట్రాలనుగురించి చెప్పారు. మన రాష్ట్రములో వున్న తరుగు ప్రాంతాలకు ఎంత procure చేసినారు? ఇప్పుడు ఎంత సిద్ధముగా వున్నది?

శ్రీ వి. బి. రాజు :—మన రాష్ట్ర అవసరాల కోసము మొన్నటి వరకు 96,107 టన్నులు procure చేయగలిగాము. ఈ రోజున Ware-housing Corporation Godowns లో F. C. I. క్రింద గాని లేక State Godowns లో గాని మొత్తము 51 వేల టన్నుల ధాన్యము వుంది. మిల్లర్సు దగ్గర బియ్యముగా తయారుకావడానికి వేరే ధాన్యముకూడ వుంది. అక్కడ 51 వేల టన్నుల బియ్యము కూడ వుంది.

శ్రీ వి.సి. కేశవరావు (సంతనూతలపాడు) :—అధ్యక్షా, మన రాష్ట్రమునుంచి 3 లక్షల టన్నులకు పైగా బియ్యము పంపించాము అన్నారు. మన రాష్ట్రానికి ఇతర రాష్ట్రాలనుంచి జొన్నలు ఎంత దిగుమతి చేశారో చెబుతారా?

శ్రీ వి. బి. రాజు :— మహారాష్ట్రకు మన రాష్ట్రమునుంచి 9,424 టన్నుల బియ్యమును పంపాము. 5 వేల టన్నుల జొన్నలు ఇవ్వాలని వారినీ కోరితే 3 వేల టన్నులు పంపడానికి వారు ఏర్పాటు చేస్తున్నారు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :—అధ్యక్షా, మనము కేరళకు యెంత పంపించాలని నిర్ణయమైనది. కేరళ రాష్ట్రానికి మనకు అటువంటి అగ్రిమెంటు జరిగితే దానిని honour చేస్తున్నామా?

శ్రీ వి. బి. రాజు :—రాష్ట్రాల మధ్య అగ్రిమెంటు కాదు. ప్రతి నెల ఏ యే రాష్ట్రానికి ఎంత పంపించవలసివుంటుందో 1 వ తేదీకి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అంచనా పంపిస్తారు. ఆ అంచనా ప్రకారం ఆ యా ప్రాంతాలకు ఇవ్వగలుగుతాము. ఒక్కొక్కసారి అంతకు మించి యివ్వగలుగుతాము. ఒక్కొక్కసారి అంతకన్న తక్కువ పంపగలుగుతాము.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో intensive గా లక్షల కొలది బస్తాల ధాన్యము వసూలు చేశారు. Procure చేసే ఆ ఏరియాలోనే సామాన్య ప్రజలకు బియ్యము దొరకడంలేదు. కుంచము బియ్యము రూ. 4–8–0 అమ్ముతున్నది అని పేపర్సులో వస్తున్నవి. అది మంత్రిగారి దృష్టికి వచ్చినదా? వస్తే ఏమి action తీసుకొంటారు?

శ్రీ వి బి. రాజు :—తూర్పుగోదావరిజిల్లాలో ధరలు పెరిగినవని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. Intensive procurement జరుగుతోందని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఆ విషయములో అనేకసార్లు ఇక్కడ చర్చజరిగింది. ప్రభుత్వముకూడ దాన్నిగురించి బాగా పరిశీలిస్తున్నది.

శ్రీ ఇ. వాడపల్లి (తాళ్ళరేవు) :—అధ్యక్షా, గోధుమలు, బియ్యము దొరకడం కష్టమవుతున్నది. అందువల్ల హరిజన హాస్టల్సులో వుండి చదువుకొనే పిల్లలకు ఇబ్బందిగా ఉంటున్నది. కనుక వాటిని యివ్వడానికి ఏర్పాటు చేస్తారా?

శ్రీ వి. బి. రాజు :—మొన్ననే ఒక సూచన వచ్చినది. హాస్టల్సుకు ప్రత్యేకముగా supply చేయాలని. ప్రభుత్వం ఆ సూచనను పరిశీలిస్తున్నది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ఆహార కొరత సందర్భములో మనము black market ను చూస్తున్నాము. దేశముమొత్తముమీద ఆహారసమస్యను తీసుకొన్నప్పుడు ఒక రాష్ట్ర ప్రభుత్వము ఇంకొక రాష్ట్రప్రభుత్వముతో ఇదే పద్ధతిలో వ్యవహరించినట్లు తెలుస్తున్నది. మొక్కజొన్నలు రూ. 55, రూ. 56 ల చొప్పున బిల్లువేసి రైతుకు రూ. 75 ల చొప్పున చెల్లించి బీహారు ప్రభుత్వము నుంచి రూ. 115 ల చొప్పున వసూలు చేసుకొనడము జరిగింది. అది ప్రభుత్వ దృష్టికి వచ్చినదా?

శ్రీ వి. బి. రాజు :— మొక్కజొన్నలు ప్రభుత్వము సేకరించడము లేదు. కోఆపరేటివ్ ఆర్గనైజేషన్సుకు మొత్తము monopoly గా యివ్వబడింది. ఇక్కడ కోఆపరేటివ్ ఆర్గనైజేషను అక్కడ కోఆపరేటివ్ ఆర్గనైషనుకుగాని, అక్కడి ప్రభుత్వానికిగాని పంపించాలి. వారి మధ్య ఉన్న విషయము. దీనిని ఎవ్వరూ పత్యేకముగా ప్రభుత్వ దృష్టికి తీసుకుని రాలేదు.

శ్రీ యన్. రాఘవరెడ్డి (నక్రికల్):—అధ్యక్షా, మన రాష్ట్ర అవసరాల కొరకు 51 వేల టన్నులు నిల్వవున్నట్లుగా చెప్పారు. నల్గొండ జిల్లాలో బియ్యము కొరత వుందని కలెక్టరు రిపోర్టుచేస్తే 1,000 టన్నులు బియ్యము మంత్రిగారు ఇస్తామని అంటే 200 టన్నులు మాత్రమే యిచ్చారు. ఇంత తక్కువ ఇవ్వడానికి కారణ మేమి? ఇప్పుడైన అదనముగా ఇవ్వడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ వి. బి. రాజు:—ఇప్పుడు చెప్పిన 50 వేల టన్నులు 20 జిల్లాలలో వున్న godowns లో వున్నవి. ఆగస్టు సెప్టెంబరు, అక్టోబరు ఈ 3 నెలలలోను జిల్లాలకు గాని, లేక statutory rationing areas లో గాని ప్రతి నెలకు 50 వేల టన్నులు కావాలి. అంటే వచ్చే 3 నెలలలోపల లక్ష 50 వేల టన్నులు మన రాష్ట్రానికి కావాలి. ఇప్పుడు మనదగ్గర 50 వేల టన్నులే వున్నవి. నల్గొండ జిల్లా విషయములో కలెక్టరు అడిగారు. అడిగిన ప్రకారమే నేను writing లో కూడ ఉత్తర్వులు ఇవ్వడము జరిగింది. వారు ఇక్కడి godowns నుంచి తీసుకొని పోవాలని వారికి అవకాశము యిచ్చాము. వారు అడిగినట్లుగా సప్లయిచేయబడుతుంది.

డాక్టర్ టి. యస్. మూర్తి (వరంగల్లు):—అధ్యక్షా, ఇప్పుడు ఏ ప్రభుత్వము అడిగినప్పటికి ఇట్లా హుటా హుటీగా మన దగ్గరనుంచి బియ్యము వెళుతున్నవి. మనరాష్ట్రములోనే అనేకచోట్ల బియ్యము కొరతగా వున్నట్లు పేపర్లులో చూస్తున్నాము. 5 వేల టన్నులు కేరళకు కావాలంటే ముఖ్యమంత్రిగారు అంగీకరించి పంపించడము జరిగింది. ఇట్లా బియ్యం అడిగిన వారందరికి పంపిస్తున్నప్పుడు ఆ రాష్ట్రాల ముఖ్య మంత్రులందరు నాగార్జునసాగర్‌లాంటి ప్రాజక్టు పూర్తి అవడానికి మన ముఖ్యమంత్రి గారికి support ఇస్తారేమో కనుక్కొంటారా?

(ముఖ్యమంత్రి) శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇప్పుడు మనమువున్న పరిస్థితులలో, ఇతరులకు ఇబ్బంది వున్న పరిస్థితులలో సాధ్యమైనంత వరకు మనము సహాయము చేస్తాము. తరువాత మిగిలిన సంగతులు చూస్తాము.

శ్రీ జి. శివయ్య (పుత్తూరు):—చిత్తూరు జిల్లాలో వరి ధాన్యం అమ్ముడు పోలేదని ఏప్రెల్‌మాసం నుండి ప్రభుత్వానికి తెలియచేస్తున్నాము. కాని ఇంతవరకు ప్రొక్యూర్‌మెంట్ జరపటం లేదు. ఎందువల్ల చేయలేదు?

శ్రీ వి. బి. రాజు:—ప్రొక్యూర్ చేసేది Food Corporation of India వారికి గట్టిగా చెప్పాము. వారి agents నియామకం చేయమని చెప్పాము. కలెక్టర్లకు టెలిఫోన్ను, టెలిగ్రాముల ద్వారా వెంటనే ప్రొక్యూర్ చేయమని చెప్పాము, బహుశా చేస్తున్నారనే ప్రభుత్వం యొక్క ఆశ.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ):—మనది సర్‌ప్లస్ స్టేటు అంటున్నారు. ప్యాడి గ్రోయింగ్ సెంటర్స్‌కాని అనంతపురం మొదలైన జిల్లాలలో రూరల్ పాపులేషన్ పూర్తిగా ఇగ్నోర్ చేశారు. అక్కడ ఏమీ నిర్ణయిచేయటంలేదు. ఆ జిల్లాలలోని రూరల్ పాపులేషన్‌కు బియ్యం గోధుమలు సప్లయి చేస్తారా?

శ్రీ వి. బి. రాజు:—కలెక్టర్లుతో సంప్రదించి ఎక్కడెక్కడ తరుగువున్నదో పట్టణాలకుకాని, పెద్ద గ్రామాలకుకాని లింక్ షాప్స్ పెట్టి వారికి ఏర్పాటుచేసి వారికి

కావలసిన ధాన్యాన్ని పెరుగుదలవున్న జిల్లాలనుండి పంపిస్తున్నాము. ఈ మధ్య ఒక నిర్ణయం తీసికోవటం జరిగింది. సభ్యుల రిప్రెజెంటేషన్ మీద కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలను ఒక బ్లాకుగాచేసి ఒక జిల్లానుండి యింకో జిల్లాకు పోయేదానికి అవకాశం వుంటుంది. విరివిగా దొరకటానికి అవకాశం వుంటుంది కనుక. అలా ఒక బ్లాకుగా చేయటం జరుగుతున్నది.

శ్రీ వావిలాలగోపాల కృష్ణయ్య:—రెండు లక్షల టన్నుల గోధుమలు మనకు ఇస్తామని చెప్పారు. అదివచ్చిందా? ఎంత వచ్చింది?

శ్రీ పి. బి. రాజు:—దాదాపు లక్ష టన్నుల గోధుమలు, మైలో పిండి వచ్చింది.

CRITERIA FOR GIVING SCHOLARSHIPS

645—

* 1230 Q.—Sri P. Subbaiah:— Will the hon. Minister for Social Welfare be pleased to state :

what was the economic criteria adopted in granting scholarships by the Centre and State during 1966–67 ?

The Minister for Social Welfare (Sri A. Ramaswamy):—A statement is laid on the Table of the House.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

[ Vide answer to L. A. Q. No. 645 (*1230) ]

GOVERNMENT OF INDIA SCHOLARSHIPS.

Scheduled Tribes:— All the Scheduled Tribes candidates applying for Government of India's Scholarships, are awarded Government of India Post-Matriculation Scholarships, without imposing on any economic criteria as per Government of India Regulations.

Scheduled Castes:— All Scheduled Castes candidates who applied for Government of India scholarships were awarded Government of India Post-Matric Scholarships during 1966–67 subject to the rules as indicated below:—

| | |
|---|---|
| (a) In case of students whose parent guardians income from all sources does not exceed Rs. 300 per month.<br>(b) In case of students who are employed and have to support a family, the total income from all sources of the family including their own earning does not exceed Rs. 360 per month.<br>(c) In case of students who are employed on a monthly income upto Rs. 60 per month and have not to support a family. | Full Schorship: |
| (d) In case of students whose parents/guardians income from all sources exceed Rs. 300 per month but does not exceed Rs. 400 per month. | Two thirds maintainance charges and full fees. |

(But in case two or more children of the parents/guardians falling under this income group are selected, the eldest will be awarded 2/3 maintenance allowance while others will get the full amount).

| | |
|---|---|
| (e) In case of students whose parents guardians income from all sources exceed Rs. 400 but does not exceed Rs. 500 per month provided that the number of children receiving post-matriculation education is more than one.<br>(f) In case of students who are employed and have to support a family, the total income from all sources of the family including their own earning exceeds Rs. 360 per month but does not exceed Rs. 475 per month.<br>(g) In case of students who are employed on a monthly Income exceeding Rs. 60 per month but not exceeding Rs. 175 per month and have not to support a family. | Half maintainance charges and full fees. |
| (h) If the income of the parent/guardians from all sources exceeds Rs. 500 per month.<br>(i) If the student is the only child reeeiving post-matric education of parents guardians whose income from all sources exceeds Rs. 400 per month.<br>(j) In the case of students who are employed and have to support a family if the total income from all sources of the family including their own earning exceed Rs. 475 per month.<br>(k) If the student is employed on a monthly income exceeding Rs. 175 per month and has not to support family. | No scholarships. |

STATE GOVERNMENT SCHOLARSHIP

| | |
|---|---|
| Scheduled Tribes<br>Scheduled Castes | The annual income limit of the parents or guardians should not exceed Rs. 3,600 |

శ్రీ.పి. సుబ్బయ్య :—స్కాలర్‌షిప్స్ పెద్ద గొడవగా వుంది. ఎకనమిక్ క్రైటీరియా పెట్టారు. అబద్ధపు సర్టిఫికేట్స్‌వల్ల real poor కు రావటం లేదు. గత ఎసంబ్లీలో ఆ ఎమౌంట్ ప్రిన్సిపాల్స్‌కు ఇస్తే వారు విద్యార్థుల మంచి చెడ్డలు చూసి ఇస్తారా అనే ప్రశ్నవచ్చింది. ఆ సూచనను దృష్టిలో వుంచుకొని ఆ విధంగా సక్రమ పద్ధతిలో జరిపించటానికి పూనుకొంటారా ?

శ్రీ ఎ. రామస్వామి :—అది ఆలోచిస్తున్నారు.

### HARIJAN COLONIES

646—

*1012 Q.— Sri T. C. Rajan:— Will the hon. Minister for Social Welfare be pleased to state:

(a) how many Harijan colonies were sanctioned under subsidiary scheme in the Chittoor district during the period 1962–1967;

(b) how many of them were completed and how many of them were not yet completed; and

(c) the action proposed to be taken on those who do not fulfil the conditions of the agreement to complete such colonies?

Sri A. Ramaswamy:— (a) No colony was sanctioned.

(b) and (c) Do not arise.

శ్రీ టి. సి. రాజన్:—హరిజనుల కాలనీలో హరిజను ఇండ్లు సబ్సిడి ఇచ్చిన దానిలో ఎన్ని ఇండ్లు పూర్తి చేశారు?

శ్రీ ఎ. రామస్వామి:—హరిజనుల ఇండ్లకొరకు గవర్నమెంటు loans క్రింద 250 రూపాయలు, సబ్సిడిక్రింద 150 రూపాయలు, వాలంటరి కంట్రిబ్యూషన్ 200 రూపాయలు ఇచ్చేటప్పుడు—ఒక విషయం మీతో మనవి చేయాలి. బిక్ష పెట్టేటప్పుడు కొంత చాటకు పోతాయి, కొంత ఒలికిపోతాయి, కొంత దక్కుతుంది. ఆ విధంగా ఇవి జరగాయి. ఒక సంవత్సరంలో గవర్నమెంటు మూడు పర్యాయాలు ఆలోచన చేశారు. ఒకప్పుడు 500 రూపాయలు, 250 రూపాయలు. 250 రూపాయలు ఈ కాలనీకొరకు ఇబ్బంది. ఇదంతా అందకు తెలుసు. మీరదంతా త్రవ్వితే ప్రయోజనం ఏమిటి? ఎక్స్‌పేరియన్స్‌లో ఈ ప్రకారం పకచబడింది.

శ్రీ ఆర్. మహానంద:—హరిజనుల ఇండ్లకు సబ్సిడి ఇచ్చేటప్పుడు హిందువులు వుండే ప్రాంతంలో వుండే మధ్య మధ్య ఖాళీ స్థలాలు సేకరించి ఇవ్వటానికి ప్రయత్నిస్తారా?

శ్రీ ఎ. రామస్వామి:—గవర్నమెంటుకు, హిందువులకు, హరిజనులకు ఎలాటి తేడా లేకుండా అందరినీ కలపాలనే ఉద్దేశం వుంది. కాని మీరు రానీయరుకదా.

### LAND UNDER ANDHRA PRADESH CEILING ACT.

647—

*423 Q.— Sarvasri P. Narsareddy (Nirmal), Vavilala Gopala krishnayya, Badri Vishal Pitti (Maharajgunj), K. Butchi Rayudu (Kovvur), Sultan Salahuddin Owaisi (Charminar):— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) what is the total acerage of land in the State that could be taken over by the Government from the land lords under the Andhra Pradesh Ceiling Act; and

(b) what steps Government propose to take for distributing them to the landless people?

Sri V. B. Raju:— (a) Ac. 77,070.53 Cts.

(b) The lands to be taken over will be assigned to the landless poor persons. Subject to the conditions prescribed in Rule 7 of the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Rules 1961.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఏఏ జిల్లాలలో ఎంత వచ్చిందో చెప్పమని అడిగాము. అది చెప్పలేదు. అవి తీసికొన్నారా, గవర్నమెంటు స్వాధీనం అయినదా? కల్టివేషన్‌కు వెళ్ళిందా? లేదని అనంతపురంలో ఒక ఇన్‌స్టెన్స్ చూపించారు.

శ్రీ వి. బి. రాజు: —జిల్లావారి డిటైల్స్ యింకా పూర్తిగా రాలేదు lands declare చేయటం జరిగింది. చాలా కేసులో R. D. O. లు compensation award చేయటం జరిగింది. భూమియొక్క పొజిషన్ యింతవరకు తీసికోలేదు. మొత్తం అంతా 70, 80 లక్షల వరకు compensation కావచ్చునని అంచనా వేయబడింది. రెవెన్యూ బోర్డును ఈ ప్రపోజల్స్ గవర్నమెంటుకు చేయవలసిందిగా కోరటం జరిగింది. ఏ విధంగా ఫేచి ప్రోగ్రాం, జిల్లావారికి ఎట్లా తీసికోవాలని. ఖబ్జా పొజిషన్ యింకా తీసికోలేదు.

శ్రీ పి. నరసారెడ్డి (నిర్మల్):—77 వేల ఎకరాలు వున్నాయన్నారు. సబ్‌మర్జ్ ఏరియాలోని డిస్‌ప్లేస్డు పర్సన్స్ రిహాబిలిటేట్ చేయటానికి ప్రయత్నిస్తారా?

శ్రీ వి. బి. రాజు:— వారికికూడా ప్రిఫరెన్స్ ఇవ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు (తాడిపత్రి):—లాండ్ సేవింగ్ యాక్టుక్రింద భూమి తీసికొన్నాము. ఎవరికైనా యింతవరకు నష్టపరిహారం ఇచ్చారా? అనంతపురం జిల్లాలో ఇకతవరకు ఇవ్వలేదు.

శ్రీ వి. బి. రాజు:—ఇంతవరకు ఇవ్వలేదని మనవిచేశాను. డబ్బు కొరతవల్ల తొందరగా చేయలేని పరిస్థితివుంది.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—జిల్లాలవారి ఎంతెంత భూమి దానిక్రింద డిక్లేర్ చేసి ఎప్పటిలోగా ఇస్తారో అ information అంతా టేబుల్‌మీద పెడతారా?

శ్రీ వి. బి. రాజు:—ఆ వివరాలు వచ్చిన తరువాత ఇస్తాను.

శ్రీ సి. వి. కె. రావు:—లాండ్ సీలివింగ్ యాక్టులోని ప్రొవిజన్ అమలుచేసే విషయంలో సంపూర్ణంగా సబ్‌మర్జు అవుతాయని నేను మనవిచేశాను. ఈ సందర్భంలో గట్టి చర్యలు తీసికొంటారా? లేకపోతే లాండ్ సీలివింగ్ యాక్టు, లాండ్ 'సి' యాక్టు, ఛీటింగ్ యాక్టుగా తయారవుతుంది.

శ్రీ వి. బి. రాజు:— ఈ సీలింగుయాక్టు ప్రకారం $4\frac{1}{2}$ family holdings పైగా ఉన్నవారు. Declaration చేయాలి. వారు అలా declare చేశారు. వారికి కాంపెన్‌సేషన్ యిచ్చి, ఆ భూమిని ప్రభుత్వం పంచాలి.

శ్రీ జి. సి. వెంకన్న:—సీలింగు యాక్టుప్రకారం తీసుకొన్నారు. బాగానేఉంది. అది పంచడం ఆలస్యం అవుతూంటే రైతులు ఆ భూమిని సారవంతము చేయుటలేదు.

అందుచేత వెంటనే ప్రభుత్వం take up చేసి landless poor కు పంచడానికి పూనుకొంటారా?

శ్రీ వి. బి. రాజు:—డబ్బులేని పరిస్థితి వచ్చింది. 70, 80 లక్షలు కావాలి. డబ్బుఉంటే ఇదివరలోనే అయిపోయేది. వివరాలు కోరారు తప్పకుండా చెబుతాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—యాక్టువచ్చి 15 సంవత్సరాలు అయింది. $4\frac{1}{2}$ కుటుంబకమతాలు దాటినవారిని deceare చెయ్యమన్నారు. మీరు ఆ యాక్టును అమలుపరచనందున భూస్వాములు పంచుకుంటున్నారు. గుట్టలు, పర్రెలు declare చేస్తున్నారు. ఏదో phased కార్యక్రమంలో అమలుజరుపుతున్నాం అన్నారు. దీనివల్ల ఉపయోగం ఏమిటి?

శ్రీ. వి. బి. రాజు :—తెలంగాణాకు ఆంధ్రాకు కలిపి యాక్టు చేసి 6 సంవత్సరాలు ఆయింది. గుట్టలు అయినా పన్ను కడుతున్నవే కదా? 20,499 మంది $4\frac{1}{2}$ family కమతాలకు పైగా ఉన్నదని declare చేశారు. జాప్యం జరగిశం లేదు.

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపురం) :—ఇంత land ఉన్నదని land holders declare చేశారే గాని, ప్రభుత్వం నేరుగా ల్యాండు సీలింగు యాక్టు వచ్చిన తరువాత లెక్కలు వేయించి, ఎంత మిగులు భూమి ఉన్నదో చూచారా?

శ్రీ వి. బి. రాజు :—1953 హైద్రాబాదు ప్రభుత్వం లెక్కలు జరిపించింది. ఆంధ్ర ప్రభుత్వంకు తనకు తాను లెక్కను తీయించింది. ఈ రికార్డులను బట్టి, ఈ శాసనం క్రింద declare చేసిన ప్రకారం లెక్కలు తయారు చేశారు. కాని గుడ్డిగా మాత్రం జరుగలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—రాష్ట్రం తాలూకు లెక్కలు ఉన్నవని చెప్పారు. జిల్లాలు తాలూకు వివరాలు లేవన్నారు. జిల్లాల వివరాలు లేకుండా, రాష్ట్ర వివరాలు ఎలాగ వచ్చాయి? డబ్బు లేక Landless poor కు యివ్వ లేదన్నారు. ల్యాండు మార్టుగేజ్ బ్యాంకులు ఉన్నాయి. వాటిదగ్గర డబ్బు తీసుకొని చేయవచ్చు కదా?

శ్రీ వి. బి. రాజు :—జిల్లాల వారీగా వివరాలు నా దగ్గర ఉన్నాయి. ఏ జిల్లాది అయినా అడుగుతే చెప్పగలను. ల్యాండు మార్టుగేజ్ బ్యాంకులు Land develop గురించి ఉన్నవి.

శ్రీ టి. నాగిరెడ్డి :—మంత్రిగారు చెప్పిన ప్రకారం landlords యిష్టా యిష్టాలను బట్టి యిచ్చిన లెక్కలే ప్రభుత్వం దగ్గర ఉన్నట్లు తెలుస్తున్నది. కనీసం మా గ్రామంలో ఎంత భూమి ఆ చట్టం క్రిందకు వస్తుందో సర్వే చేసిన ఆఫీసరు ఎవరూ లేరు. ఆలాగే ప్రభుత్వం వారు విచారించినట్లు తెలియడం లేదు. ప్రభుత్వం తక్షణమే ఎంక్వయిరీ చేసి ఎంత భూమి ఉన్నదో తేలుస్తారా?

శ్రీ వి. బి. రాజు :—సెక్షన్ 5, 6 ప్రకారం, ఎంత భూమి ఉన్నదో declare చేసే బాధ్యత వారిపై ఉన్నది. దాని ప్రకారం ప్రతి భూస్వామి declare చేశారు. ప్రభుత్వం కూడ పరిశీలన చేస్తున్నది.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఇంకో పది సంవత్సరాలకా ?

శ్రీ వి. బి. రాజు :—ఆ భూమిని అమ్ముకోవడానికి వీలు లేదు.

శ్రీ టి. నాగిరెడ్డి :— అమ్ముతూనే ఉన్నారు.

శ్రీ వి. బి. రాజు :—ఎవరి బాధ్యత మీద అమ్ముతున్నారో తెలియదు. అలా అమ్మకూడదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ సీలింగు ప్రశ్న మీద half-an-hour discussion కు టైము యివ్వాలని కోరుతున్నాను.

DISTRIBUTION OF BANJAR LANDS IN TENALI REVENUE DIVISION

648—

*477 Q.—Sri Y. Venkatarao (Vemur) :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

the extent of banjar land distributed to the landless poor in the Tenali Revenue Division during the last three years ?'

Sri V. B. Raju :— Acs. 321.41 cents.

శ్రీ వై. వెంకటరావు :—బంజర్లు యిచ్చినా సాగు చేసుకొనే పరిస్థితులు Create చేయడం లేదు. వాటి మీద తగిన చర్య తీసుకొంటారా ?

శ్రీ వి. బి. రాజు :—అటువంటివి ఉంటే, ప్రత్యేకంగా మా దృష్టికి తీసుకురండి. తప్పక విచారిస్తాము.

SEIZING OF PADDY BY THE KOVVALI POLICE

649—

*906 Q.—Sri S. Jagannandham (Put by Sri Y. Venkat Rao):— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) whether it is a fact that Rs. 1,61,000 worth of paddy was seized by the police in Kovvali and Denduluru in West Godavari district on 7-4-1967 ;

(b) if so, from whom the paddy was seized :

(c) whether any persons were arrested in this connection and who are they ; and

(d) whether charge sheets have been filed against them ?"

Sri V. B. Raju :— (a) Paddy worth Rs. 56,389.18 only was seized by the police in Kovvali and Denduluru in West Godavari district on 4th and 5th April, 1967.

(b) (i) Sarvasri Vadlapatla Mallikarjun Rao and Gutta Gangadhara Rao of Kovvali.

(ii) Sri Kollipara Lakshminarayana and Smt. Kollipara Varalakshmamma of Denduluru.

(c) No, Sir.

(d) The cases are under investigation.

FAMINE CONDITIONS IN THE STATE

650—

*749 Q.—Sarvasri P. Gunnayya, K. Appala Naidu (Srungavarapukota) Badri Vishal Pitti, K. Butchi Rayudu, B. V. Ramanaiah, (Allavaram) Ch. Satyanarayana Rao (Metpalli) :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) the names of the districts in which famine conditions prevailed in the State during 1966-67 :

(b) whether the Government have prepared any schemes for the famine affected areas : and

(c) if so, the estimated expenditure therefor ?

Sri V. B. Raju :— (a) Drought conditions existed in Srikakulam, upland areas of Krishua, East Godavari, part of Nalgonda Mahaboobnagar, Khammam, parts of Warangal.

(b) Does not arise as the above areas are not chronic famine sticken areas.

(c) Roughly Rs 2 crores as shown below :—

| | Expenditure incurred 65-66 and 66-67 |
|---|---|
| (i) Relief works .. | Rs. 1,13,77,279-92 ps. |
| (ii) Deepening of drinking water wells | 17,78,557-61 ps. |
| (iii) Transport of drinking water. | 3,74,195-16 ps |
| (iv) Supply of fodder in 50% subsidy basis. | 6,33,942-67 ps. |
| (v) Subsidy on food grains : | 21,393-03 ps. |
| (vi) Distress taccavi. | 59,73,600-00 |
| | 2,01,58,873-39 ps |

శ్రీ ఎం. వీరరాఘవరావు :—అధ్యక్షా! తూర్పు గోదావరి జిల్లాలో వున్న కరువు ప్రాంతాలు అయిన 200 గ్రామాలో కరువు పనులు చెయ్యడం గురించి 12 లక్షల రూ॥లు కావాలని Collector గారి దగ్గర నుంచి report వచ్చింది. మార్చి నెలలో రివిన్యూ మంత్రిగారు ఒప్పుకున్నారు. 12 లక్షల రూ॥లు కరువు పనులకు ఏర్పాటు చేశారా!

శ్రీ వి. బి. రాజు :— దీనికి ప్రత్యేకమైన ప్రశ్న కావాలి.

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు :—Chronic famine areas ను గురించి ఏదైనా Master plan తయారు చేశారా? చెయ్యకపోతే యిప్పుడు ఏమైనా చేస్తారా?

శ్రీ వి. బి. రాజు :—యింతవరకు subject మీదే చాలా పెద్ద చర్చ జరిగింది. ముఖ్యమంత్రిగారు సలహా యిచ్చారు. Government of India వారి సలహాతో చెయ్యాలి.

श्री बदरी विशाल पित्ती :— कोई फ्यूमिन कोड हैं क्या ।

श्री यि. बी. राजु :—जी हां है । हैदराबाद का भी हैं और आंध्र का भो हैं ।

WITHDRAWAL OF RECOGNITION TO THE HOSTELS

651—

*899 Q.— Srl S. Vemayya (Put by Sri G. Siviah) :—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) the circumstances under which the recognition of the following Social Welfare Hostels have been withdrawn in the year 1966-66

(1) Social Welfare Boys Hostel, Muthukur, Nellore Taluk.

(2) Social Welfare Girls Hostel, Muthukur, Nellore Taluk.

(3) Social Welfare Boys Hostel, Kavaliyadavalli of Atmakur taluk, Nellore district.

(4) Social Welfare Girls Hostel, Atmakur, Nellore district.

(b) whether it is a fact that the secretaries of the above hostels have rectified the defects pointed out by the Director of Social Welfare ; and

(c) if answer to (b) is in affirmative, the reasons for the delay for the restoration of recognition of the above hostels ?

Sri A. Ramaswamy :— (a) The recognition of the hostels was withdrawn, they were run by Husband and as wife in violation of rule 4 of Boarding Grants Rules.

(b) The matter is still under enquiry.

(c) Does not arise.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా : Hostels recognision cancel చెయ్యడంలో ఏ ప్రాతిపదిక మీద చేస్తున్నారు ? వుంటే ఒక వేళ surprise visit లో యిచ్చినటువంటి బోర్డర్సు కున్న సంఖ్య వుంటే చేస్తాం అన్నారు. తక్కువ అధికారుల తనిఖీ చేసేటప్పుడు గోడలకు సున్నం లేదని పాత్ర సామానులు శుభ్రంగా లేవనే కారణాలతో Hostels recognision రద్దు చేస్తున్నారు ? ఎందువల్ల ?

శ్రీ ఎ. రామస్వామి :—రూల్సు ప్రకారంగా చేస్తున్నారు. భార్య భర్తలు యిద్దరూ హాస్టల్సు పెట్టుకుని నడుపుతున్నారా అనేది ప్రస్తుత ప్రశ్న. యితర ప్రశ్నలు ఎందుకు అడుగుతారు ?

శ్రీ ఆర్. మహానంద :—సున్నం కొట్టలేదని పాత్ర సామానులు సరిగా లేనవి రికగ్నిషన్ రద్దు చేస్తున్నారు అందువల్ల ?

శ్రీ ఎ. రామస్వామి :—బిడ్డల క్షేమంకోసం అవన్నీ చెయ్యవలసిన అవసరం వుంది. అని కూడా సాకులుగా చెప్పితే ఏమీ బాగుంటుంది.

PADDY SEEDS TO BIHAR STATE

652—

*1285 Q.—Sarvasri P. O. Satyanarayana Raju (Yemmiganur) Badrivishal Pitti, B. V. Ramanayya, Ahmad Hussain (Seetharambagh) :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) whether it is a fact that the Government have proposed to send paddy seeds to Bihar State to be distribnted among the needy ryots :

(b) if so, the quantity that is proposed to be supplied : and

(c) whether the same is being sent on the basis of gift ?

Sri V. B. Raju :— (a) Yes, Sir.

(b) 30,000 tonnes.

(c) Despatches are on payment basis.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా! దీనికి ధర ఎవరుయిచ్చారు వారుమాట్లాడరే? ధరవిషయంలో-వాళ్ళు కొన్నదానికన్నా వాళ్ళదగ్గరనుంచి ఎక్కువ వసూలుచేస్తున్నారని వుంది. దీనివిషయంలో ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ వి. బి. రాజు:—ఇది విత్తనాలకు సంబంధించింది. బియ్యానికి control ధర వుంది. విత్తనాలకు 100కి 15% నుంచి 25% వరకు ఎక్కువయిచ్చి కొనడానికి అవకాశంవుంది. వారి Officers యిక్కడకువచ్చారు. వారు విత్తనాలు కొనుక్కొని తీసుకుపోయారు. కొన్న డీలర్లు లేవు. ఎక్కువయిచ్చారో యివ్వలేదో తెలియదు. If it is geuine seed then it needs higher price.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—కరువుతో బాధపడుతున్నారని బీహార్‌కు విత్తనాలు పంచే ప్రయత్నం చేశాము. కానీ విత్తనాలు ఎందుకు పనికిరాని వడ్లు, అనేక వందలటన్నులు సేకరించి పంపించడము జరుగుతోంది. ఈ అన్యాయాన్ని ప్రభుత్వం గుర్తించిందా? చర్యతీసుకుందా?

శ్రీ వి. బి. రాజు:—చాలాదుఃఖంతో ఈ విషయము వింటున్నాను. It is a very serious allegation వారికి కావాలంటే వారు వుత్తరాలు వ్రాశారు ఒక నెలరోజులలో 31 600 టన్నుల seed పంపించడము జరిగింది. వారి officers చూసుకుని తీసుకుపోయారు. వారుచెయ్యని complaint ఇక్కడ శాసనసభలో సభ్యులు చేస్తున్నారు అంటే చాలావిచారంగా వుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మన State నుంచి పంపించిన తరువాత అప్రతిష్ట అది మొత్తం State ది. ఆ ప్రమాదమునుంచి తప్పించుకొంటానికి ఈ విషాదం అనుభవించకుండా వుంటానికిది చెప్తున్నాం.

శ్రీ వి. బి. రాజు:—30 వేల టన్నులు 30, 40 రోజులలో ప్రోగు చేసి అంతమంచి పనిచేస్తే ఆబాధ గుర్తించకుండా ఎక్కడో ఒకటిరెండు బస్తాలలో పొరపాటుజరిగితే normal transaction లో దానికి ఎవరూ అభ్యంతపెట్టరు. అటువంటి complaints బహుశః ఆ ప్రభుత్వము దగ్గరనుంచి రాలేదని మనవి చేస్తున్నాను.

## DEPUTY COLLECTOR TO CANCEL ILLEGAL PATTAS

653—

*848 Q.— Sarvasri P. Pichaiah (Palvancha) J. Vengal Rao (Vemsoor) :— Will the hon. Minister for Revenne and Civil Supplies be pleased to state ;

(a) whether the Government had appointd a Deputy Collector through G. O. Ms. No. 1032, dated 31-8-1966 to cancel the illegal pattas granted in Kothagudem taluk of Khammam district ;

(b) the extent of land granted on illegal pattas ;

(c) whether there is any arrangement for the payment of compensation to ryots who spent a lot of money for the purposes of improving lands, growing gardens and sinking wells ;

(d) whether any proposal is under consideration of the Government to collect reasonsable value for the land from ryots instead of putting them to loss for the mistakes on the part of some Government Officers ?

Sri V. B. Raju :— (a) Yes, sir.

(b) Acres, 3,287-04

(c) & (d) No, Sir.

(ఎ) అవునండి.

(బి) 3,287 ఎకరాల 4 సెంట్లు.

(సి&డి) లేదండి.

శ్రీ టి. నాగిరెడ్డి:—అధ్యక్షా: illegal పట్టాలు grant చేశారు 3 వేల ఎకరాలకు పైగా అన్నారు grant చేసిన వారిమీద ఏమిచర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం.

Sri V. B. Raju —I want a separate question, Sir.

శ్రీ కె. గోవిందరావు:—ఆ district లోనే కాకుండా మాజిల్లాలో illegal పట్టాలు యిచ్చిన cases వున్నాయి. విచారణ చెయ్యడానికి ఒక అధికారిని వేస్తారా?

శ్రీ వి. బి. రాజు:—Complaints వస్తే చేస్తాం. అక్కడ విచారణ జరుగుతుంది. లేకుండాకూడా Collector కు ఉత్తర్వులు యివ్వబడ్డాయి. యిద్దరు eligible persons వుంటే వారిదగ్గర భూమివుంటే ఆభూమిని తీసుకొని eligible landless poor కి యివ్వమని ఉత్తర్వులు వున్నాయి.

శ్రీ టి. నాగిరెడ్డి:—పట్టాలు ఏఏ సమయాల్లో వచ్చాయి. వాటినిగురించి ప్రభుత్వానికి complaints వచ్చాయా?

శ్రీ వి. బి. రాజు:—Notice లో తారీఖులు పంపించలేదు. The Collector has reported that there were 1,450 cases of irregular assignment in Kothagudem taluk to be examined.

శ్రీ టి. నాగిరెడ్డి:— ఎన్ని cases?

శ్రీ వి. బి. రాజు:—1,450.

శ్రీ చౌదరి సత్యనారాయణ:—అధ్యక్షా, landless poor ఆధీనంలోవుంటు 4, 5 సంవత్సరాలు శిస్తులు కట్టుకుంటూ వున్నవారికి కొంతమందికి పట్టాలుయిచ్చారు ఆది వెంటనే రద్దుచేసి land less poor కి యివ్వడానికి ప్రభుత్వము తగుశ్రద్ధ తీసుకుంటుందా? రివిన్యూమంత్రిగారికి తెలుసు. కొన్ని stay orders వేసి వున్నారు. బీపురుపల్లి తాలూకాకు సంబంధించింది.

శ్రీ వి. బి. రాజు:—భూములులేని పేదవారి possession లో వుండే భూములలో వ్యవసాయం చేశారంటే వారిని తీసివేయడం జరిగింది. కానీ కొన్నిచోట్ల గౌరవనీయ సభ్యులు చెప్పినట్లు military personnel కు landless poor కి కావలసి వచ్చినప్పుడు చిక్కు ఏర్పడినప్పుడు వారికి వీరికి సరిపట్టేందుకుగాను కొన్ని యత్నాలు జరుగుతున్నాయి. సమస్య పరిష్కారం చేస్తాం.

శ్రీ కె. గోవిందరావు:—Illegal పట్టాలు ఇచ్చారు అన్నారు. పట్టాలు యిచ్చిన officers మీద ఏమైనా action తీసుకున్నారా ?

శ్రీ వి. బి. రాజు:—ఆ information ఇక్కడలేదు. గౌరవనీయ సభ్యులు శ్రీ నాగిరెడ్డి గారికి మనవిచేశాను. 1450 cases వుంటే 296 dispose off అయినాయి. మిగతావి వున్నాయి.

శ్రీ పి. సుబ్బయ్య:—256 cases లో cancel చేశాం యిచ్చినటువంటి పట్టాలు అన్నారు.

Sri V. B. Raju;—It has been reported by the Collector, Khammam that so far 296 pattas have been cancelled.

శ్రీ సి. వెంగయ్య (మార్కాపురం):—Military personnel కు బంజరు భూములు యివ్వడంలో తగాదాలు వస్తున్నాయి. 20, 25 ఏళ్ళనుంచి landless poor స్వాధీనంలో వుంటూవుంది. తహసిల్దారు, రివిన్యూ యిన్స్పెక్టరు తగాదాలు పెడుతున్నారు. అది వేకుండా ప్రభుత్వం చేస్తుందా ?

శ్రీ వి. బి. రాజు:—అదే నేను మనవిచేశాను. కొన్ని తగాదాలు వస్తున్నాయి. వాటిని సర్దుబాటు చెయ్యవలసిందిగా collectors ను కోరుతున్నాము.

శ్రీ ఆర్. మహానంద:—బీదలకు యిచ్చిన భూములను వారు స్వాధీనం చేసుకోవడంలో కొన్ని యిబ్బందులు వస్తున్నాయి. Local police రక్షణ అడిగితే రావడం

లేదు. Collector వుత్తర్వులు వారికి యిచ్చారు కానీ అమలు జరగడంలేదు. అమలు జరిగే బాధ్యత తీసుకుంటారా ?

శ్రీ వి. బి. రాజు:— Illegal గా possession తీసుకున్నటువంటి వారిని బేదఖలుగా తీసివేసి hand over చెయ్యవలసిందిగా ఉత్తర్వులు వున్నాయి.

శ్రీ టి. నాగిరెడ్డి:—1960లో వాటిమీద complaints వస్తే—1966 నాటికి 2 వందలు dispose off చేశారు లెఖ చూస్తే 14,000 cases వున్నాయి గదా? వాటిని పరిష్కరించడానికి 30 సంవత్సరాలు పడుతుందా ? ఈ విధమైన నత్తనడకకు బదులు త్వరగా చెయ్యడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, తొందరగా పరిష్కారం కావడానికి ప్రభుత్వం ఉత్తర్వులు యిస్తున్నది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):—అధ్యక్షా! ఈ political sufferers, యింకా retired military people వీళ్ళందరికికూడా—ముఖ్యంగా హరిజనులు ఎవరైతే వున్నారో వారిని 10, 15, 20 సంవత్సరాలు పట్టాలేదుగాని, ఖబ్జా వున్నది, అటువంటివారి land మాకు యివ్వాలని ఆక్రమించుకుని ఈ విధంగా యిబ్బందులు పెడుతున్నారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? దానిపైన action తీసుకుంటారా ?

శ్రీ వి. బి. రాజు:—హరిజనుల possession లో భూమివుంటే ఆ భూమి తీసివేయడం జరుగదు అని నేను యిదివరకే మనవిచేసినాను.

శ్రీ జి. సి. వెంకన్న:—ఈ landless poor కు భూములకు పట్టాలు యిచ్చి possession కూడా యిప్పిస్తున్నామని మంత్రిగారు చెప్పారు. చాలా విషయాలు నాకు తెలుసు. Possession యివ్వలేదని Police complaint పెడితే, Civil Courts కు పోయి possession తీసుకోవలసిందేగాని మాకు సంబంధంలేదని వారు చెబుతున్నారు. కాబట్టి ప్రభుత్వంవారు permission యిప్పించేదానికి instruction యిచ్చి ఆ యేర్పాటు చేస్తారా?

శ్రీ వి. బి. రాజు:—ఎప్పుడైతే landless poor కు భూమి assign చేయబడిందో, ఆ భూమి మీద ఎవరికైతే హక్కులేదో వారి posession లో నుంచి తీసివేసి landless poor కు యిప్పించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు యివ్వడానికి ప్రయత్నం చేస్తుంది.

## CULTIVABLE WASTE LAND IN GUNTUR DISTRICT

654—

* 112 Q.—Sarvasri Y. Venkatarao and M. Ch. Nagaiah (Prathipadu) :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) the extent of cultivable waste land available for distribution to the landless poor in Guntur District; and

(b) whether any additional staff was appointed for the quick distribution of above lands ?

Sri V. B. Raju :—(a) Acres 38,077.00

(b) The proposals for sanction of additional staff are under consideration by the Government.

శ్రీ వై. వెంకటరావు:—అధ్యక్షా, 38 వేల చిల్లర వున్నదని అన్నారు. దాంట్లో యిప్పటికి ఎంతవరకు పంపిణీ అయింది, ఎన్ని కుటుంబాలకు యిచ్చారు ? ఆ వివరాలు చెప్పగలరా ?

శ్రీ వి. బి. రాజు:—ఆ వివరాలు లేవండి.

శ్రీ వై. వెంకటరావు:—పేదలకు భూములు పంచాలని నిర్ణయం చేసినప్పటికి, ఉత్తర్వులు యిచ్చినప్పటికి. సరిగా పంపకం జరగడంలేదు. అందువల్ల ఒక special drive యేర్పాటుచేసి, నెలలో కనీసం 5 రోజులపాటు తహశీలుదార్లకు, R.D.O. లను, Collectors ను ప్రత్యేకంగా, ఆ కార్యక్రమం చూడడానికి యేర్పాటుచేస్తే తప్ప, dispose చేయడానికి వీలులేకుండా పోతోంది. దాదాపు 10 సంవత్సరాలనుంచి pending లో వున్నాయి. వాటి గురించి ఆలోచిస్తారా ?

శ్రీ వి. బి. రాజు:—ప్రభుత్వం additional staff ని నియామకం చేయాలని నిర్ణయం జరిగింది. కాని డబ్బు కొరతవల్ల వెంటనే చేయడానికి వీలులేకపోయింది. ప్రయత్నం జరుగుతున్నది.

శ్రీ ఎమ్. చిన నాగయ్య (ప్రత్తిపాడు):అధ్యక్షా ! గుంటూరు జిల్లాలో తాలూకా వారీగా ఈ భూములు ఎంతమంది పేదలకు పంచారో చెప్పగలరా? భూవసతీ వున్న వారికి, రాజకీయబాధితులుగా భూములు సంక్రమింపచేసి, తగాదాల్లో వున్నాయని మంత్రి గారి దృష్టికి వచ్చాయా ఆ వివరాలు తెలుపగలరా ?

శ్రీ వి. బి. రాజు:—బహుశః వారు తెనాలి division గురించి అడిగి ఉంటారు. తాలుకా వారిగా వేరే ప్రశ్నవేస్తే information supply చేయబడుతుంది ?

శ్రీమతి ఎం. కస్తూరిదేవి (గుడివాడ):—అధ్యక్షా: ఒక్క గుంటూరు జిల్లాలో మాత్రమేకాకుండా, మిగతా జిల్లాల్లో వున్నటువంటి బంజరు భూములను అక్కడవున్న పేద ప్రజలకు పంచే యేర్పాటు చేస్తారా?

శ్రీ వి. బి. రాజు:— అధ్యక్షా: యిప్పుడు ముఖ్య కార్యక్రమం అంతా ఈ భూములను పంచడమే. ఎందుకంటె, శిస్తు వసూలుకూడా లేదు: అప్పులుకూడా వసూలు చేయద్దంటున్నారు. మరి ఉద్యోగస్తులకు ఈ సంఘసేవా కార్యక్రమాన్ని పట్టుకుని చేయమని చెప్పింది ప్రభుత్వం.

శ్రీమతి ఎం. కస్తూరిదేవి:—శిస్తులను వసూలుచేయండి, వున్న భూములను పంచండి.

శ్రీ ప్రగడ కోటయ్య:—ఈ భూమి అంతా ఎవరి ఆక్రమణలోకూడా లేదనా మంత్రిగారి అభిప్రాయం. ఒక master plan యేర్పాటు చేసి, landless poor Co-operatives పెట్టి పంపకం చేయాలని ఒక పథకాన్ని Co-operative Department వారు పంపారు. అది పరిశీలనలో వున్నదా? ఆచరణలోనికి వచ్చే అవకాశం వున్నదా?

శ్రీ వి. బి. రాజు: —దానికోసం వేరే ప్రశ్న వేయాలండి.

655—

INAMS ABOLITION ACT

* 242 Q.— Sri P. Venkatasubbaiah (Sullurupeta) :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) the reasons for the abnormal delay in implementing the Inams Abolition Act in Ponnavolu and Kondavallipadu of Gudur Taluk in Nellore District;

(b) the number of villages in Andhra Pradesh in which Inams Abolition Act has been implemented completely so far; and

(c) the reasons for not implementing the Inams Abolition Act in some of the villages even though the same has come into force ten years ago?

Sri V. B. Raju :—(a) The two villages have fallen within the purview of Inams Abolition Act, 1956 in the year 1963 and 1960 respectively when the Estates Abolition Tribunal declared them "not an estate". The formalities prescribed under the Act have to be followed. Further the survey of the villages has to be completed first. Hence a notification under the Survey & Boundaries Act has been issued, and the same was published in the Andhra Pradesh Gazette dated 8-6-67. No sooner the survey is completed, ryotwari pattas will be issued.

(b) 386-(Excluding Anantapur, in respect of which the particulars are awaited from the Collector).

(c) Determination of tenure of the villages, stay orders granted by the Civil Courts or Quasi-Judicial Authorities or Tribunals, pending enquiries and the process of observing the formalities prescribed under the Act and completion of survey are the main reasons for not implementing the Inams Abolition Act.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మీరు అడగదలచుకొన్న ఇన్‌ఫర్మేషన్ అంతా పాయింట్ బై పాయింట్ వ్రాసి ఇవ్వండి—We will make a reply on what he wants.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు ఇచ్చిన దాంట్లో 3 పాయింట్స్ ఉన్నవి. మహబూబ్‌నగర్‌లో ఉన్నదాంట్లో 50 పర్సెంట్ లేరని, రాజమండ్రిలో ఉన్నారని కాని డైరెక్టర్‌గారు రికమెండ్ చేయలేదని చెప్పారు. డైరెక్టర్‌గారు ఎప్పుడు రికమెండ్ చేశారు. 1964 లో రికమెండ్ చేశారని అన్నారు. 1964లో రికమెండ్ చేసేటప్పుడు—ఆ మనుష్యులకు ఉద్యోగం పెంచటానికి అప్పుడే ఒక జి.ఒ. ఇస్యూ చేశారని, ఆ ఇస్యూ చేసిన జి.ఒ. కూడ ఉపయోగం లేకపోతే మళ్ళీ 1967 లో ఆ మనుష్యులకోసమే జి ఒ. ఇస్యూ చేశారని—ఇప్పుడు దీంట్లోనే ఉన్నది. ఇది తమకు చూపిస్తున్నాను. In the Statement laid on the Table of the House, it is said, "The reasons as to why the posts of Superintendents, State Homes at Rajahmundry and Mahboobnagar could not be filled from August 1964 upto April 1967 are as follows: అని ఉంది. రాజమండ్రిది—1962 లో ఖాళీ ఉంటే ఎందుకు ఫిలప్ చేయలేదంటే—డైరెక్టర్ గారు పంపించలేదు అన్నారు. 1962 లో పంపించలేదు అంటే—ఎప్పుడైతే మనుష్యులు క్వాలిఫై అయినారో—అపుడు పంపించలేదు. తమకు కావలసిన మనిషి ఎపుడు వచ్చాడో అపుడు 1964 కు క్వాలిఫై చేసినారు, 1964 న క్వాలిఫై చేసినవాళ్ళకు మళ్ళీ ఉద్యోగం నిలపదేమోననే అనుమానంతోటి మళ్ళీ 67 లో—65 తోటి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇచ్చారు. ఇది ఎందువల్ల జరుగుతున్నది? క్రిందటి తడవ ఒక జి.ఒ. తీసుకువస్తే............

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మీ దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర లేదు. మీరు అడగదలచుకొన్న ప్రశ్నలన్నీ పంపించండి. మీకుకూడ సమాధానం చెబుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నేను స్వంతంగా చెబుతున్న విషయాలు కావండి ఇవి. మీరు ఇచ్చిన పేపర్స్‌లో ఉన్న విషయాలే చెబుతున్నాను.

Mr. Deputy Speaker :—If he wants anything, let him just give it in writing; that will be much better.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇంకా అక్కరలేదు. ఇంక మేము చెప్పవలసినది ఏమీ లేదు. ఆ మూడు జి.ఒ. లలో డిస్క్రిపెన్సీస్, కాంట్రవర్సీస్ అన్నీ ఉన్నవి. • వేరే చెప్పనక్కరలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఏమి డిస్క్రిపెన్సీస్ మీరు పాయింట్ అవుట్ చేస్తున్నారో అవి వ్రాసి పంపించండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అవి చదివితే మీకే తెలుస్తుంది.

శ్రీ టి. నాగిరెడ్డి :—మంత్రిగారు అది చదివితే వారికే అర్థం అవుతుంది. మేము ఏమీ చెప్పవలసిన పని లేదు. అది చదివితే చాలు, వారంతటవారే ఒక ఎంక్వయిరీ కండక్ట్ చేసి దీనిలో ఉన్న అవకతవలన్నింటిని—నలుసులు మాదిరి ఏరి పారేయవచ్చు. అయితే వారికి ఆ బుద్ధి పుట్టాలి.

Mr. Deputy Speaker:—Would it not be all if it is referred by the Cheif Minister.

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, ఇది ఒకరిద్దరికి సంబంధించిన విషయంకాదు. మొత్తం హవుస్‌కు తెలియవలసిన విషయం. కాబట్టి దానికి సంబంధించిన పర్టిక్యు లర్స్ అన్నీ హవుస్‌ముందు పెడితే మేము సప్లిమెంటరీ ప్రశ్నలు వేయటానికి వీలుంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ముఖ్యమంత్రిగారు యీ క్వశ్చన్ కొంచెం పరి శీలించిన తర్వాత— సమాధానం ఇస్తే-దానిపైన కొన్ని సప్లిమెంటరీస్ ఉంటే ఆన్సర్ చేయవచ్చును కదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా, నాకేమీ ఆక్షేపణ లేదు. మూడవ తారీఖున ఆన్సర్ చేస్తాను. వారు ఏమైతే అడగదలచుకొన్నారో, అన్నీ ఒకేసారి అడిగితే- వాటన్నింటికీ సమాధానం తెప్పిస్తాను. Whatever questions they want to put, let them put and give it to me. I will answer on 3-8-1967.

శ్రీ సి.వి.కె. రావు:—ఛీఫ్ మినిస్టర్‌గారు సమాధానం ఇచ్చేటపుడు మాకు కొన్ని ఊహలు వచ్చి, సప్లిమెంటరీస్ అడిగితే వాటికికూడ వారు సమాధానం ఇవ్వాలి. ఒక్క సమాధానం వ్రాసిఇస్తే సరిపోదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— మీరు సాధ్యమైనంతవరకు ఇవ్వండి. నాకు తెలిసినంతవరకు నేను సమాధానం చెబుతాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మూడవ తారీఖున తీసుకొందాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఈ కాగితాలలో ఉన్నదంతే. ఈ కాగి తాలు ఇక్కడ ఎందుకు పెట్టారు? మేము ఒక్కరమే చదవటానికా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—హవుస్‌కు చెప్పటానికి పెట్టారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మా దగ్గర ఏదో ఇన్‌ఫర్మేషన్ ఉండి, దానిమీద ఆధారపడి మేము ఇది చెబుతున్నాము అంటున్నారు. అదికాదు, వారు ఇచ్చిన కాగితంలో—The reasons as to why the post of Superintendent, State

Home, Rajahmundry, could not be filled from 25-7-1962 to August 1964: records reveal that the Director of Women's Welfare did not send up proposals·" అన్నారు. ఎందువల్ల ? 1961లో మళ్లీ ప్రపోజల్స్ పంపించారట. 1964లో జి. ఒ. ఇస్యూచేశారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— దానిని గురించి సమాధానం తమరు మూడవ తారీఖున వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఆ రోజున ఎక్కడ వస్తుంది? టైమ్ అయి పోయింది, మూడుసార్లు చర్చ చేశాము-అంటారు. ఆ రోజున దీనిపై గట్టి చర్చ కావాలి అని మనవిచేస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడు:—ఈ క్వశ్చన్‌కు మూడవతేదీన సమాధానం చెప్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—కోరటమైనది— మూడవతేదీ సమాధానం చెబుతామని చీఫ్ మినిస్టర్‌గారు అన్నారు.

## POINT OF INFORMATION

### *re*:—PAY COMMISSION REPORT.

Sri C. V. K. Rao:— I have given notice of an adjournment motion I have given a copy of it to the Hon'ble Speaker and I will read that.

Mr. Deputy Speaker :— Has it been allowed or disallowed ? If it was allowed, it would have come.

Sri C. V. K. Rao :—It is on the Pay Commission Report. It is a most important thing and everybody is conversant with that and he said he has passed it on to the Secretary. It must be here. I will read that motion.

Mr. Deputy Speaker :— Mr. Speaker will attend to it. If he has allowed, he will include.

Sri C. V. K. Rao :— You are naturally the Speaker. Adjournment is adjournment of the business of the House.

Mr. Deputy Speaker :— Mr. Speaker is already seized of the matter. He will himself attend to it. It is not on the Agenda.

Sri C. V. K. Rao: — You are presiding and after this is over you can say the matter may be—

Mr. Deputy Speaker :— Not necessary.

Sri C. V. K. Rao :— It is very urgent· Everybody is commenting on the one-man Pay Commission Report.

Mr. Deputy Speaker :— If it is urgent, he can go and meet the Speaker and find out what he has done,

*re* : EVICTION OF CERTAIN TENANTS BY THE HOUSING BOARD.

శ్రీ టి. నాగిరెడ్డి:— నేను ఇచ్చిన చాల serious adjournment motion ఉన్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—అది allow చేశారా ? వాళ్ళకు చెప్పినది ఒకటి మీకు చెప్పినది వేరు విషయము కాదు.

శ్రీ టి. నాగిరెడ్డి:—అది Pay Commission Report కు సంబంధించినది. ఇది 15 రోజుల లోపల......

Mr.Deputy Speaker:—For his information, this has been included under rule 74.

శ్రీ టి. నాగిరెడ్డి:—Rule 74 క్రింద అయితే నేనుచెప్పిన సమస్యకు న్యాయం జరగదు. Not less than hundred people will be evicted from the houses that they are living in if some action is not taken immediately on this Housing Board as notices have already been issued.

Mr. Deputy Speeker:—I will see that his impressions are conveyed.

Sri T. Nagi Reddy:—It is not a question of conveying. The point is this. Notice has already been issued.

Mr. Deputy Speaker :—This seems to be a matter of dispute between the Housing Board and those who have been allotted houses sometime back in the Mehdipatnam. Whatever the implications of the notice issued by the Chairman of the Housing Board, I do not consider it a fit subject for giving consent for moving an adjournment motion as it cannot be deemed to be an urgent matter of such grave importance affecting the interests of the general public. Hence disallowed. It may be admitted under Rule 74."

శ్రీ టి. నాగిరెడ్డి:—వినండి నా point. మూడవతేది మన కడపటి తేది. మంత్రిగారు దీనిమీద ఏమైనా చెప్పిన తరువాత మేము దానికి అవసరమైన ఏ చర్య తీసుకోడానికి వీలులేదు. మేము వెళ్ళిపోయిన కొన్ని రోజులకే వీళ్ళను evict చేసినట్లయితే, వాళ్ళు యిచ్చినటువంటి prospectus కే వ్యతిరేకంగా ఈనాడు తీసుకుంటూ ఉండే చర్యవల్ల చాల అన్యాయ జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం దీనిమీద ఈ House లో చర్చించడానికి పూనుకోవాలి. ఎందుకు అనేటట్లయితే—

Mr. Deputy Speaker:— We have certain rules. Under rules it comes under 74, I cannot change it.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—దానిమీద చర్చ చేశాము. చర్చ చేసినప్పుడు క్రొత్తగా ఒక ఆఫీసరును వేశారు. వారు చూస్తారని అన్నారు. ఈ buildings గవర్నమెంటువి. మనం కట్టిస్తున్నాము.

Mr. Deputy Speaker:—He is going into the merit of the case. స్పీకర్‌గారు Rule 74 క్రింద allow చేశారు. Adjournment motion dis allow చేశారు. How can anything arise now ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—3వ తారీఖు కాకుండా ఒకటవ తారీఖుకు మార్పు చేయించండి.

Mr. Deputy Speaker:—He has not followed. The Hon'ble Speaker has disallowed that.

Sri T. Nagi Reddy:—That is true.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Call attention యిచ్చారుగదా ! ఆఖరున వెళ్ళేటప్పుడు కాకుండా ఒకటవ తారీఖుకు యిప్పించండి.

Mr. Deputy Speaker;— That is all right. He wants it to be changed to 1st. I will find out. Whether it could be taken up tomorrow.

Sri T. Nagi Reddy :— The Minister is here. You may find out whether he can make it tomorrow.

Mr. Deputy Speaker :— We will find out and tell him.

Sri T. Nagi Reddy :— Supposing he says now, then certainly, we will have to raise it as an adjournment motion; there is no other way out.

Mr. Deputy Speaker :— Unless it is allowed he can't raise it.

Sri T. Nagi Reddy :— But we would like to know what is the way out for us. If a certain number of people are going to be evicted simply because they are not agreeing to an enhanced cost of the house, which is not according to rules, what is to be done ?

Mr. Deputy Speaker :—The Minister would like to say on the 3rd.

Sri T. Nagi Reddy :— We would go away on the 3rd; that is the whole trouble.

[Mr. Speaker in the Chair]

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇది house owners కు Board కు సంబంధించినది అంటున్నారు. ఆ బోర్డును గవర్నమెంటు constitute చేసి మన గవర్నమెంటు policy లో ఒక భాగం కాకపోతే inidividual case అయితే మేము తీసుకోము. మెహిదీ పట్టణంలో ఉన్న buildings కు యిదివరకు agreement తీసుకున్నారు. ప్రతి పూట యిబ్బంది పెడుతున్నారు. అది క్రిందటి తడవ కూడ వచ్చింది. అసలు ఖాళీ చేయబోతున్నారు. Irregular గా ఏ సివిల్ కేసో అయితే మేము ముట్టుకోము. కాని గవర్నమెంటు చేసినటువంటి programme లో ఒక భాగంగా ఉన్నది.

Mr. Speaker-—He has taken it up now itself. I do not know whether he is making a statement now itself.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఒక రోజు ముందు అయినా వేయండి.

Mr. Speaker:—Have you gone through the notice ? I feel it is a fit case for being heard under Rule 74. I have admitted it under Rule 74. Having admitted it under 74, I must give some reasonable time to the concerned Minister—at least 3 days time.

శ్రీ టి. నాగిరెడ్డి:—మూడవ తేది మనకు కడపటి రోజు. కడపటి రోజు ప్రభుత్వం ఒక answer యిస్తుంది. ఆ answer మీద మేము ఏమి చేయడానికి వీలు లేకుండా పోతుంది. మళ్ళీ మనం కలిసే లోపల వాళ్ళందరు evict కూడ కావచ్చు. నేను యిక్కడ పెట్టిన సమస్య కూడ చాల సులభమైనది. Urgency ఎందువల్ల వచ్చింది అంటే—26,27 తేదీలలో ....... (Interruption) Urgency of the motion చెప్పాలి గదా!

Sri K. Brahmananda Reddy :—That is already over. The Speaker has admitted it under Rule 74 and reasonable time must be given to the Government to procure the information and give it. That is all.

Sri T. Nagi Reddy:—Does the Government want five days to procure the information from the office here ? It is hundred yards away.

Sri K. Brahmananda Reddy:—We have not been given yet.

Sri T. Nagi Reddy :—It must have been received by him long ago.

Sri K. Brahmananda Reddy :—No.

శ్రీ టి. నాగిరెడ్డి:—ఇది చాల చిన్న సమస్య. ఇప్పుడు కావాలంటే మూడు గంటలలో తెప్పించవచ్చు. It is not so very difficult. Housing Board చైర్మన్‌గారు యిచ్చిన నోటిసు నా దగ్గర ఉన్నది. మంత్రిగారికి పంపించమంటే పంపుతాను. వీళ్ళందరు రిజిష్టర్ చేయడానికి సిద్ధంగానే ఉన్నారు. ఏ ఒక్క allottee కూడ రిజిష్టర్ చేయడానికి అసమ్మతి తెలపలేదు. కాని ఈ registration అనేటటువంటిది....... ....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇది ఏ rule క్రింద మాట్లాడుతున్నారు?

శ్రీ టి. నాగిరెడ్డి:—దీని urgency గురించి చెప్పడానికి మాట్లాడుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Urgency స్పీకరుగారికి చెప్పుకోవాలి.

శ్రీ టి. నాగిరెడ్డి:—Urgency స్పీకర్ గారికే చెపుతున్నాను.

Mr. Speaker :— Will you please hear me ? There are a number of matters which can be settled in a court of law. As a matter of fact, it is not as though every important matter can be settled in this House. It is a dispute. It is a matter under dispute between the Housing Board and certain persons to whom the houses have been allotted. It is a matter for a court of law.

Sri T. Nagi Reddy :— They might go—

Mr. Speaker :— But apart from that, I have admitted the matter under 74. Now supposing he says "admit it as an urgent motion" and supposing it is discussed and the Government do not give a satisfactory reply, what is the remedy ?

Sri T. Nagi Reddy :— Our remedy then will be to ask for a special discussion for two hours.

Mr. Speaker :— Discussion does not settle the matter.

Sri T. Nagi Reddy :— When the Chairman does certain things, the Government may not be in the know of things.

Mr. Speaker :— Matters are not going to be remedied by discussion in the House. He wants to bring to the notice of the Government the injustice that is being done to certain people. I can realise it. Let us try to bring it to the notice of the Government and expect them to realise the consequences. That is all. Beyond that, I do not think, anything can be done.

శ్రీ టి. నాగిరెడ్డి :—Importance యివ్వాల్సిన అవసరం ఉన్నది. ఒకే incident యిచ్చాము మెహది పట్టణం అని. దాదాపు ప్రతి కాలనీలోను increased cost, అని వేస్తున్నారు. It is more than 50%, 70% and so on.

Mr. Speaker :—After hearing the statement of the Minister on the 3rd, if I consider that any further action is necessary, I will think about it later on.

Sri T. Nagi Reddy :—With the Minister's consent, why not we take it earlier. say, on the 2nd or the 1st.

Mr. Speaker :— The Minister is not here. I do not know his convenience.

Sri T. Nagi Reddy :— The Housing Board is so very near and he can get any information in a matter of hours. Sri Raghava Reddy is so efficient and he will give the information even in matter of hours. He is the most efficient officer. His efficiency can be tested.

Mr. Speaker :— There is no question of making a personal request to the Minister. I have fixed the date and it will be answered on that date.

## RULING FROM THE CHAIR

### *re :* MAINTENANCE OF THE SOUND REINFORCEMENT EQUIPMENT IN THE LEGISLATURE.

Mr. Speaker :— Mr. Vavilala Gopalakrishnayya has by his notice dated 24-7-1967 sought to impeach Sri Konda Lakshman Bapuji, Minister for Information, Public Relations & Labour for breach of privilege alleging that the statement in his speech while presenting the Item U in Demand No. IX relating to the Department of Public Relations and Information for the year 1967-68 showing that the community listening wing of the Department was in

charge of installation and maintenance of sound reinforcement equipment in this House as well as in the other House is contrary to the real state of affairs and that as this has the effect of undermining the prestege and dignity of this House it constituted a breach of privilege. On the 28th when this matter was heard, Sri Vavilala Gopalakrishnayya urged the same point and said that it is a fit case for referring to the Committee of Privileges.

Mr. Konda Lakshman Bapuji, Minister for Information, Public Relations and Labour stated that the question of handing over the entire management of the maintenance of sound equipment, etc., has been under correspondence between his Department and the Legislature Secretariat and that they are willing to hand over the same as soon as the Legislature Secretariat is willing to take over the management and beyond that he has no other intention of slighting the Legislature.

Regarding the installation and maintenance of sound reinforcement equipment in both the Houses of Legislature, the real position seems to be that while practically the whole staff and equipment is under the control of the Legislature the expenditure is also being met from the contingency of the Legislature Department, but the technical assistance by way of 1 Technical Assistant, 1 Supervisor and 2 Attenders have been provided during the meetings by the Department of Information and Public Relations for some years and the expenditure on their account is being met from their funds. Perhaps, it is this practical help or assistance which has led the Department of Information and Public Relations to make their claim, as stated above, and was also the subject of correspondence from a long time to put an end to this dual control, if it may be, so-called.

Whatever the position at present consistent with the practice and convention of having the entire control over the staff and equipment in the Legislature, it is necessary for the Legislature to have full control over the staff and equipment and the sooner it is effected by taking over the control of the staff the better.

Next about the breach of privilege issue, I might observe that while innumerable cases can be brought technically under the cover of privilege issue, everyone of such cases cannot be considered as involving breach of privilege or contempt of the Legislature unless the same was done with a deliberate intention of lowering the prestige of the House. In this particular case on hand raised by Sri Vavilala Gopalakrishnayya, there are no reasons to think that Sri Konda Lakshman Bapuji, Minister for Information, Public Relations & Labour had any such intention in making the above statement while moving the concerned Demand.

For these reasons, I do not consider it a fit case to refer it to the Committee of Privileges.

Sri C. V. K. Rao :— I have given notice of an adjournment motion, The notice reads like this :—

Mr. Speaker :—I shall hear tomorrow.

## NOMINATIONS TO THE PUBLIC ACCOUNTS COMMITTEE

Mr. Speaker :— I have to announce to the House that the following candidates have been nominated for election to the Public Accounts Committee for the financial year 1967–68 :

Sri G. Latchanna
Sri T. Ranga Reddy
Sri K. Bheem Rao
Sri T. Chandrasekhara Reddy
Sri K. Naganna
Sri T. Nageswara Rao
Sri T. G. L. Thimayya
Sri Puli Venkata Reddy
Sri R. Butchirama Seshiah Sreshti
Sri Vijayanarasimha Raju
Sri Cherukuvada Venkataratnam
Sri T. Nagi Reddy
Sri Poola Subbaiah
Sri R. Mahananda
Sri T. C. Rajan
Sri T. S. Murthy
Sri C. V. K. Rao
Sri Gantlana Suryanarayana.

As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, namely, 18, I declare them to have been duly elected to the Committee of Public Accounts for the financlal year 1967–68. Under Rule 166 of the Andhra Pradesh Legislative Assembly Rules, I hereby nominate Sri G. Latchanna to be the Chairman of the said Committee.

## NOMINATIONS TO THE COMMITTEE OF PRIVILEGES

Mr. Speaker :—The following candidates have been nominated for election to the Committee of Privileges for the financial year 1967–68 in addition to the Deputy Speaker who is the ex-officio member :

Sri G. Krishnam Naidu
Sri K. Santhiah
Sri A. Bhaskara Rao
Smt. Sumitra Devi
Sri P. Rajaratna Rao
Sri M. V. S. Subbaraju
Sri P. Goverdhan Reddy

Sri R. Narasimha Ramiah
Sri K. Kusumeswara Rao
Sri A. Narsinga Rao
Sri K. V. Gangadhar
Smt. J. Eswari Bai
Sri Sultan Salahuddin Owaisi
Sri P. Venkatesan
Sri Kudupudi Prabhakar Rao

As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, namely 15, I hereby declare them to have been duly elected to the Committee of Privileges for the financial year 1967-68. Under sub-rule (4) of Rule 172 of the Legislative Assembly Rules, I hereby nominate Sri V. K. Naik to be the Chairman of the above Committee.

## NOMINATIONS TO THE COMITTEE OF ESTIMATES

Mr. Speaker :— I have to announce to the House that the following candidates have been nominated to the Committee of Estimates for the financial year 1967-68 :

Sri K. Achutha Reddy
Sri C. Rajaram
Sri B. Lakshmikantha Rao
Sri M. Baga Reddy
Sri Ch. Malikarjuna
Sri M. B. Raja Rao
Sri G. V. Chandrasekhara Reddy
Smt. D. Indira
Sri M. Venkata Narayana
Sri Y. Suryanarayana moorthy
Sri Potula Gunnayya
Sri G. B. Appa Rao
Sri Simma Jagannatham
Sri Jinna Mallareddy
Sri R. Satyanarayana Raju
Sri K. Govinda Rao
Sri T. Purushotham Rao
Sri Kaza Ramanatham

As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, namely, 18, I hereby declare them to have been duly elected to the Committee on Estimates for the financial year 1967-68. Under rule 185 (3) of the Andhra Pradesh Legislative Assembly rules, I hereby nominate Sri K. Achutha Reddy to be the Chairman of the above committee.

## NOMINATIONS TO THE COMMITTEE ON SUBORDINATE LEGISLATION

Mr. Speaker :— I have to announce to the House that the followiug candidates have been nominated for election to the Committee on Subordinate Legislation (1967–1968) for a period of one year:

Sri K. V. Vema Reddy
Sri G. Satyanarayana Rao
Sri P. Mahendranath
Sri K. Sudarshan Reddy
Sri A. Vasudeva Rao
Sri G. Venkata Reddy
Sri Rama Subba Reddy
Sri A. Bhagavantha Rao
Sri D. Venkatesam
Sri B. Niranjana Rao
Sri Ch. Rajeswar Rao
Sri A. Madhava Rau

As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, namely, 12, I hereby declare them to have been duly elected to the Committee on Subordinate Legislation for the year 1967–68. Under Rule 193 of the Andhra Pradesh Legislative Assembly Rules, I hereby nominate Sri K. V. Vema Reddy to be the Chairman of the above Committee.

श्री बद्रीविशाल पित्ती :— अध्यक्ष महोदय, मैं एक अडजरनमेंट मोषन दिया था........

Mr. Speaker :—We will take it up tomorrow.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTENCE

*re*: DRY DOCK AT VISAKHAPATNAM.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇవాళ పేపర్లో దీనికి సంబంధించి ఏమి వచ్చిందో తమరుచూసే వుంటారు. అక్కడ పని అంతా ఆగిపోయింది. నాలుగు కోట్ల రూపాయిలు యిచ్చామని చెబుతున్నారు. అది నాలుగుకోట్లు కాదు. ఎందుకంటే — 67—68 ప్లాన్‌లో హిందూస్థాన్ షిప్‌యార్డ్, ఇంక్లూడింగ్ డ్రైడాక్‌యార్డ్ అని దానిలో ఒక కోటి రూపాయిల మొత్తం చూపించారు. తరువాత కోటి పది లక్షలకు చేశారు. అది షిప్‌యార్డ్‌కు యిచ్చిందిగాని డాక్‌యార్డ్‌కు యిచ్చింది కాదు. అది డ్రైడాక్‌కు యిచ్చినట్లుగా ప్రకటనలలో చెబుతున్నారు. మొత్తం 200 లక్షలకుగాను 230 లక్షలు యిచ్చి ప్రెస్‌లో 408 లక్షలు డ్రైడాక్ యార్డుకు యిచ్చామని చెబుతున్నారు, అది సరియైనది కాదు:

ఆంధ్ర రాష్ట్రానికి ఏ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు అయినా కూడ వస్తున్నట్లు కనుపిస్తుంది. గాలికి పోతుంది డ్రైడాక్ విషయంలో కూడ వైజాగ్‌లో వర్క్ స్లోడౌన్ చేశారు. ఈ విషయంలో మన రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తీవ్రమైన నిరసన చెప్పాలి. అసలు పోతున్న వాటికి జాగ్రతవుందా అని అడుగుతున్నాను.

The Minister for Communications (Sri J. V. Narasing Rao):— The subject 'Construction of Dry Dock at Visakhapatnam' is a central subject and there is no information available on it to the State Government. Necessary data from the Government of India has been called for. It will take sometime for the data to be received from the Government of India. Meanwhile, the following news item appeared in the press yesterday, that is the 30th instant. A dry dock accommodating ships upto 57,000 D. M. T. will be constructed at Visakhapatnam at a cost of Rs. 408.5 lakhs as an adjunct to the Hindusthan Shipyard. Dry dock will enable the Shipyard to under take a wide range of ship-repairing work. In addition, the ship yard will be able to carry out free delivery inspection of keel and huller ships built here which have at present to be carried on to Calcutta and Bombay. The foreign and Indian bulk carriers and tankers calling at the East Coast Ports will find repairing facilities at the new dry dock useful. This is expected to earn about 15 lakhs of foreign exchange. The 12 big ships in the Indian Fleet which at present have to go to the foreign shipyards for repairs will also be able to get repairs at the shipyard. This will mean a saving of Rs. 38.88 lakhs in foreign exchange, Personal telephonic enquiries from the Officer of the Hindusthan Shipyard reveal that the work is being executed by the Hindusthan Shipyard Co. at Visakhapatnam. Estimates for Rs. 408 lakhs are being sanctioned by the Government of India.

Telegraphic instructions have been given by the Government of India to the Shipyard Company, Visakhapatnam intimating them that the estimate is being sanctioned and they should proceed and go ahead with the other formalities. Tenders have also been called for and have to be decided. This year's grant is Rs. 50 lakhs. There is no proposal to defer or postpone the scheme.

*re*:- NEED TO CONSTRUCT AN UNDER BRIDGE AT THE RAILWAY CROSSING AT KOTHAGUDEM TOWN.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఖమ్మంజిల్లా కొత్తగూడెం టౌనులో జనాభా దాదాపు లక్షకంటె పెరిగింది. జనాభా పెరుగుదలతో పాటు, రైల్వేక్రాసింగు రద్ది కూడ విపరీతంగా పెరిగింది. ఈ థర్మల్ స్కీము విస్తరించినందువల్ల కూడ రద్దీ బాగా పెరిగింది. అంతేగాక, అది దిగువ శీలేరు, బస్తరు ప్రాంతాలకు వెళ్ళే మార్గములో వుంది. పబ్లిక్ రాకపోకలకు చాల యిబ్బంది కలుగుతోంది. అందువల్ల అక్కడ ఒక అండర్‌బ్రిడ్జి నిర్మించడం ఎంతైనా అవసరం; అని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. అందుకు ప్రస్తుతం ఇప్పుడున్న క్రాసింగు దగ్గరనే 200 గజాల దూరంలో ఒక స్థలం కాళీగా వుంది. ఇప్పుడు ఉపేక్ష చేస్తే ఆ స్థలం ఇంకేవరైనా ఆక్యుపై చేయవచ్చు. ఏ కంపెనీవారో తీసేసుకుంటే ప్రభుత్వం మళ్ళా చాల డబ్బు

వెచ్చించి స్థలం తీసుకోవలసివుంటుంది. ఇప్పుడు ఆ స్థలం చౌకగా దొరుకుతుంది, తక్కువ ఖర్చుతో అండర్ బ్రిడ్జి నిర్మించే అవకాశం వుంది కనుక దానిమీద ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని వెంటనే పని పూర్తి చేయించాలని కోరుతున్నాను.

Sri J. V. Narsing Rao:— Replacement of the existing level crossings by roads over-bridges and under-bridges across railway lines depends upon the potentiality of traffic hold-ups. C. R. M P. is formulating proposols for the replacement of railway level crossings by under–bridges or over–bridges on national highways only when the traffic hold-up is prolonged and frequency exceeds 20 hold-ups per day. This norm is being observed in respect of over-bridges or under-bridges constructed by the R. & B, Department. In respect of roads other than national highways, the Roads & Buildings Department are generally adopting 32 hold-ups per day as the norm for taking up over-bridges. In the case of Kothagudem town, railway crossing, it is not on a national highway. The closing of gates does not exceed even times per day. The question of considering the proposal to construct an over-bridge does not arise at this stage.

Normally an over-bridge will cost Rs. 15 to Rs. 20 lakhs and under-bridge would cost Rs. 5 to 10 lakhs. Whether a level crossing should be replaced by an over-bridge or an under-bridge can be decided upon only after investigation. In view of the above technical reasons and also because of the limited plan provision for roads in the 4th Five Year Plan, it is not possible to consider the proposal of an under-bridge at Kothagudem railway crossing.

ఓవర్ బ్రిడ్జస్‌గాని, అండర్ బ్రిడ్జస్‌గాని, నిర్మాణానికి నేషనల్ హైవేస్ మీద అయితే 20 సార్లు హోల్డ్ అప్స్ వుంటే ఆలోచిస్తారు. సాధారణ రోడ్లపైన అయితే 32 పర్యాయములు అయినా ఆపుదల వుండాలి. కాని కొత్తగూడెం విషయం రికార్డునుబట్టి చూస్తే పదిసార్లుకూడ ఆపుదల లేదు కనుక ప్రస్తుతం నాలుగవ ప్రణాళికలో తగినంత డబ్బు లేదు కనుక యీ ప్రపోజలు యిప్పుడు తీసుకోబడదు. ఓవర్ బ్రిడ్జికి 15-20 లక్షల రూపాయలు, అండర్ బ్రిడ్జి అయితే 5-10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.

*re* : Lack of Water supply for Agricultural purposes at several places in Srikakulam District.

శ్రీ పి. గున్నయ్య :—అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలోని వరహాలగడ్డ స్కీము విషయం ఆ రెండు మాసాలనుండి గౌరవనీయ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ వరహాలగడ్డ కట్టినందువల్ల నా ఏరియాలో గుంపిడి గ్రామానికి—500 ఎకరాల భూమికి ఉపయోగ పడుతుంది. ఈ సంవత్సరం అక్కడ ఊడ్పు లేకుండా పోయింది. ఇది బొబ్బిలికి ఒక వంతు నీరు వెళ్లేది. ఇంజనీర్ల అభిప్రాయం తెలియదు కాని యీ గడ్డ—ఆనకట్ట కట్టనందువల్ల 500 ఎకరాలకు ఊడ్పు లేదని ఉత్తరాలు వచ్చాయి, వైర్సు వచ్చాయి. ఈ విషయం పూజ్యులు మంత్రిగారికి కూడ చెప్పాను. సూపరింటెండింగు ఇంజనీరుచేత తనిఖీ చేయిస్తామని చెప్పారు. ఇదివరకు అసెంబ్లీలో

కూడ వ్రాశారు. ఆ సూపరింటెండింగు ఇంజనీరు ఆ గ్రామానికి వెళ్లినట్లు లేదు. మహేంద్రతనయ నది విషయంలో లిఫ్టు ఇరిగేషను చేస్తే కనీసం 3 వేల ఎకరాలు కలుస్తుంది అని చెప్పాను. గొట్టుపల్లి రిజర్వాయరువల్ల 3 వేల ఎకరాలు కలుస్తుంది. చిన్న మొత్తంతో యీ పనులు జరుగుతాయి. దిమ్మిడిపల్లిలో రిజర్వాయరు కట్టితే 2 వేల ఎకరాల భూమి కలుస్తుంది. వడంకి దగ్గర చిన్న మొత్తంతో—50 వేల రూపాయలతో కట్టితే రెండు గ్రామాలలో రెండు వేల ఎకరాల భూమి కలుస్తుంది. మా జిల్లాలో చిన్నచిన్న నీటివనరులు అనేకం వున్నాయి. ఒరిస్సా బార్డరులో వున్న చెరువులున్నాయి. చెరువులు ఒరిస్సాలోను, భూములు ఆంధ్రలోను వున్నాయి. ఒకొక్క గ్రామములో కనీసం 5-10 వేల ప్రజలు వుంటారు. చెరువుల మరమ్మతులు లేనందువల్ల ప్రజలు యిబ్బంది పడుతున్నారు. 31 వ తేదీతో యీ సమావేశం అయిపోతుందనుకుంటాను. మంత్రిగారు మా జిల్లాకు వస్తామన్నారు. మాది ఒరిస్సా బార్డరులో వెనుకబడిన తాలూకా. వారు తగిన శ్రద్ధ తీసుకుని, వచ్చి యీ పనులు జరిపించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—గౌరవ సభ్యులు వరహాలగడ్డ గురించి కాల్ అటెన్షన్ నోటీసు యిచ్చారు. ఈ సందర్భంలో మిగతా విషయాలు చాల చెప్పారు. వరహాలగడ్డ రెండు పాయలుగా చీలి ఒక వైపు 1235 ఎకరాలు, రెండవవైపు 465 ఎకరాలు సేద్యం చేస్తోంది. ఆనకట్ట కట్టబడింది. ఇందులో ఒక వైపు కోర్టు ఆర్డరు ప్రకారం ఒకవైపు వున్న లెవెలు కొంచెం తక్కువ పెట్టడంకూడ జరిగింది. ఒకవైపు వున్న రైతులు దానిని చెడగొట్టడంవల్ల రెండవవైపు నీరు సరిగా పోక— ఫిర్యాదులు వచ్చాయి. 58 లోనే ఎస్టిమేటు చేయడం ఆయింది. అనేకసార్లు ఇరుప్రక్కలవారు కలెక్టరు దగ్గర రిప్రజెంటు చేయడం—కలెక్టరు ఫైనలుగా నిర్ణయం చేశారు. ఆ ప్రకారం రిపేర్సు చేశాము. ఈ సంవత్సరం యింకా ట్రాన్స్‌ప్లాంటేషను కాలేదు, నీరు రాలేదు అంటున్నారు కాని యీ సంవత్సం యిబ్బంది లేదని మనవి చేస్తున్నాను. అయినప్పటికి ఏదైనా ఇబ్బంది వస్తే ఇబ్బందిని దూరం చేయడానికి తగిన చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

*re* : Stoppage of work on Pamulakalva Project, Satyaveedu Taluk, Chittore District.

శ్రీ కె. మునుస్వామి (సత్యవీడు):—చిత్తూరు జిల్లాలోని సత్యవీడు తాలూకా విషయం అనేక పర్యాయాలు సభముందు తెచ్చాను. ఇక్కడ చెప్పుకోతగిన నది ఏదైనా పారుతోందా అంటే అది పాముల కాలువ ఒకటే, నెల్లూరు జిల్లాలోని సుళ్లూరుపేట తాలుకాలో కళత్తూరు సమీపంలో ఒక అనకట్ట కట్టడానికి ప్రభుత్వం ప్రారంభించి ఈ మధ్య నెల్లూరు జిల్లావారి కోరిక మేరకో మరే కారణంచేతనో stop చేసినట్లు తెలిసి అక్కడ ప్రజలకు చాలా ఆందోళనగా ఉంది. మంత్రిగారి వద్దకు రావడానికి ప్రయత్నం చేసారు. టెలిగ్రాములు, మెమొరాండాలు ఇచ్చినారు. వారు వస్తారని మేము కాచుకున్నాము. శాసనసభకు పూర్వం రాలేక పోయారు.

ఆనాదికి ఆనకట్ట కట్టడంవల్ల అయిదారు వందల ఎకరాలు ఆయకట్టులో చేరడానికి ఇంకా అటవీ ప్రాతంలో ఉండే మెరక ప్రాంతం పల్లపు ప్రాంతం అయే అవకాశం ఉంది. ఈ విషయాన్ని గౌరవ మంత్రులు ఆలోచించి తప్పనిసరిగా దానిని పూర్తి చేయవలసి ఉంది. ఆ ప్రాంతానికి ఉపయోగించే ప్రాజెక్టు ఇది ఒక్కటే. ఇప్పుడు అక్కడ ఉండే ప్రాజెక్టు వల్ల మద్రాసువారు ఫలితం పొందుతున్నారు. ఇతరమైన చెప్పుకోతగ్గ నీటి వనరులు లేవు. తప్పనిసరిగా దానికి special attention తీసుకుని పూర్తి చేస్తారని కోరుతున్నాను.

Sri S. Sidda Reddy:— Estimate for the construction of an anicut across Pamula kalva near Kalakatoor village in Chittoor District was sanctioned for Rs. 1.85 lakhs by the Superintending Engineer, Nellore Circle, and the work was entrusted to a contractor, nominated by the Panchayat Samithi, Satyaveedu, during September 1965. As the progress shown by the contractor was slow in spite of notices issued by the Inspecting Officers and also because of changes contemplated in the technical details of the scheme which may take time for finalisation, the Superintending Engineer, Nellore Circle was instrucr ted by the Chief Engineer to close the agreement of the contracto, and to have his accounts finalised. The Superintending Engineer-Nellore Circle, submitted a revised estimate for the scheme for Rs. 2,58,900 for works and Rs. 3,01,580 including direct and indirect charges. It was written to him by the Chief Engineer on 18-7-1967 to attend to certain technical details and to incorporate certain alterations in order to minimise the cost of the scheme. An expenditure of Rs. 3,054 was incurred on the scheme upto May 1967. The Chief Engineer also instructed the Superintending Engineer to proceed with the work if the revised estimate is found within his power. There is a provision of Rs. 10,000 for the scheme in the current year.

*re:* Slowing down of construction work of Subba Reddy Sagar Project, East Godavari District.

శ్రీ ఎమ్. వీరరాఘవరావు:— తూర్పుగోదావరిజిల్లాకు చెందిన ప్రత్తిపాడు తాలూకాలో మైనర్ ఇరిగేషన్ స్కీము ఒకటి 1965 డిసెంబరులో 24 వ తేదీన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిచేత ప్రారంభోత్సవం చేయబడింది. దానికి ప్రజలందరు కలిసి సుబ్బారెడ్డిసాగర్ అని నామధేయం పెట్టుకున్నారు. అది ప్రారంభించి సుమారు 1½ సంవత్సరాలు అయినప్పటికి దానిపై 2 లక్షలు లోపు మాత్రమే ఖర్చుచేసారు. ఈస్కీమువల్ల గవర్నమెంటు లెక్కల ప్రకారం 4,800 ఎకరాలు సాగులోనికి వస్తోంది అంటున్నారుకాని దానివల్ల 10వేల ఎకరాలుసాగులోనికి వస్తుందని ఇంజనీర్ల అంచనా ఉన్నది. 1968 వ సంవత్సరం జూన్ నెలాఖరులోగా complete చేయడానికి funds ఎక్కువ allot చేయించి గట్టిగా అజమాయిషీలో పెట్టించి పని పూర్తి ఆయేటట్లు శ్రద్ధతీసుకుంటారని కోరుతున్నాను. తూర్పు గోదావరిజిల్లాలో మెట్టతాలూకాలైన పెద్దాపురం, తుని, ప్రత్తిపాడు, పిఠాపురం తాలూకాలలోని ప్రజల చిరకాల వాంఛితమైన

ఏలేరు రిజర్వాయరు గురించి ముఖ్యమంత్రిగారు బడ్జెటుపై ఇచ్చిన జవాబులో చేపడతామని వాగ్దానం చేసినందుకు మా ప్రజలందరు సంతోషిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఇరిగేషన్ మంత్రిగారు, దేవాదాయమంత్రిగారు వచ్చేనెల 8 వ తారీఖున మాజిల్లాకు వస్తున్నట్లు మాకు తెలుస్తోంది. వారి మిగతా కార్యక్రమాలతోబాటు ముఖ్యమంత్రిగారు దయతో జ్ఞాపకం ఉంచుకుని ఏలేరు రిజర్వాయరు ఆనకట్టకు చెందిన రైతుల conference పెట్టండి, పస్తానని సెలవిచ్చినట్లు తెలుస్తున్నది కనుక ప్రాజెక్టు site కు దగ్గరలోఉన్న ఏలేశ్వరం వద్ద conference ను ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకందరకు ముఖ్యమంత్రిగారిని చూసే అవకాశంకూడా లభిస్తుంది కనుక ఏలేశ్వరం వద్ద conference పెడుతున్నట్లు ప్రకటించాలని కోరుతున్నాను. రైతులకు ప్రోత్సాహంకలిగిస్తే betterment levy ముందుగా యిచ్చి కట్టించుకునే ప్రాజెక్టు కాబట్టి ముఖ్యమంత్రిగారు ఇరిగేషన్ మంత్రిగారు ప్రకటన చేయాలని కోరుతున్నాను.

Sri S. Sidda Reddy:— The scheme for the excavation of Subba Reddy Sagar across Yeti Kalva near Gokarama in Pathipadu Taluk in East Godavari was sanctioned for Rs. 13,92,396. The scheme, when executed, benefits an ayacut of 2,429 acres. A Sub Division was also formed with effect from 29-8-1960 to execute the work. An expenditure of Rs. 1,78,000 was incurred upto March 1967. Due to paucity of funds under the minor irrigation programe this year, the tempo of work on schemes which are not in advanced stage of execution has been slowed down in order to complete works which are already in advanced stage of execution as early as possible. A provision of Rs. 20,000 is available for the Subba Reddy Sagar in the current year budget and the work is in progress.

గౌరవసభ్యులు ఏలేరు రిజర్వాయరు సంగతి చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఈ నెల 8, 9 తేదీలలో తూర్పుగోదావరిజిల్లా వెడుతున్నారు. 9 వ తేదీన ఈ రిజర్వాయరు రైతుల conference లో పాల్గొంటున్నారు. వారు వాగ్దానం చేసిన ప్రకారం రైతులు అంగీకరిస్తే ఆ స్కీము తీసుకోడానికి అభ్యంతరం ఉండకపోవచ్చును. ఈ విషయంలో డబ్బు తక్కువగా ఉండడమేకాక last year ఈ సంవత్సరం ఏది పూర్తిచేయగలుగుతామో వాటికి preference ఇవ్వాలని అనుకున్నాము. ఆ రకంగా చేసారు, కొంత డబ్బు ఇచ్చారు. కేంద్రప్రభుత్వం అదనంగా డబ్బు ఇస్తారని ఆశిస్తున్నాము. డబ్బునుబట్టి త్వరలో పూర్తికావడాన్నిబట్టి దానిని పూర్తిచేస్తాం అని మనవిచేస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE

### Annual Report of the A. P. Public Service Commission from 1-4-65—31-3-'66

Sri V. B. Raju :—Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the Annual Report of the Andhra Pradesh Public Service Commission for the period from 1-4-1965 to 31-3-1966 in accordance with Clause (2) of Article 323 of the Constitution.

Annual Accounts of the A. P. State Electricity Board for the Years 1959-60, 1960-61; 1961-62; 1962-63; 1963-64; 1964-65 and 1965-66.

Sri V. B. Raju :—Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table under sub-section (5) (a) of Section 69 of the Electricity (Supply) Act, 1948 (Central Act 54 of 1948) a copy of the Annual Accounts of the Andhra Pradesh State Electricity Board together with the Audit Report thereon for the years 1959-60, 1960-61, 1961-62, 1962-63, 1963-64, 1964-65 and 1965-66.

Amendment to the First Schedule of the Andhra Pradesh Motor Vehicles Rules, 1964.

G. O. Ms. No. 2739, Home (Transport-I) dated 21-12-1966.

Sri V. B. Raju :—Sir, on behalf of the Chief Minister I beg to lay on the Table a copy of G. O. Ms. No. 2739, Home (Transport-I) dated 21-12-1966 containing an amendment to the first schedule of the Andhra Pradesh Motor Vehicles Rules, 1964, as required under sub-Section (3) of Section 133 of the Motor Vehicles Act, 1939 (Central Act IV of 1939).

Notification issued under the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

G. O. Ms. No. 979, Home (Transport II) dated 3-6-1967.

Sri V. B. Raju :—Sir, On behalf of the Chief Minister, I beg to lay on the Table under sub-section (2) of Section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Andhra Pradesh Act No. 5 of 1963) a copy of the notification issued in the G. O. Ms. No. 979, Home (Transport-II) dated 3-6-1967 and published in the Andhra Pradesh Gazette, dated 29-6-1967 as required under sub-section (1) of Section 9 of the said Act.

Mr. Speaker :—Papers laid on the Table.

## GOVERNMENT BILLS

The Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1967.

Mr. Speaker :—We shall now go to the next item namely Government Bills. Sri V. B. Raju, Minister for Revenue and Civil Supplies will move the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1967 (as reported by the Regional Committee) to be read a second time.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- సర్వీస్ కమిషన్ సంబంధించి ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించి చాలా ముఖ్యమైన రిపోర్టులు పెట్టారు. వాటిని discuss చేసే అవకాశం తమరు కలిగించాలి. ఇవి ముఖ్యమైనవి. Motor Transport rules పెట్టారు.

R. T. C. కి చెందిన అన్ని జిల్లాలలోని భూస్సులు హైదరాబాదులోనే రిజిస్ట్రేషన్ చేయవలసిరావడంచేత జిల్లాపరిషత్తులకు రావలసిన డబ్బు తగ్గిపోతోంది. రోడ్లు బాగుచేయాలని జిల్లాపరిషత్తులను అడుగుతున్నాము. కాని వారికి రావలసిన డబ్బు ఇక్కడ హైదరాబాదుకు వచ్చేస్తోంది.

Sri V. B. Raju :—I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1967 (as reported by the Regional Committee) be read a second time."

Mr. Speaker :—Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, డిస్కషనులో రెండు భాగాలు ఉన్నాయి. రీజియనలు కమిటీ రిపోర్టు చర్చిస్తున్నామా ? బిల్లు చర్చిస్తున్నామా ? బిల్లు మీద చర్చిస్తూ ఉంటే నేను యిచ్చిన సవరణ వస్తుంది.

Mr. Speaker :—We are now at the second-reading-stage. After the second reading is over, we shall take up the clauses one by one.

The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1967 (as reported by the Regional Committee) be read a second time."

The motion was adopted.

CLAUSE 2.

Sri Vavilala Gopalakrishnayya :—I beg to move :

"In clause 2, for the word 'three' substitute the word 'four'."

Mr. Speaker :—Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— అధ్యక్షా, దీనిలో చాలామంది రైతాంగానికి ఇబ్బంది ఉన్నదికనుక సవరణ చేశాము. 2 సంవత్సరాలు చేశారు. మొత్తం కాసరావహాడి మార్చడం రిజిస్ట్రేషను పూర్తి కాలేదు. అందువల్ల మరొక సంవత్సరం యెక్స్టెండు చేయాలని కోరుతున్నారు. ఈ వ్యవధిలో పూర్తి చేయలేకపోవచ్చు. మరొకసారి లెజిస్లేషనుకోసం రానవసరం లేకుండా 3 బదులు 4 ఉండాలని నా సవరణ.

శ్రీ వి. బి. రాజు:— గోపాలకృష్ణయ్యగారు పూర్తిగా చాప్టరు 5 చూస్తే వారు ఒక విషయం అంగీకరిస్తారు. చాప్టరు 5లో యేమి ఉంది? తహసీల్దారు పర్మిషను తీసుకోవాలని. తహసీల్దారు యే సందర్భంలో పర్మిషను యిస్తాడు అనేది ముఖ్యమైనది. కొనేవాడి వ్యవహారం అమ్మేవాడి వ్యవహారం సక్రమంగా ఉండాలి. అమ్మేవాడు తనదగ్గర యెంతకంటే తక్కువగా ఉండకుండా అమ్మవలె. కొనేవాడు 3 ఫ్యామిలీ హోల్డింగ్సుకు మించకుండా కొనవలె, ఈ రెండు విషయాలు గమనించుకుంటూ తహసీల్దారు పర్మిషను కావాలి. 50 బి. లో యేముంది? వీటిని తిరస్కరించి కేవలం కన్సిడరేషన్ అందినట్లు యెవిడెన్సు యిస్తే, స్టాంపుడ్యూటీ కట్టినట్లయితే సేలు

రెగ్యులేటు చేసి రిజిష్టరు చేయడానికి అవకాశం యివ్వడం దాని ఉద్దేశ్యము మొత్తం యాక్టులో స్పిరిటు తీయడమే. 54 నుంచి 61 వరకు పీరియడులో ఈ ఆక్టు స్పిరిటు తీసివేయడం జరిగింది. 50 బి. యెక్కువకాలం ఉండడం మంచిదికాదు. టైము పొడిగించడము ఉచితమైనదికాదు. ఎట్ ది సేమ్ టైమ్ తహసీల్దారు పర్మిషను యిబ్బందికరంగా ఉంది. రీజియనలు కమిటీ యేటు రికమెండు చేశారంటే తహసీల్దారు పర్మిషను తీసివేయాలని. ఆక్టులోనుంచి క్లాజును తీసివేయాల్సినదని తెలవిచ్చారు. ఆ ప్రకారం ఆలోచించబడుతోంది. తొందరలోనే ఆ సవరణ తీసుకోనిరాబడుతుంది. 50 బి. అవసరం పడదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— జనరలు ప్రిన్సిపలు నేను ఒప్పుకుంటాను. తహసీల్దారు పర్మిషను లేకుండా ఉండాలనేది వేరు. ఇబ్బందిని రెయలైజ్ చేశారు. యాక్టు చేసినతరువాత రూల్సు వచ్చేసరికి సంవత్సరమున్నర పడుతున్నది. దీనిని యెక్సుటెండుచేస్తే రూల్సులో జరిగిన ఆలస్యమును సర్దుకొనడానికి వీలుంటుంది. ఆలస్యం జరిగిందని వారు అంగీకరిస్తే చాలు.

శ్రీ వి. బి. రాజు:—రూల్సు ఆలస్యమైన మాట నిజం. అయినప్పటికి కూడా దాదాపు 41 వేలమంది ఉపయోగించుకున్నారు. 18 వేల కేసులు ఉన్నాయని తేలినది. ఈ సంవత్సరంలో అయిపోతాయి. ఇక్కడ తహసీల్దారు పర్మిషను అనే విషయం ఆక్టులో లేకుండా తీసివేయాలనే ఆలోచన జరిగింది. ఈ యిబ్బంది రాదు. 50 బి క్రింద అటువంటి భూమిని 3 ఫ్యామిల్ హోల్డింగ్సు కంటె హెచ్చు ఉన్నాకూడా 50 బి క్లాజు క్రింద భూమని కొనడానికి అవకాశం ఉండే ప్రమాదము యేర్పడింది. 50 బి యెక్కువకాలం ఉంచడం మంచిదికాదు. తహసీల్దారు పర్మిషను తీసుకుని అవసరం తీసివేస్తే దీని అవసరం ఉండదు. వారి సవరణను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఈ లోగా బిల్లును తెస్తారా?

శ్రీ వి. బి. రాజు:—ఈ సెషనులోనే టైముఉంటే తీసుకువద్దామనుకున్నాము. కాని తరువాత సెషనులో తీసుకొనరావడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—నేను నా సవరణను ఉపసంహరించుకుంటున్నాను.

The amendment was, by leave of the House, withdrawn.

Mr. Speaker —The question is:

"That Clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

CLAUSE 1.

Mr. Speaker:—The question is:

"That Clause 1 do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

PREAMBLE

Mr. Speaker:—The question is:

"That Preamble do stand part of the Bill."

The motion was adopted.

Preamble was added to the Bill.

Sri V. B. Raju—I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1967 (as reported by the Regional Committee) be read a third time."

Mr. Speaker Motion moved.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, ఈ బిల్లుగురించి రీజినల్ కమిటీలో చర్చ జరిగింది. అయితే ఒక సంవత్సరంలో పెండింగు కేసులు ప్రస్తుతం ఉన్న సిబ్బంది సహాయంతో పూర్తిచేయగలరా అని అనుమానంగా ఉన్నది. మంత్రిగారు యిదివరకు శలవిచ్చినట్లు తెలంగాణా టెనెన్సి ఆక్టులో 47వ సెక్షను యేఉద్దేశ్యముతో పెట్టారో దానికి భంగం కలుగకుండా క్రయవిక్రయాలను చట్టబద్ధంచేసే పద్ధతిలో సవరణబిల్లు యీ సంవత్సరం లోపుగా తెస్తే కార్యక్రమాలు సాగడానికి అవకాశం ఉంటుంది. అలాంటి బిల్లు తేవడానికి శ్రద్ధతీసుకుంటే తప్ప మరొకసారి సవరణ బిల్లు రాకతప్పదు. ప్రజలకు లాభం దొరకదని మనవిచేస్తూ తగిన శ్రద్ధ తీసుకొనాలని జ్ఞాపకంచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, ఇప్పుడు గోపాలకృష్ణయ్యగారి ప్రశ్నకు జవాబు మనవిచేశాను. చాప్టరు 5 యొక్క యింప్లికేషన్సు ప్రభుత్వం పరిశీలిస్తున్నప్పుడు ఒక దృక్పధానికి వచ్చింది. రాజేశ్వరరావుగారు శలవిచ్చినట్లు యీ సంవత్సరాంతం లోపల తహసీల్దారు పర్మిషను తీసుకోకుండా యేర్పాటు జరుగుతుంది. తహసీల్దారు పర్మిషను అనడం వల్ల కోర్టు సేల్సుకు యిబ్బంది వస్తున్నదని హైకోర్టువారుకూడా చెప్పారు. దీనిగురించి సవరణ తొందరగా తెస్తామని వాయిదా చేస్తున్నాను.

Mr. Speaker:—The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1967 (as reported by the Regional Committee) be read a third time."

The motion was adopted.

## THE ANDHRA PRADESH LAND REVENUE (ENHANCEMENT) BILL, 1967.

Sri V. B. Raju:—I beg to move:

"That the Andhra Pradesh Land Revenue (Enhancement) Bill, 1967, be read a first time."

Mr. Speaker Motion moved.

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, ఈ చిత్తు శాసనముమీద చాల సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఈ శాసనసభలో Land Revenue Demand చర్చించినపుడు పైగా ప్రత్యేకముగా 4 గంటలు కాలము దీనికొరకు వినియోగించి, అన్ని దృక్పధాలకు సంబంధించిన సభ్యులు మాట్లాడారు. ఆచర్చ ఫలితముగా కొన్ని అనుమానాలున్నట్లుగా బయటపడింది. వాటిని తీర్చవలసిన అవసరము ప్రభుత్వంమీద వుందికూడ. ఈ సభయొక్క టైము ఎక్కువగా తీసుకోకుండా ఆ అనుమానాల విషయములో మనవిచేస్తున్నాను. మొట్టమొదటిది whether the State has the right to collect land revenue. అసలు ప్రభుత్వానికి భూమిమీద శిస్తురూపంలో వసూలు అధికారము వున్నదా ? శాసనము వున్నదా అనేది వేరే సందర్భములో నేను మనవి చేసి వుంటిని. తెలంగాణా ఏరియాకు సంబంధించినంతవరకు Hyderabad Land Revenue Act క్రింద ఆ అధికారము వున్నది. దాని విషయము ఎవ్వరూ ప్రశ్నించ లేరు. ఆంధ్ర ప్రాంతములో Estates Abolition Act క్రింద ఏ ప్రాంతాన్ని అయితే రైత్వారీగా చేశారో ఆ Act క్రింద వసూలుచేసే అధికారము వుంది. ఇకపోతే ఆంధ్ర ప్రాంతములో వున్న రైత్వారీ భూముల విషయములోనే ఏమైన అనుమానము వెలిబుచ్చేవి. అధ్యక్షా, చిరకాలము నుంచి వసూలు చేయబడుతున్నది. B. S. O. ఆర్డర్సు వున్నది. ప్రతి సంవత్సరము బడ్జెటులో చూపించబడుతున్నది. బడ్జెటు డిమాండుగా వస్తూనేవుంది. ఎవ్వరూ ప్రశ్నించలేదు. అటువంటి అనుమానము కలుగుతుందేమో, దానిమీద తర్జనభర్జనలు ఎందుకు ఇటువంటి అనుమానాలకు అవ కాశము ఎందుకు ఇవ్వాలి. వాగ్వివాదాలు ఎందుకు పడాలి. prestige గా తీసుకొని ఎందుకు పట్టుదల అని, అవేమీ లేకుండా ఈ బిల్లులో 13వ క్లాజులో చూపించినట్లుగా ప్రభుత్వానికి భూమి మీద శిస్తు వసూలుచేసే అధికారము ఇంతవరకు వున్నది. ఇప్పుడు వుంది. ఇకముందు కూడ వుంటుంది. దీని సందర్భములో ఎటువంటి బోర్డు ఆర్డర్సు అయినాసరే, లేక, దీని క్రింద యిచ్చిన సెటిల్‌మెంటు ఆర్డర్సు, సెటిల్‌మెంటు నోటిఫికేషన్సు ఏదయినా సరే శాసనము లేకుండా ఇవ్వబడినవి అనే మాట రాకుండా వుండడానికి అవన్నీ శాసనబద్ధముగా ఇవ్వబడినవి అని చెప్పి పునరుద్ఘాటన ఈ బిల్లుక్రింద ప్రభుత్వము చేస్తున్నది.

[ Mr. Deputy Speaker in the Chair ]

కనుక దీనిమీద అనుమానము వుండనవసరంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, ఇప్పుడు తెలంగాణాలో 1317వ ఫసలీలో వున్న రేట్సు, దానికితోడు 1962లో pass చేసిన ఆక్టును అనుసరించి అమలులోకి వచ్చిన రేట్సు అని తెలియచేశారు. సెక్షను 3, 2 క్రింద అంటే ఆనాటి రేటు

మొత్తము ఎంతో దయచేసి చెప్పాలి. అలాగే ఇక్కడ standard assesment అన్నారు. 1956 సంవత్సరముదే లెక్కలోకి వస్తుందేమో అనుకొంటాను. ఈనాడున్న land revenue తెలంగాణాలో మొదటి తరానికి ఎంత ? ఆంధ్రలో ఎంత అనేది చెప్పగలరా ?

శ్రీ వి. బి. రాజు :—చెబుతాను. The right of the State to collect అనే విషయములో గౌతు లచ్చన్నగారు ఏ విషయాలయితే పునరుద్ఘాటిస్తూ వచ్చారో అప్పుడు పెద్దలు చెప్పారు. ఇటువంటి లోపము వుండవచ్చు. మరల కోర్టుకు పోవచ్చు. తగాదాలు పడవచ్చు అని వారి తృప్తికొరకు అనుకోండి. అందరి తృప్తి కొరకు ఈ సమస్య మరల ఉత్పన్నము కాకుండా వుండడానికి ఈ బిల్లులోని 13వ క్లాజులో స్పష్టము చేయబడింది. "For the removal of doubts, it is hereby declared that the Government shall have, and shall be deemed always to have had, the right to levy and collect the land revenue in respect of every land in the State and all land revenue levied and collected shall be deemed to have been levied and collected by the Government under the authority of law."

శ్రీ కె. ప్రభాకరరావు :—అధ్యక్షా. ఈ క్లాజులోనే "shall be deemed to have been collected" అని add చేశారే, అది సుప్రీమ్‌కోర్టు తీర్పు యిచ్చిన తరువాత అది ఏమైన contempt క్రింద వస్తుందేమో అనే అనుమానము వచ్చింది. అది clarify చేయాలి.

శ్రీ వి. బి. రాజు :—అటువంటిదిలేదు. మనము ఎప్పుడూ కూడ శాసనాలు చేసేటప్పుడు ఆ జడ్జిమెంట్సు క్రిందకు తీసుకోబడిన Acts అయినప్పటికి అవేమీ అడ్డురాకుండా మనము శాసనం చేస్తున్నాము. జడ్జిమెంటులో చెప్పారు. కనుక ఫలానా విషయము, ఆ విషయము శాసనసభ చెప్పడము contempt of court క్రిందకు వస్తుందనుకొనడం పొరపాటు. రెండవ విషయము చెప్పేటప్పుడు విపులముగా చెప్పగలుగుతాను. Whether the legislature has competence to pass a law of this nature with retrospective effect. గత 5 సంవత్సరాల నుంచి ఈ పన్ను వుంది అని భావించుకొని పన్ను వసూలుచేయడానికి శాసనసభకు అధికారం వున్నదా అని ప్రశ్నించారు. ఇది కొత్త విషయముకాదు. అనేకసార్లు ఇక్కడే retrospective effect కొరకు శాసనాలు pass చేయడము జరిగింది.

శ్రీ టి. నాగిరెడ్డి :—Retrospective effect లో ఎప్పుడూ పన్నులు వేయలేదు. ఇతర విషయాలు pass చేసివుండవచ్చు.

శ్రీ వి. బి. రాజు :—ఆ మాట చెప్పలేను కాని శాసనము pass చేశాము అని చెప్పి అంతటితో ఆపాను.

శ్రీ పి. సుబ్బయ్య :—టెక్నికల్‌గా శాసనములో ఏమైన lacuna వుంటే ఆ technicality ని overcome చేయడానికి retrospective effect ఇచ్చాము కాని taxation కు right లేనిదానికి right ను కల్పిస్తూ retrospective effect ఇవ్వలేదు. అటువంటి శాసనాలు ఏమైన వుంటే చెబుతారా?

Sri V. B. Raju :—Whether the State Legislature is competent to make taxation law retrospective and whether such Law can provide for the levy and collection of taxes for past periods and adjustments of amounts collected notwithstanding the order of the Supreme Court directing the State Government to set off the collected amount towards tax payable for the coming years. అది మన ముందర వున్న ప్రశ్న. ఈ portion గురించి ఎప్పుడూ ప్రశ్నించారు. దీనికి కొన్ని precedents ఈ సభముందు పెట్టదలచుకొన్నాను. Penal laws విషయములో retrospective effect ఇవ్వకూడదు కాని taxation law గాని మరొకచట్టముగాని చేసే అధికారము పార్లమెంటుకుగాని, శాసనసభకుగాని వున్నది. సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్సు ఉన్నవి. precedents వున్నవి. కొన్ని cases మనవిచేస్తున్నాను. Whether the State Legislature has legislative power with respect to a subject under any entry in the Legislative list? ఇక్కడ State list లో entry No. 45 i. e. collection of land revenue. State కు అధికారము వుంది. It has the right to exercise that power including the power to give retrospective effect to such legislation unless fettered by limitations imposed by the Constitution. Constitution లో యేక యే article అడ్డము రాకుండా వున్నట్లయితే State Legislature కి unfettered powers ఉన్నవి, retrospective effect యివ్వడానికి అనేది opinion. The only constitutional limit upon the power of giving retrospective effect........

శ్రీ టి. నాగిరెడ్డి :—ఆ అభిప్రాయము ఎవరు చెప్పారు. ఎందుకంటె నేను పుట్టినప్పటినుంచి భూమి మీద పన్నువేస్తారేమో అని భయము వేస్తున్నది.

శ్రీ వి. బి. రాజు :—ఫరవాలేదు. వేయవచ్చు. ఏమీ తప్పులేదు.

శ్రీ టి. నాగిరెడ్డి :—వేస్తే బాగానే వుంటుంది. At least the people know what to do.

Sri V. B. Raju :—The only constitutional limit on the power of retrospective legislation is that imposed by Article 20, sub-clause (1), namely that it cannot make retrospective penal laws.
అంతవరకే లిమిటేషన్ కాని అంతకంటె కాన్స్టిట్యూషనల్ లిమిటేషన్‌లేదు. కొన్ని కేసులు సుప్రింకోర్టులో....

Union of India Vs. Madangopal Khaira—A.I.R. 1954-Supreme Court.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ ఆర్టికల్ ఏది చెప్పారు ?

Sri V. B. Raju :—The only constitutional limitation upon the power of retrospective legislation under our Constitution is that imposed by Article 20 Clause (1). In the Union of India Vs. Madangopal Khaira A.I.R, Supreme Court 1954, the Supreme Court of India while considering the validity of the provisions of section 4 (a) and 214 A of the Income-Tax Act. ఇన్‌కమ్‌టాక్స్‌కు సంబంధించిన విషయాలు చాలా వున్నాయి కాని ఒక వాక్యం చదువుతాను.

"The Parliament is therefore competent to make a law imposing a tax on the income of any year even prior to the commencement of the Constitution".

అది క్లియర్‌గా చెప్పారు. రెండవ కేసులో—

P. Sundaram Iyer Vs. the State of Andhra Pradesh 1958 Supreme Court Judgement- The Supreme Court said like this :—

"What is material to observe is that the power conferred by Parliament under Article 186 (2) is a legislative power and such a power conferred on sovereign legislature carries with it the authority to enact a law either prospectively or retrospectively unless there can be found in the Constitution itself a limitation on that power.' They have unequivocally and clearly made a declaration, they have a verdict that the legislature is competent to make a law prospectively, retrospectively,

తరువాత యింకోటి—

J K. Jute Mills Co. Vs, the State of U. P. – A. I. R. 1591 the Supreme Court oberved :

" In the exercise of such a power it will be competent for legislature to enact a law which is either prospective or retrospective."

I can quote umpteen precedents. It is not a matter of opinion of a Minister or Government, Sir. It is the actual verdict of the Court. It is not actually a matter for debate also. So, the State Legislature is fully competent to make a law, a taxation law, retrospectively. అందుచేత ఇదేదో పొలిటికల్ పాలసి క్రింద రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు తీసుకువస్తున్నది కాదు. లీగల్‌గా కాన్సిట్యూషనల్ ఒపినియన్ తీసుకొని For the financial and administrative stability this is being brought. ఇందులో పాలిటిక్సు ఏమీ లేవు. ఏదైనా జబ్బు చేసినప్పుడు డాక్టరువద్దకు వెడితే ఆయన ఏ మందుఇస్తే అదే తింటాము. అట్లాగే లీగల్ మేటర్స్ వచ్చినప్పుడు లచ్చన్నగారు, నేను ఇక్కడ కూర్చుని చర్చించడానికి వీలులేదు. లీగల్ పండిట్స్ దానికి సంబంధించినవారు వున్నారు. వారి ఒపీనియన్‌మీద పోవాలి కాని ఈ హౌస్‌లో ఇది తేలేది కాదు. ఇంతకుముందు ప్రభుత్వానికి వచ్చిన సలహా ఏది వున్నదో, ప్రభుత్వానికి ఇచ్చిన ఒపినియన్ ఏది ఉన్నదో దానిమీద అధారపడే రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో లా ను తీసుకువస్తున్నది.

శ్రీ పి. సుబ్బయ్య :— మినిష్టరుగారికి ఒక విషయం చెబుతాను. When we have a right to levy a tax, then they retrospectively or prospectively may apply. When there is no right; when the fundamental right is affected, there is no prospect nor retrospect.

శ్రీ వి. బి. రాజు :—ఇప్పుడు నేను కాన్సిట్యూషనల్ పాయింట్‌కు పోయానంటే ............Basically and fundamentally I am not a lawyer. I happen to be by profession an Engineer and it is too much for me to go into the legal debate.

శ్రీ జి. లచ్చన్న :—లాయర్‌కు ఎడ్వైస్ ఇచ్చే లాయర్‌గా వుంటారేమో.

శ్రీ వై. వెంకటరావు :—రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇచ్చినా కూడా జ్యుడిషియల్ డిస్క్రిషన్ యూజ్ చేయాలి కాని రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇవ్వవచ్చునని పది ఇరవై సంవత్సరాలకు పోవడానికి వీలులేదు. దానికి కూడా జ్యుడిషియల్ డిస్క్రిషన్ యూజ్ చేయాలి.

Mr. Deputy Speaker :—As he has said, judicious, or non-judicious, it will be outside and not here.

శ్రీ వి. బి. రాజు :—దాని ప్రాపైర్టి, దాని జ్యుడిషియల్ కారెక్టర్, దాని ప్రాక్టికబిలిటి దాని యొక్క ప్రాపైర్టి ఇవన్నీ కూడా They are all relevant. ఈ విషయాన్ని ముగించి ఆ విషయం చెబుతాను. ప్రభాకరరావుగారు ఇది ఏమైనా కంటెంప్టు అవుతుందా అని అడిగారు. అది ఏమీ కాదు. మనం ప్రతి లా లోనూ ప్రొవైడ్ చేస్తాము. Not withstanding any judgement, decree or order of any court, no law of a State imposing or authorising the imposition of tax ...'' ఈ రకంగా ప్రతి శాసనంలో ఎక్కడైనా లెజిస్లేటివ్ డిస్క్రిమినేషన్ అయిందేమో, అల్ట్రవైరస్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ అయిందేమో, ఎప్పుడైనా కోర్టు హోల్ చేసినప్పుడు, కోర్టు అభిప్రాయపడ్డప్పుడు మనం వెనక జరిగిన యాక్షన్‌ను జస్టిఫై చేసుకోటానికి మనం ప్రతి శాసనంలోనూ ఈ క్లాజు ప్రొవైడ్ చేసుకొంటాము.

శ్రీ కె. ప్రభాకరరావు :—మనం క్రెడిట్ చేసుకోవలసింది ఫ్యూచర్ కలెక్షన్స్ మీద అని సుప్రిం కోర్టు స్పెసిఫిక్‌గా చెప్పకపోతే బాధ లేదు. మనం రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో చేసుకోవచ్చు. These adjustments must be made towards sist payable in future years. అని వుంటే ఇప్పుడు మనం చేస్తున్నది దానికి వ్యతిరేకంగా వుంటుందేమో. మనం లోగడకు జమ కట్టుకొంటున్నాము. దానివల్ల బాధ ఏమైనా వున్నదా ?

శ్రీ వి. బి. రాజు :—దానివల్ల బాధ లేదు. ఇబ్బంది లేదు. Adjust చేయమన్నారు, adjust చేయబోతున్నాము. సబ్సిక్వెంట్‌గా మనం వసూలు చేసేది రేపు వసూలు చేస్తాము. వసూలు చేసేది చేయబడేది adjust కావాలి. wording విషయం కూడా ఆలోచించబడింది. టెక్నికల్‌గా కూడా ఆటంకాలు లేవు. ప్రక్క రాష్ట్రాలన్నిటిలో లాండ్ రెవెన్యూ తీసేస్తుంటే, దేశం అంతటా ఇటువంటి మూమెంట్ బైలుదేరుతుంటే మనం ఎందుకు ముడి పెట్టుకు వుంటున్నాము, దానిమీద వచ్చే కొద్ది డబ్బు మీద ఎందుకు ఈ ప్రభుత్వం ఆధారపడి వుంది, ఎందుకు ఆశపడి వున్నది అనే ప్రశ్న కూడ ఒకటి వుంది. అది మీకు తెలియని విషయం కాదు. గతంలో ప్రభుత్వ ఆదాయం మూడు మార్గాల ద్వారా వచ్చేది. ఒకటి భూమి పన్ను రెండు అబ్కారి పన్ను, మూడు అడవి పన్ను. ఈ మూడు కూడా గతంలో ఇప్పుడు కూడా రూరల్ ఏరియాస్ నుండి వచ్చేవి. స్వరాజ్యం వచ్చిన తరువాత, ఎక్కువగా చెప్పాలంటే 1937 నుండి గత 30 సంవత్సరాల్లో మనకు ఏర్పడిన న్యూ రెవెన్యూస్ ఏమిటంటే సేల్స్ టాక్సు, మోటారు వెహికల్స్ టాక్సేషన్, Our

share in union excise duties and income tax. ఈ మూడు పద్దులు కొత్తగా వచ్చాయి వాటివల్ల ఆదాయం ఎక్కువగానే వుంది. ఇంచుమించు ఇవి Urban taxes అని చెప్పవచ్చు. ఈ అర్బన్‌టాక్సెస్ 1937 నుండి 1967 వరకు ఎంత రాపిడ్‌గా ఎంత యాక్సిలిరేటెడ్‌గా పెరుగుతూ వచ్చిందో ఆ రకంగా రూరల్ ఏరియాస్ నుండి వచ్చే taxes పెరగలేదు. ఫారెస్టు మీద కాని, లాండ్ రెవెన్యూ మీద కాని ఏ విధంగానూ పెరగలేదు. అయితే పెరగలేదు కదా తీసేద్దాం అంటే, ఇది కొద్ది మొత్తం కూడా కాదు. ఈ పన్ను ఒకే స్వరూపంలో కూడా లేదు. ఈ పన్నులో వున్న భాగాలు, 1. basic dry assessment' 2. dry and wet water rate combined గా consolidate wet assessment, 3· water cess 4. Local cesses, educational cess కానివ్వండి Local Government cess కానివ్వండి ఈ రకంగా అనేక భాగాలలో కూడి వుంది. ఇప్పుడు basic land revenue తీసేస్తాం-దానికి ముడిపడి కొన్ని వున్నాయి. Local cesses land revenue నుండి ఒక భాగంగా వసూలు చేస్తున్నాము. ఆంధ్రప్రాంతంలో రూపాయికి 37 పైసలు, including educational cess, తెలంగాణాలో రూపాయికి 25 పైసలు వసూలు చేస్తున్నాము. లాండ్ రెవెన్యూ మొత్తం తీసేశాం అనుకోండి ఈ పద్దే తీసేస్తే పంచాయితి సమితులకు, జిల్లా పరిషత్తులకు Local cesses క్రింద వస్తున్న 4,5 కోట్లు ఏ పద్ధతిమీద వసూలు చేయాలి ? ఆ సమస్య కూడా మన ముందు వుంది. ఎకరాలమీద వసూలు చేసే ఫెర్టైల్‌లాండ్స్‌కు, లెస్‌ఫెర్టైలాండ్స్‌కు బేధం లేకుండా పోతుంది. పేదవాడికి, భాగ్యవంతుడికి బేధం లేకుండా పోతుంది బలం లేని భూమిగల ఆసామి మీద ఎక్కువ భారం పడుతుంది. కనుక ఎకరాలకు సంబంధించి సెస్ వుండకూడదు. శిస్తుకు సంబంధించే వుండాలనే వ్యూ వుంది. తెలంగాణాలో land reforms జెనన్సియాక్టు 53 సీలింగ్ యాస్పెక్టులో కానివ్వండి, భూమి కౌలు, భూమి కొనటం లాండ్ రెవెన్యూ మీద ఆధారపడివుంది. మల్టిపుల్స్ ఆఫ్ ల్యాండు రెవిన్యూగా ఇది అంతా నిర్ణయం చేయబడింది. ఇంత వరకు తెలంగాణా ప్రాంతంలో ల్యాండు రెవెన్యూరు ఒక రకంగా రైత్వారీ సిస్టములో సెటిలు అయింది. ల్యాండు రెవిన్యూ మీద ఆధారపడి ఉంది. ఈ పద్ధతి తీసివేసి, యింకో పద్ధతి ఏదైనా పెడితే ఆదాయానికి యిబ్బంది వస్తున్నది. Technical గా చెబుతున్నాను. Dry land మీద tax తీసివేద్దాం అనుకొన్నాం. మెరక భూముల మీద వద్దు అనుకొన్నాము. రెండు, మూడు ఎకరాలు ఉండి అది black cotton soil అయి ఉండి, ఆ భూమిలో cash crops వేస్తే, దాని మీద tax వేస్తే బాగుంటుం దని, tax ఉండాలని కొంతమంది అన్నారు. రెండు ఎకరాల వాళ్లు కూడ cash crops వేస్తూ ఉంటారు. మిర్చి, ఉల్లిపాయాలు మొదలైనవి వేస్తూ ఉంటారు. వేరియబుల్ టాక్సేషన్ వేస్తే రైతులు లెక్కలు పెట్టుకోవడం కష్టం. రైతుకు యిబ్బంది కలుగుతుంది. అందువల్లే fixed taxation రైతులకు బాగుంటుంది. అది మారకుండా ఉంటుంది. ఎకరానికి ఇంత అని వేయడం రైతుకు లాభం. Variable taxation వల్ల ప్రభుత్వానికి లాభం. రైతుకు నష్టం. Annually variable taxation is profitble to the State Exchequer. Fixed taxation. fixed rent, fixed assessmennt is advantageous to the kisan and the cultiva-

tor. దీనివల్ల వచ్చే సంవత్సరం ఎంత పన్ను కట్టాలో తెలుస్తుంది. ప్రభుత్వము బడ్జెటు వేసుకోవడానికి సులభం అవుతుంది. కాబట్టి fixed assessment taxation రైతుకు లాభం అవుతుంది. మొత్తం land revenue తీసివేయాలనే వాదన ఒకటి ఉంది. Latest మద్రాసు ప్రభుత్వం వారి రిపోర్టు కైవారు గారి రిపోర్టు ఉంది. కైవారు గారు మద్రాసులో first member. ఆయన ఒక రిపోర్టు యిచ్చారు. ఎక్కువ సమయం తీసుకోకుండా అందులోని ఒకటి రెండు వాక్యాలు చదువుతాను. It will be very relevant to discussion and it will be helpful.

"The abolition of land revenue in its totality even if the loss of revenue were to be made good from other sources, will leave the Madras administrative fabric in complete tatters due to the pulling out of the vital strings that give shape and strength to it."

What a pungent statement it is!

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—గ్రామ కరణాలను, మునసబులను తీసివేస్తే ఈ ప్రభుత్వమే పడిపోతుందని రాజగోపాలాచారిగారు చెప్పిన దానిని ఆమోదిస్తారా?

శ్రీ వి. బి. రాజు:—ఇది నా అభిప్రాయం కాదు. ఆ రిపోర్టులో చెప్పినదే చెబుతున్నాను. మద్రాసులో కొండను త్రవ్వి బంగారాన్ని తెచ్చారు యిక్కడ ఎలుకను తెచ్చారంటేనే ఇది చదివాను. నేను దీనిని సమర్ధించడంలేదు, Follow కావడంలేదు. అక్కడ అడ్మినిస్ట్రేషన్ ఏ విధంగా పని చేస్తున్నదో చెప్పాను.

శ్రీ సి. వి. కె. రావు :—మీకు అనుకూలంగా ఉన్న వాక్యాలను మీరు చెబుతున్నారు.

శ్రీ వి. బి, రాజు:—అధ్యక్షా, వారు తమకు అనుకూలంగా ఉన్న వాక్యాలను కోటుచేస్తే తప్పులేదా? నేను చెప్పడంలో తప్పా?

శ్రీ జి. లచ్చన్న:—మీరు కోటుచేసిన దానిని తప్పు అనడం లేదు. కాని మీరు "నేను దానిని అంగీకరించడంలేదు. Follow అవడం లేదు" అని అంటున్నప్పుడు time waste కాదా? మీరు దానిని ఆదర్శంగా తీసుకొంటే చదవండి.

శ్రీ వి.బి. రాజు:—ఆయన చివరకు ఒక్క మాట చెప్పారు అధ్యక్షా However desirable this reform be, I would pose this question: "Would this, the present, be the appropriate time to undertake such a far-reaching reform with so many unpredictable repurcussions?" That is the last but one sentence. "And finally I conclude this report with the words of B. H. Baden Powel: 'A speculative administrator who should conceive the idea of getting rid of the land revenue would soon find himself in a position of difficulty which language could hardly do justice."

This is the closing sentence of Mr. Kaivar in his report. ఇది కైవారు గారు చెప్పింది. ప్రభుత్వ దృక్పథం పేదవారికి ఎక్కువ reliefయివ్వాలనేది. మేఘం ఆధారంగా పండించే భూములకు ఎక్కువ relief యివ్వాలి. పన్ను యిచ్చే వారి దగ్గర తీసుకోవాలి అనే basic land revenue మీదే ఆధారపడి

చేయడం జరిగింది. Dry assessment రద్దు చేయకుండా 10 రూపాయలు చెల్లించే వారికి remission యివ్వాలని అనుకొన్నాము. ఈ శాసనం ప్రభుత్వం క్రొత్తగా తెస్తున్న శాసనంకాదు. 1962 లో మనము శాసనం చేస్తే 1963 లో అమెండుమెంటు చేసిన తరువాత, కోర్టులకు ఎక్కడం జరిగింది. దీనిలో మూడు లోపాలు ఉన్నట్లు చూపించడం జరిగింది. Legislative work లో continuity maintain చేయడం కోసం, administrative work లో continuity maintain చేయడం కోసం. ఆ శాసనంలో ఉన్న మూడు లోపాలను తీసివేయడం జరిగింది, ' It is not a new legislation. It is the same old piece of law removing the defects in it. As the court desired, the law is presented here, Sir.

ప్రభుత్వం ఏదో క్రొత్త పంథాను తొక్కింది. క్రొత్త శాసనం అంటే మాత్రం ప్రభుత్వం ఒప్పుకోదు. ఆ మూడు defects ఏమిటి అంటే, మినిమమ్ ఇంతకంటె తక్కువ ఉండకూడదు అనేది ఉంది. Dry assessment 50 పైసలకంటె తక్కువ ఉండకూడదు అని ఉంది. దానిని మార్చడం జరిగింది. రెండవది, wet assessment. మాగాణి భూముల మీద శిస్తు ఆయకట్టు బేసిస్ మీద ఎక్కువ చేయడం గాని, తక్కువ చేయడం గాని జరిగింది అది. తప్పు. ఆయకట్టు బేసిస్ మీద ఉండకూడదు. Duration of water supply మీద ఉండాలని కోర్టు చెప్పింది. ఇప్పుడు ఆయకట్టుమీద తీసివేసి, తరం బేసిస్ మీద ఉంచడం జరిగింది. మూడవది, రైతులకు తక్కువ, ఎక్కువ పడితే, న్యాయం పొందడానికి అప్పీలు చేసుకోవడానికి ఒక అథారిటి పాత యాక్టులో లేదు. దానిని యిప్పుడు సృష్టించడం జరిగింది. ఆలోపాలు తీసివేసి, 1962 చట్టం యొక్క spirit పోకుండా ఈ చట్టాన్ని తేవడం జరిగింది. ప్రభుత్వ పక్షన చేసిన statement కు అనుగుణంగా, ఆ guide lines ఆధారంగానే ఈ బిల్లును తేవడం జరిగింది. లచ్చన్నగారు statement లో wet assessment మీద 15% అని, immediately before 1st July 1962 దానిమీద 50 % అని చెప్పి, ఈ శాసనంలో 100 % వేశారని. విమర్శించడం జరిగింది. దీనిమీద 50% అని 100% పెట్టారు ఏమిటి ? మీరు మాకు చెప్పింది ఒకటి చేస్తున్నది ఒకటి అని విమర్శించారు. అది నిజం గాదు. assessment before 1–7–62 wet assessment consisted of 87 1/2 percent increase over the standard assessment of 1957. అధ్యక్షా ఉదాహరణ చెప్పుతున్నాను. 100 రూ॥లు గనుక 1957 లో standard assessment వుంటే 1962 లో 137½ రూ॥లు అయింది. దానిమీద 50% అని statement లో చెప్పాను. రూ. 137½ మీద 50% assessment ఎంత అవుతుంది అంటే రూ. 200-25 పైసలు అవుతుంది. దానిని ప్రభుత్వం ఈ శాసనం ద్వారా తగ్గించాలి. It has reduced to 200 రూ॥లు. రు.లు100 1957 లో యిస్తున్నటువంటి వారు 1962 లో రూ. 137½ అయింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Act ప్రకారంగా వచ్చినటువంటి ఆంధ్ర ప్రదేశ్ Additional Wet Assessment దీనికి వర్తించదు అని చెప్పుతున్నారు. వారు యివ్వాళ చెప్పేది క్రిందటి Additional Act లో వుంది. దానికన్నా మీరు

చేసింది ఏమిటి ? 1962 ఫసలీలో జూలైలో ప్రారంభం అయ్యే assessment వుంది. దానికన్నా ఎక్కువ చేశారా ? మీరు ఏమంటున్నారు వాళ్ళు చేసింది కాదు మేము ముందు చేసినటువంటిది standardisation అని statement లో తెలుస్తోంది. కనుక సరిపోతుంది అని అంటున్నారు. ఎక్కడ తేడా వుంది అని అడుగుతున్నాను. మాటల్లో తేడా వుంది తప్ప ఏమీ లేదు.

శ్రీ వి. బి. రాజు :—నేను చేసిన statement కు దీనికి తేడా వుందని చెప్పి శ్రీ లచ్చన్నగారు చెప్పడంవల్ల నేను చెప్పవలసిన అవుసరం వచ్చింది. తేడా ఏమీ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Statement లో తేడా వుంది. ఎట్లా వుంది అంటే దానిలో 50% పెంచుతామని చెప్పి 100% చేశారు అది తేడా ? దానికి argument ఏమి చెవుతున్నారు Standardisation Act ప్రకారం 37½% 15% తేడా వుంది. దీనిమీద వేశారు. మీరు మరచిపోతున్నారు. మాక్షిక అది.

శ్రీ వి. బి. రాజు :—మీరు దాన్ని ఎందుకు వేశారని అభ్యంతరం పెట్టటం సమంజసమైన విషయమా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Argument తప్పు చెప్పవద్దు. Fact చెప్పండి.

శ్రీ వి. బి. రాజు :—Fact తప్పుకాదు. Argument తప్పుకాదు. అక్కడ చేసిన statement లో అట్లా వుంది. The enhancement of wet assessment payable immediately prior to 1st July, 1962 in the Andhra region by about 50%. దానికి యిప్పుడు చెప్పండి ? 100% over the standard assessment అని చెప్పినారు. 1957 లో obtain అవుతుంది standard assessment immediately before 62 లో obtain కొతుంది ఏమిటంటె over that 37½% was already actually enhanced. Standard Assessment 57 లో 100 రూ॥లు వుంటే immediately before 62 లో 137½ అయింది. దాని ప్రకారం లెక్కతీస్తే అది యిప్పుడు 206-40 కొతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—1956 లో చేసిన act ప్రకారంగా పెంచారు. 1957 లో కూడా పెంచారు. మొత్తం 37½ వచ్చింది. అయితే 1962 జూలై 1st కు ఏ పన్ను వుండేదో ఆ పన్నుమీద వారు పెంచామని తరువాత additional assessment చేశారు. అది రద్దు అయింది. తమరు చెపుతున్నది ఏమిటి దాన్ని వదలివేయండి. 1962 జూలై 1st కి వుండే పన్నును వేయ బోతున్నాం అని చెప్పారు. ఇది correct కాదండి. అయితే దానిలో 37½% తగ్గింది అంటున్నారు. ఇప్పటికే వుంది 37½% ఆరోజున ఏది అయితే percent ఎక్కువ చేశారో అక్కడ వుంది. వారు additional assessment actలో 1st repeal చేసింది. ఆ act, అక్కడ తేడా వచ్చింది. Clarify కావాలి.

శ్రీ వి. బి. రాజు :— ఇంత చర్చలో clarify కాక పోతే విడిగా కూర్చుని clarify చేస్తాను.

శ్రీ జి. లచ్చన్న :—ఏదైనా గోదావరి డెల్టా క్రింద ఒక తరం భూమికి 1956 లో standard assessment ద్వారా ఎకరానికి ఎంత నిర్ణయింపబడింది? అది 1962 లో Additional Land Revenue Assessment రాక ముందు ఏ యొక్క రేటు రాకపోతే అది ఇప్పుడు తమరు చెప్పినటువంటి conditions ప్రకారంగా 1956 లో వున్నటువంటి standard assessment రేటు ప్రకారంగా 100% పెంచితే ఎంత ఔతుంది. 1962 Additional Land Revenue Act రాక ముందు రేటు ప్రకారంగా 50% పెంచితే ఎంత ఔతుంది. ఈ లెక్కలు రెండూ చెప్తే సందేహాలు తీరుతాయి?

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు):—అధ్యక్షా, ఇప్పుడు వుండే దాని ప్రకారం statement లో 50% అని చెప్పారు. అది standard rate కు సంబంధించినంత వరకూ back కు పోతుంది. వెనుకనుంచి లెక్క చూసుకుంటే ఇప్పుడు మేము చెప్పింది correct అంటున్నారు. అయితే తమరు statement of fact చేసేటప్పుడు అసెంబ్లీలో మీరు Supreme Court తీర్పును అర్థం చేసుకునే చేశారా? చేసేటప్పుడు Standard rate వుంది అనుకున్నారా లేదా? 50% హెచ్చించవచ్చు. Standard rate హెచ్చించడమే అభిప్రాయం అయితే Statement లో ఆ విషయం ఎందుకు చెప్పలేదు? ఒక భాగంలో మంత్రిగారు వారి opinion, legal opinion కూడా చెప్పారు. Supreme Court తీర్పు ఎప్పుడు అయితే వచ్చిందో దాని ప్రకారంగా పాత acts వున్నాయంటారా లేదంటారా అది కూడా చెప్పండి? మీరు చెప్పేదాన్ని బట్టి భాష్యము చెయ్యడానికిగానీ, మాట్లాడటానికిగానీ వీలువుంటుంది. రెండు సమాధానాలు చెప్పితే మిగతా చర్చలకు అవి basis అవుతాయి.

శ్రీ సి.వి.కె. రావు:—దీనికి సంబంధించిందే మీకు హుషారుగాకూడా వుంటుంది. 1967 లో Standard assessment 100 రూపాయలు అన్నారు. 1962 లో 137-అయింది. ఇప్పుడు 50% అంటే 206-27 పై సలు అవుతుంది. 206-27 కి గాను 200 వసూలు చేస్తున్నాము. 7 రూపాయలు తగ్గుతుంది అని అంటున్నారు. మేము చెప్పేది అసలు పన్నులు వెయ్యడానికి వీలులేదు అంటున్నాం. 1957 దానికి 100 % అయింది అన్నమాట. Argument meet అవుతారు కదా? మీరు Supreme Court decision రాక పూర్వం 25 లక్షలు additional గా వసూలు చేశారు. I am pin pointing that thing, Sir. Rs. 25 crores were collected we are asked to pay now; and how much are they going to collect now? That is the point. On that I amgoing to stress, Sir.

Dr. T. V. S. Chalapathi Rao :—It appears rather confusing. మొదట 50 అని తరువాత అది తీసివేస్తూ $37\frac{1}{2}\%$ తీసుకుంటూ మొత్తం 100 అంటున్నారు. ఒక region కి ఒక తరం ప్రకారంగా tabular statement-for example page 57 కి అదివుంది. ఏ విధమైన enhancement జరిగినప్పుడు

ఎకరానికి యింతవుంది assessment number వేయడం జరిగింది. 1957 లో 51½% పెంచినందున అదిపెరిగింది. ఇప్పుడు proposed legislation వల్ల 100% చేస్తే యింత అవుతుందని Revenue Minister సలహా యిస్తే House కి చాలా స్పష్టంగా అర్థం ఔతుంది.

శ్రీ వి. బి. రాజు:—లచ్చన్నగారు శలవు యిచ్చిన దానికి సి. వి. కె. రావుగారు చెప్పారు. వారి calculation ఏదైన గోదావరిలో ఒక తరం భూమికి ఒక నెంబరు భూమికి—

శ్రీ సి. వి. కె. రావు :—లచ్చన్నగారు మాట్లాడిన దానికి నేను సమాధానం చెప్పలేదు. చెప్పవలసిన బాధ్యత వారిపైన వుంది. వారిని నేను ప్రశ్న అడిగానండి.

శ్రీ వి. బి. రాజు :—దీంట్లో అర్థం కానిది ఏమీ లేదు. అర్థం అయిన దానిని అర్థం చేసుకోవాలంటే కష్టం అవుతుందిగా ?.......

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఒక్క మనవి 1956 Act లో వున్నదే.......

శ్రీ వి. బి. రాజు :— 1956 Act లో 18.¾% చేసారు. 57 Act లో 37½% చేసారు. That is alive. ఆ శాసనం చచ్చిపోలేదు.

శ్రీ ఎ. మాధవరావు :— నేను చెప్పిన దానికి సమాధానం రాలేదు. నా అనుమానం తీరలేదు.

శ్రీ వి. బి. రాజు :— నేను చెప్పిన తరువాత మీ అనుమానం తీరకపోతే మీరు అడగవచ్చు. మేము చెప్పినప్పటికి opposition కు అనుమానం తీరలేదంటే దానికి నేను యింక ఏమీ చెప్పలేను.

శ్రీ ఎ. మాధవరావు :—తమరు ఈ Bill ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రవేశ పెట్టే దానికి పునాదులు, తమరు యిపుడు చెప్పారంటే, రేపు court లో చలామణీ అవుతుందా, కాదా అనే నిర్ణయానికి సులభంగా రావచ్చు. అందుచేత తమ Policy చెప్పాలి.

శ్రీ పి. బి. రాజు :— అధ్యక్షా : శ్రీ మాధవరావుగారు చెప్పేది ఏమంటే ఈ sections 4, 5 కొట్టి వేయడంవల్ల, దానికి సంబంధించినటువంటి శాసనాలు వున్నాయా ? లేవా ? అని. ఇప్పుడే వున్నాయని గట్టిగా చెప్పాను. వున్నాయి కాబట్టే ఈ Bill లో కూడా తీసుకుని వచ్చాం—that they will be repealed....

శ్రీ జి. లచ్చన్న :—తమరు గట్టిగా చెబితే శాసనం వుండిపోదండి Court అంగీకరించాలి.

శ్రీ వి. బి. రాజు :—మాధవరావుగారు గట్టిగా చెప్పమని కోరారు.

శ్రీ ఎ. మాధవరావు :— ఒక clarification కావాలి. తమరు యిప్పుడు చెప్పిన ప్రకారం పాత Acts అన్ని కూడా revise అయినప్పటికి కూడా retro-

spective effect లో మేము ఈ Bill పెడుతున్నామని మీరు అంటున్నారా ? నేను సూటిగా అడుగుతున్నాను. సమాధానం చెప్పాలి.

Mr. Deputy Speaker :— He has not heard, he has said that.

శ్రీ ఎ. మాధవరావు :—నేను specific గా question వేస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :— ఇప్పుడు నేను స్పష్టం చేయదలచింది, ప్రభుత్వం ఎటువంటి అభిప్రాయానికి వచ్చింది, సలహా తీసుకున్నది తరువాత మరల repeal చేయకుండా ఈ శాసనాన్ని retrospective effect లో చేయవచ్చు అని అది అయిపోయింది. గతంలో నేను చెప్పినట్లుగాను, ఈ Bill లో చూపించినట్లుగాను...

శ్రీ ఎ. మాధవరావు :— నేను వారిని ఒకటే ప్రశ్న అడుగుతున్నాను. ఈ రోజు Supreme Court తీర్పు యిచ్చిన తరువాత పాత Acts అన్ని కూడా revise అయినాయని, ఈ అధికారాలు అన్ని కూడా revise అయినాయని, దానిమీదే ఈ Bill ను ప్రవేశపెడుతున్నామని వారు చెప్పినట్లయితే మాకు అక్షేపణ లేదు.

శ్రీ వి. బి. రాజు :— ఆ విషయం పదేపదే చెప్పవలసిన అవసరం లేదు. The following are hereby repealed అని చెప్పి clause No 16 లో స్పష్టంగా వుంచాం. ప్రాణం లేకపోతే repealed అని ఎందుకు అంటాం ? కాబట్టి ఆ చర్చలోకి పోవడం అనవసరమైన విషయం.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా : వారు Bill ప్రవేశ పెట్టినప్పుడు దానికి వున్న మూల స్థంభాలను చూపిస్తున్నారుకదా : అందుకోసం మేము...... ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఎంత చెప్పినా కూడా clarification కావలసిందే.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— Oppose చేయడమా, చర్చించడమా అనేది మేము పెట్టుకోలేదు. మంత్రిగారు చెప్పినటువంటి fundamentals ను అర్థం చేసుకోవడంలో మంత్రిగారి సలహా అవసరం మాకు. పాత Acts తీసివేస్తున్నామన్నారు. అయితే నిన్నటివరకు ఈ పాత acts వల్ల రావలసిన డబ్బును కూడా collect చేయడం మీ ఉద్దేశమా ? అది clarify కావాలి.

శ్రీ వి బి. రాజు :— అధ్యక్షా : ఇది చాలా సమంజసమైన ప్రశ్న. దానికి జవాబు చెప్పవలసిన అవసరం వున్నది. ఈ Act వల్ల 50 లక్షలు వసూలు అవుతూ వుండేది. అది Act వున్నప్పటికి కూడా దానిని ప్రభుత్వం వసూలు చేయదు; అధికారం వున్నప్పటికి కూడా. Surcharge కూడా వసూలు చేయదు. అది 33 లక్షలు surcharge వుంటుంది.

శ్రీ ఎ. మాధవరావు :— ఒక technical point అధ్యక్షా. మీరు వసూలు చేసిన డబ్బును, పాత enactment revise అయినందువల్ల దానికి బిల్లు వేసుకోదలచారా ? లేకపోతే యే అధికారం క్రింద మీరు డబ్బులు వసూలు చేశారు ? మీరు వసూలు చేసిన డబ్బు యే పద్దుక్రింద వసూలు చేశారు ? పాత Acts revise

అయినందువల్ల వసూలు చేయడానికి మాకు అధికారం వున్నదని మీరు అంటున్నారా ? లేకపోతే repeal చేసినటువంటి Acts క్రింద వసూలు చేశామంటారా ? దేని క్రింద తమరు ఈ నిర్ణయం చేయదలచారు ?

శ్రీ వి. బి. రాజు :— అధ్యక్షా : ఆ Additional Assessment Act వచ్చిన తరువాత అవి అన్ని వసూలు చేయడం జరగలేదు. Additional Assessment Act క్రింద ఏమి అధికారం వున్నదో ఎప్పుడు repeal చేయబడిందో వున్నది. కాని అది చచ్చిపోయింది, ఇవి బ్రతికినాయి.

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా, ఇప్పుడు నేను అడిగేది ఒకటే ప్రశ్న. ఇప్పుడు డబ్బు వసూలు చేశారే, పాత Act క్రింద revive అయినాయని చెప్పారే, దాని క్రింద మీరు డబ్బు వసూలు చేసినట్లా ? కాదా ?

శ్రీ వి. బి. రాజు :— Additional Assessment Act క్రింద వసూలు చేయబడిన డబ్బును adjust చేయమని Supreme Court చెప్పింది. అది adjust చేయబడుతుంది. ఈ Surcharge Act క్రింద, Commercial Crops Act క్రింద ఏమీ వసూలు చేయలేదు. Supreme Court ఈ Act లో section ను కొట్టివేసిన తరువాత కూడా, ప్రభుత్వానికి అధికారం వున్నప్పటికి కూడా, ఈ Additional Assessment Act పోయిన తరువాత, ఆ పాత Acts బ్రతికిన తరువాత అధికారం వున్నప్పటికికూడా ప్రభుత్వం వసూలు చేయలేదు. ముందు వసూలు చేయాలనే కోరికా లేదు.

శ్రీ జి. లచ్చన్న :—మీకు అధికారం వున్నదికదా, నామకః ఒక 5 ఎకరాలు వున్నా రైతుకు ఒక demand notice యివ్వండి ఆ సంగతి తేల్చుకుంటాం. మీరు యివ్వలేదా? మీ అధికారం చూపించడానికి ఒక example గా notice యివ్వండి.

శ్రీ వి.బి. రాజు:—అధ్యక్షా : లచ్చన్నగారు యుద్ధానికి రమ్మంటే_ I will take my convenient time and I will choose my arena. ఒక్క విషయం మనవిచేయక తప్పదు. ప్రభుత్వం policy ఏమంటే, ఈ శాసనంలో 50 percent కానీయండి, 35 percent కానీయండి, 75 percent కానీయండి, ఇపుడు dry land కు 75 percent పెద్ద minimum తీసివేశాం. ఈ minimum తీసివేయడంవల్ల, wet land కానీయండి, dry land కానీయండి 62-63 Additional Assessment Act లో ఎంత వసూలు అయినదో దానికన్నా 50, 60 లక్షల రూపాయలు తక్కువ వసూలు అవుతుంది.

శ్రీ ఎ. మాధవరావు:—అది కాదండి. ఒక clarification చేయండి.

శ్రీ వి. బి. రాజు:—Bill మీద చర్చకు ఎంతో అవకాశం వున్నది. I will be giving every clarification every time. Clause by clause చర్చకు వచ్చినప్పుడు నేను సమాధానం చెబుతాను.

శ్రీ ఎ. మాధవరావు:—బిల్లు మీద చర్చలో చేతులు ఎత్తేస్తాం. కనుక introduction stage లో Clarification చేయండి... ..

శ్రీ వి బి. రాజు:—ఇప్పుడు మాధవరావుగారు అడిగేది ఈ Surcharge Act గాని, Commercial Crops Act గాని, బ్రతికివున్నాయా లేవా అని.

శ్రీ ఎ. మాధవరావు:—నేను అడిగేది ఏమంటే, ఇప్పుడు డబ్బు వసూలు చేశారే, Supreme Court వారు వాపసు చేయమన్నారే, యిది appropriation చేసేప్పుడు, future Taxes కు Acts revive అయినాయని చెబుతున్నారే, ఆ అధికారం క్రింద దానిని appropriate చేయబోతున్నారా? లేకపోతే ఈ Bill కు appropriate చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా: 65, 70 లక్షలు పట్టేదారులయొక్క ఖాతాలు సరిచేసి adjust చేయవలసిన భారం ప్రభుత్వంమీద వున్నది. Additional Assessment Act క్రింద ఎంత చెల్లించారో, యిప్పుడు ఈ శాసనం pass అయిన తరువాత, Act అయిన తరువాత, ఎంత చెల్లించవలసివుంటుందో, దాని ప్రకారం 1962 నుంచి ప్రతి ఖాతా adjust చేయబడుతుంది. ఈ క్రొత్త శాసనంక్రింద వసూలు చేయబడేది ఈ 75 percent on dry land 50 and 35 percent on wet land ఆదేశాన్ని Surchange Act క్రిందగాని, Commercial Crops Acts క్రిందగాని ఏమి వసూలు చేయడం జరుగదు.

శ్రీ ఎ. మాధవరావు:—అంటే పాత Acts ప్రకారం, revive అయినప్పటికి కూడా, వాటి ప్రకారం లెక్క తీసుకోము, దాని గురించి ఖాతరులేదు, కొత్త Act క్రిందనే 62 నుంచి వేస్తామని అర్థమా?

శ్రీ వి. బి. రాజు:—దాని ప్రకారం మేము వసూలు చేయలేదు. ఇప్పుడు చేయడం లేదు. ముందుకూడా వసూలు చేయము.

శ్రీ ఎ. మాధవరావు:—మీరు వాగ్దానం ఉపయోగిస్తే మేము ఏమీ చేయలేం. నేను అడిగేదేమంటే మీరు పాత Act revive అయినప్పటికి, ఆ Acts ప్రకారం వసూలు చేయవలసిన డబ్బులోకి దానిని ఖాతరుచేసి, appropriate చేస్తారా? లేకపోతే కొత్త Act క్రింద వసూలు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ వి. బి. రాజు:—మేము వసూలు చేస్తే కదా appropriate చేసేది, adjust చేసేది.

శ్రీ ఎ. మాధవరావు:—అంటే సుప్రీం కోర్టు యాక్టు ప్రకారం రైతులకు వాపస్ యివ్వవలసిన దానికోసం—.

శ్రీ వి. బి. రాజు:—తీర్పు రాగానే వసూలు చేయవద్దని చెప్పాము. వసూలు చేయలేదు. చిత్తు శాసనాలు Act కాగానే వసూలు చేయడం మొదలు పెడతాం. ఇవ్వవలసిన వారుంటే, వారికివ్వవలసిన దానిని adjust చేసుకుంటాము.

శ్రీ ఎస్. జగన్నాథం:—సుప్రీం కోర్టు జడ్జిమెంటులో 5వ పేజీలలో " The High Court though it elaborately considered the question whether the revenue assessment was by authority of law within the meaning of article 265 of the constitution did not express a final decision thereon. దానిపైన High Court వారు ఒక doubt express చేశారు. దానిపై సుప్రీం కోర్టు వారు ఒక రిఫరెన్సు యిస్తూ, హైకోర్టు వారు final opinion యివ్వలేదని చెప్పారు. కనుక Legal Department exmine చేశారా ?

శ్రీ వి. బి. రాజు:—దీనికి సమాధానం మొదలుగానే చెప్పాను. అలాంటి అనుమానముంటే, తీసివేయుటకు గాను ఒక క్లాజు యిందులో పెట్టామని చెప్పాము. ఇదంతా మేధావులు, లాయర్సు, రిటైర్డ్ జడ్జీలు చెప్పిన ప్రకారంగా పోతున్నాము గాని పెడత్రోవలో పోవడంలేదు. మనరాష్ట్రంలో standard assessment న ఆంధ్ర, తెలంగాణాలలో వసూలవుతున్న మొత్తం (dry and wet lands) 7 కోట్ల 56 లక్షల 31 వేల రూ.లు. రద్దుఅయిన యాక్టు ప్రకారం వసూలు చేస్తున్నది, 13 కోట్ల 59 లక్షల 61 వేల రూపాయలు. ఈ నూతన proposals ను అందరూ ఏకగ్రీవంగా అంగీకరిస్తారు. అంగీకరిస్తే దానిపైన 13 కోట్ల 10 లక్షల 35 వేలు. 50 లక్షల రూ.లు తక్కువ వసూలు చేస్తున్నాము. రైతులపై కొత్తగా భారం వేయడంకాదు. ఇదివరకు వచ్చేదానికన్నా కూడా 50 లక్షల రూ.లు ముదరానా రైతులకు దానం చేయాలనే పద్ధతిలో వేస్తున్నామేగాని........

శ్రీ సి.వి.కె. రావు:—చెప్పినదానినే మళ్లా చెబుతున్నారు,

శ్రీ వి. బి. రాజు:—ఎంత వాదించినప్పటికీ పన్ను వేసే అధికారం ప్రభుత్వానికి వుంది.

శ్రీ జి. లచ్చన్న:—అది చాలా పార్లమెంటరీ విషయం.

శ్రీ సి. వి. కె. రావు:—మంత్రిగారి ఆరోగ్యం బాగుండలేదు. మరొకసారి చర్చించవచ్చుని advise చేస్తే బాగుంటుంది.

శ్రీ వి. బి. రాజు:—తెలంగాణా ప్రాంతంలోని రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంలో భూమిని 4 భాగాలుగా చేసి, యింతకన్నా యెక్కువుండకూడదని చెప్పి minimum, maximum ఉంచారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—తెలంగాణలో ఎంత వసూలు చేస్తున్నారని అడుగుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—ఇక్కడ నాలుగు భాగాలుగా చేసి, ఆయకట్టు ప్రాతిపదికపైన అంటే – కుంటలపై ఆధారపడిన వాటికి తక్కువచేసి, పెరెన్నియల్ రిసోర్సెస్ వున్న వాటిపై యెక్కువచేసి ఒక విధంగా న్యాయం చేయాలని చెప్పి ప్రయత్నం చేశాము. దురదృష్టవశాత్తు యీ విషయాలన్ని కోర్టు అంగీకరించలేదు. ఇది discrimination అవుతుందని పెద్దలు అభిప్రాయం వెలిబుచ్చారు. కనుక

ప్రభుత్వం యిందులో క్లాజుపెట్టి, ఎవరిపైన అయిన భారంపడితే దానిని యేవిధంగా సవరించాలి, యిబ్బంది లేకుండా రాబట్టాలనే విషయం ప్రయత్నం చేస్తుంది. తెలంగాణాను ఆంధ్రప్రాంతంతో పోల్చినపుడు అక్కడి ధర చాలా హెచ్చు స్థాయిలో వుంది. అక్కడ $37\frac{1}{2}\%$ పెంచినపుడు యిక్కడ పెంచలేదు. అక్కడ పెంచినప్పటికీ, యిక్కడ వేయకుండానే యెక్కువ వున్నాయి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ఇప్పుడెలా వుంది.

శ్రీ వి. బి. రాజు :—రూల్సులో వున్న దానిని anticipate చేసి సమాధానం చెప్పాలనుకొంటున్నాను. ఆ విషయానికి వస్తుంటే ప్రశ్నవేస్తే ఎలా ? ఆంధ్రలో $37\frac{1}{2}$ నుండి 50% చేసినప్పటికీ, ఇక్కడ 35% యింకా తారతమ్యం వుంది. 1962-63 Act ప్రకారం వసూలుచేసిన మొత్తం కంటె యెక్కువ వసూలు చేయకూడదని ప్రభుత్వ నిర్ణయం. కొంతమందికి లాభం తగ్గవచ్చు. ఎక్కువ మందికి లాభం కలిగిందని మిగిలినవారు సంతోషపడతారు. వారిని కూడా రక్షించుటకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. Executive powers తీసుకొని రిలీఫ్ యివ్వడానికి అవకాశముందేమో అని చూస్తున్నది ప్రభుత్వం. కొట్టివేయబడిన Act వల్ల పొందిన లాభాన్ని తీసివేయడం కోసమేకాదు, పడిన భారాన్ని తగ్గించడానికి అనుసరించబడిన మార్గాలను అనుసరించుటకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—1962 Act వల్ల పడిన భారాన్ని తిరిగి సంపాదించడం మా ఉద్దేశ్యంకాదు. సాధ్యమైనంతవరకు తగ్గించడానికిగాను లీగల్ అభిప్రాయం తీసుకొంటామని చెప్పారు. తెలంగాణాలో వచ్చిన total ను తగ్గించడానికా లేక ప్రతి రైతుకు తగ్గించడానికా ?

శ్రీ వి. బి. రాజు :— రీజినల్‌గా మాగాణీ భూములకు మొత్తం 7 లక్షల రూ లు తగ్గుతుంది. రీజిన్‌పై మాత్రమే కాకుండా individual పట్టేదారులపై పడిన భారాన్ని సవరించడానికి ప్రయత్నంచేస్తున్నది. శాసనంలో పెట్టుటకు legislative discrimination చేయడానికి వీలులేదు. ఆంధ్ర తెలంగాణలను వేరుచేయడానికి వీలువుంది. విడివిడిగా గ్రామాలను లేక కొన్ని ఎకరాలపైన we have located. నిజాంబాదు, అదిలాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాలకు లాభం కలుగుతున్నది. మెదక్, హైదరాబాదు, చిత్తూరు. కడప జిల్లాలను వెనుకటి పన్నుతో పోలిస్తే భారమెక్కువవుతున్నది. ఆమిగిలిన 10 జిల్లాలలో లాభం యెక్కువవుతున్నది. పట్టేదార్లకు యే విధంగా రిలీఫ్ యివ్వగలమనే విషయం యీ బిల్లు Select Committee కి వెళ్ళినపుడు అన్ని వివరాలు స్పష్టంగా నివేదించగలను. ఇప్పుడు ఇవన్నీ కూడా ఆలోచించబడినాయి. Income tax on land అది అయ్యేదికాదు. పొయ్యేదికాదు, వాళ్ళను బాధపెట్టలేము. It is actually a fixed o-ganisation. తరంమీద, బాగానామీద, assessment తరంవారీ, బాగానావారీ, రైత్వారీ, ఈ పద్ధతిమీద శాసనంచేయబడింది. చెడుగాని, మంచిగాని, వెనుక కాలములో settlement అయినప్పుడు ఏ classification ఉండెనో అదే classification ఇంతవరకు ఉంచుతున్నాము. ఈ మధ్య ఒక సలహా వచ్చింది. ఇది మళ్ళీ economic survey చేసి దీనిని resettle చేయ

కూడదా అని. ఈ resettlement బాగా ఎక్కువ ఉన్నది. చాలా కాలము పడుతుంది. డబ్బు ఎక్కువ ఖర్చు అవుతుంది. కేవలం economy survey, ఈ prices, ఈ market prices చూచుకొని పెట్టకూడదా అంటె ఈ పద్ధతిన పోయినా గాని, percentage ఎక్కువ చేయవలసివస్తుంది. విడివిడిగా పొలాల classification లేదు. విడివిడిగా పట్టేదార్లకు గలిగే నష్టము దూరంచేయలేదు. So, this economic survey and the resulting survey out of it will merely increase in the percentage, but cannot remove the discrimination where there have been certain disparities. ఈ disparities పోవా లన్నట్లయితే, ఒకటేమార్గము. మొత్తము field by field పూర్తి classify చేసి soil classification చేసి original గా ఏ విధంగా settlement చేశామో, ఆవిధంగా చేస్తే గాని ఈ disparity పోదు between field and field and between area and area దీనిని సమగ్రంగా చర్చించి చూచినాము. The so called resettlement would merely increase in percentages and nothing more than that.

శ్రీ ఎ. మాధవరావు :—1937 లో ఆ ప్రాంతములో settlement చేసినారు కదా ! దాని ప్రకారం చేస్తేపోలే !

శ్రీ వి. బి. రాజు :—ఏదైనా అంతే. అప్పుడు వారు చేసిన పని కూడా increase of percentages కాని అది మనకు తెలంగాణాలో చాలదు. తెలంగాణాలో మీరు track by track, taluk by taluk, village by village, source by source, field by field you will have to do. ఎందుకంటె, జాగీర్లు, పాలేగాళ్లు, వాటిలో ఉన్నటువంటి భూములలో అప్పుడు వాళ్ళ రాబడికోసం, Settlement Officers కు చెప్పి ఎక్కువ వేయించుకొన్నారు. ఎందుకంటె, వాళ్ళకు Commutation value ఎక్కువ వస్తుందని చెప్పి. కనుక ఈ అన్యాయం పోవాలంటె తెలంగాణాలో దీనిని సమగ్రంగా పరిశీలించవలసి యుంటుంది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ఈ అన్యాయం దూరం కావాలంటె, మూకుమ్మడిగా పన్ను వేయడంవలన అన్యాయం దూరము అవుతుంది. లేకపోతే శ్రద్ధ తీసుకొని re-settlement చేస్తే దూరము అవుతుంది.

శ్రీ వి. బి. రాజు :—నేను చెప్పాను కదండి. 1962 లో ఏదైతే భారము పడినదో ఈ ప్రజానీకం మీద ఆ బరువులో కొద్దిగా తగ్గిస్తాము గాని ఆ బరువును ఎక్కువ చేయడం లేదు.

శ్రీ టి. నాగిరెడ్డి :—1962 లో బరువు పడింది మేము తగ్గిస్తాము అంటున్నారు. దానికి గానే సమగ్రమైన లెక్కలు, మాకు ఏదైనా ఒక report ఇచ్చి ఈ విధంగా తగ్గిందని చెప్పితే ఉపయోగము ఉన్నది గాని, తగ్గిందని assert చే_ ఎట్లా ! తగ్గలేదు, పెరుగుతూ ఉందని మేము అంటున్నాము.

శ్రీ వి. బి. రాజు :—నేను figures ఇచ్చాను. ప్రభుత్వము నడిచేది అంకెలమీద,

శ్రీ టి. నాగిరెడ్డి :—అన్నీ మాకు supply చేయండి. పోనీ, నేను చెప్పు తున్నాను. Low sources ఉన్నాయే, 10 ఎకరాలు, 20 ఎకరాలు ఉన్నటువంటి కుంటం క్రింద, మీరు ఈనాడు వేస్తున్నటువంటి పన్ను 1962 Additional Assessment Act వచ్చిన తరువాత పడిన పన్ను కంటె ఎక్కువగా పడుతుంది. దానికంటె ఎక్కువ అవుతుందని నేను assert చేస్తున్నాను. మీరు కాదని చెప్పండి.

శ్రీ వి. బి. రాజు :—అసలు No. 1, ఇది కాదు అని చెప్పుతున్నాను. నేను ఒక assurance ఇస్తున్నాను ప్రభుత్వ పక్షాన, ఇంకా ఈ శాసనసభ 4½ సంవత్సరాలకు పైగా ఉంటుందని అనుకొంటాను, కాంగ్రెస్ ప్రభుత్వము తప్పకుండా ఉంటుంది.

శ్రీ టి. నాగిరెడ్డి :—అది మాత్రం నమ్మకం లేదు.

శ్రీ వి. బి. రాజు :—ఇందులో ఏదైనా మార్పు వస్తే, వ్యక్తులలో మార్పు రావచ్చు వ్యక్తులు ఉండవచ్చు, వ్యక్తులు పోవచ్చు. But Government is a continuing Institution. ఈవేళ ప్రభుత్వము యొక్క విధానము 62 లో వేసిన భారము కంటె తక్కువ కావాలి గాని, ఎక్కువ కాకూడదు, అనేటటువంటి విషయం. ఏదైనా అటువంటి అవకతవకలు ఉన్నట్లయితే మనకు ఎప్పుడూ అవకాశము ఉన్నది., executive action ద్వారా దానిని adjust చేసుకోవచ్చు. నేను అంతకంటె ఎక్కువ details లోకి పోజాలను.

శ్రీ టి. నాగిరెడ్డి :—Executive authorities మాకు ఇవ్వండి. మేము తగ్గిస్తాము అనేది న్యాయమా ? చట్టములోనే అన్యాయాన్ని కలుగజేయడం న్యాయమా ! Executive order ద్వారా మేము చేస్తాము అనడం ఎందుకు.

శ్రీ వి. బి. రాజు :— చట్టములో discriminatory గా మనము percentage పెట్టడానికి వీలు లేనప్పుడు, maximum పెట్టడానికి వీలు లేనప్పుడు, దానికి మార్గం ఏమిటి ? ఏదైనా ఒక area లో అంటె, అది State మొత్తం కాజాలదు. ఎందు కంటె, when the total aggregate is less, how can it be said that all have been over taxed. No, some must have had relief and some must have been over-burdened. ఎవరిమీద భారము ఎక్కువ పడిందో, లేక ఏ ప్రాంతము మీద భారము ఎక్కువ పడిందో, దానిని సవరించడానికి తీసుకోవలసిన చర్యలు ప్రభుత్వము తీసుకొంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :—నిజమే, నేను అంగీకరిస్తున్నాను. కాని మీరే Revenue మంత్రిగా ఉంటేనే అని ఎందుకంటె, మీరు ఇచ్చిన ఈ హామీ చట్టములో లేదు, it is only in speech.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— Executive powers తీసుకొంటున్నామని అంటున్నారు కదా.

శ్రీ వి. బి. రాజు :—ఇదివరకు చెప్పాను కదా. Assembly will continue for 4 1/2 years. Congress Government will continue. The individuals may change. That does not matter. But the policy will be maintained.

శ్రీ టి. నాగిరెడ్డి :—అధ్యక్షా, నేను ఒక దృష్టాంతరం చెప్పుతున్నాను : రాజగోపాలచారిగారి ప్రభుత్వములో వారు ఒక హామీ ఇచ్చారు. వారు పోయి కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన తరువాత, ఆ హామీ అమలుజరగలేదు. అది వారు హామీ ఇచ్చిన రోజునే. నేను ఈనాడు చెప్పినట్లే చెప్పాను. మీరే ఉంటారా ఎల్ల కాలము Chief Minister గాను అని.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అది Assurances Committee కి పోతే దేమో :

శ్రీ టి. నాగిరెడ్డి :—Assurances Committee కి పోయినా ఉపయోగం లేదు. ఎందువల్లనంటె ఆ మంత్రివర్గమే మారిపోయిన తరువాత ఆ హామీకి విలువ లేదు. కాబట్టి ఈ హామీల వల్ల ఉపయోగం లేదని చెప్పుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—నాగిరెడ్డిగారు చెప్పింది నాకు అర్థం అయింది. ఇది వ్యక్తుల అభిప్రాయము కాదు. ఇది ప్రభుత్వ సంస్థయొక్క విధానము. ఇది ప్రభుత్వ సంస్థ ఈ రోజున ఈ శాసనసభ ముందర ఈ విధముగా చెప్పుతున్నది. తెలంగాణా ప్రాంతములో ఎక్కువ భారము ఏదైనా ఉన్నట్లయితే, ఒక area మీద గాని లేక పోతే పొలాల మీద గాని, కొంతమంది వ్యక్తుల మీద గాని,—మొత్తము areasలో అయినట్లయితే తగ్గించనే తగ్గిస్తున్నది,—ఆ region లో వాళ్ళకు కూడా తగ్గించ డానికోసం ఎన్ని మార్గాలు అన్వేషించాలనో, Opposition Members ను కూడా సంప్రతించి తగిన చర్యలు తీసుకొంటుంది.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఇప్పుడు నేను ఒక విషయము చెప్పదలచుకొన్నాను. వారు చెప్పినదంతా legality మాత్రం కాదు. వారి మాటలు నమ్మి అంగీకరించాలే గాని, చట్టరీత్యా చూచినట్లయితే, any Minister can go back speech on the he has delivered here. What is the legal sanction behind this assurance.

శ్రీ వి. బి. రాజు :—ఇప్పుడు నాగిరెడ్డిగారికి ఒకటే మనవి చేసు కొంటున్నాను. ఎవరినైనా గాని legal pandit ను వారు తీసుకువచ్చి వారుగనుక maximum పడడానికి దీనిలో వీలుంటుందంటె తప్పకుండా ఇప్పుడే ప్రభుత్వము ఒప్పుకొంటుంది. అది వీలులేక పోబట్టే ఈ బాధ పడవలసివస్తుందని మనవిచేస్తూ వచ్చాను మొట్టమొదటనుంచి.

శ్రీ టి. నాగిరెడ్డి:—కనుక, నేను ఇచ్చేసలహా ఏమిటంటే, తొందరపడి ఈ చట్టాన్ని తెచ్చేబదులు మరికొంచెము జాగ్రత్తగా ఆలోచించి మొత్తం evaluate చేసి ఒక కొత్త చట్టము తీసుకురావడానికి why not the Government wait for some time and think in that way.

శ్రీ వి. బి. రాజు:—వారు ఒకమాట మాత్రం మంచిమాట చెప్పారు. పన్నులు తగ్గకుండా అని ..

శ్రీ టి. నాగిరెడ్డి:—అంటె, totality of taxes తగ్గకుండా, వేయడానికి వీలుగా ఆలోచించడానికి మీకెందుకు చేతకాదని. .

శ్రీ వి. బి. రాజు:—మాకు ఎంత మేధాశక్తిఉందో, అంతా మేము వినియోగించుకొన్నాము, opposition సలహాలుకూడా తప్పకుండా దీంట్లో తీసుకొన్నాము. Integration of taxation, కొంత అక్కడ areas కు, ఇక్కడ areas కు disparity తీసివేసి కొంత near parity తీసుకురావడానికి ప్రయత్నం, nationalise చేయడం, మరికొన్ని adjustment చేయడం, పల్లాన్ని పూడ్చడం, ఈవిధంగా nationalise చేసుకొంటూ రావడం, simplified law. అయితే రైతుకుగాని, ఇటు అధికారులకుగాని ఏమి complications లేకుండా ఆ డబ్బు చెల్లించేది, లేక కట్టేది, ఆ పద్ధతిలో ఏమీకూడా complication లేకుండా, అదేమీ corruption కి దోవతీయకుండా ఉంటే దానిని simplify చేసి ఈ law ప్రవేశపెట్టింది. తరువాత ప్రభుత్వం అన్నిటిని పరిశీలించింది. Capitalisation tax, income tax, crop tax, commodity tax ఇవన్నీకూడా ఆలోచించి చాలా detailed గా పరిశీలించిన తరువాత, ఇది తీసుకోబడింది. ఇంతకంటె ఉత్తమోత్తమమైన పద్ధతి రైతుయొక్క క్షేమంలో లేదు. ఇది ప్రభుత్వముయొక్క ఆదాయంకోసం కాదు. ఇది రైతుల యొక్క లాభముకొరకేనని ప్రభుత్వము ఈ నిర్ణయానికి వచ్చింది. Element of progression దీనిలో లేదనేది ఒప్పుకుంటాను. 100 ఎకరాలు కలవాడికిగాని, 10 ఎకరాలు కలవాడికిగాని incidence of taxation- rate of taxation per acre ఒకేరకంగా ఉన్నది. Element of progression రావడం అవసరమనుకున్నట్లయితే శాసనసభ్యులందరి అభిప్రాయం అదేఅయినట్లయితే ప్రభుత్వం అడ్డంరాదు.

Sri K. Brahmananda Reddy:—We will certainly sympathetically consider what Mr. Ch. Rajeswara Rao has suggested.

Sri T. Nagi Reddy:—It is being suggested for so many years and the Government has not come forward with sympathetic legislation. If that is taken as the basis, the whole of this Bill will have to be buried first. That is the whole trouble.

శ్రీ వి. బి. రాజు:—ఇప్పుడు రు. 10ల మినహాయింపు యివ్వబడింది. Element of progression అవన్నీ సెలక్టు కమిటీలో ఆలోచించవచ్చును.

Sri C.V. K. Rao:—I want to know, is it the second reading or the first reading?

Mr. Deputy Speaker:—No reading is required for this.

Sri C.V.K. Rao:—I have moved an amendment. Is it second or first reading? There is no question of Select Committee here.

శ్రీ వి. బి. రాజు:—సెలెక్టు కమిటీకి refer చేయాలని నోటీసు పంపాను. (Interruption) నేను లాయరునుకాదు. (Interruption). మనవద్ద consolidated

wet assessment ఉన్నది. కాని కొత్తగా ప్రాజెక్టు క్రింద మాగాణికి dry assessment ఉంది. water rate వసూలుచేయడం ఉన్నది. ఆ water rate ఎక్కువచేయడానికి యీ బిల్లులోలేదు. Consolidated wet assessment మీద 35; 50% గాని, water rate, dry assessment విడిగా ఎక్కడఉన్నదో అక్కడ ఆ water rate ను పెంచడములేదు. ఇప్పుడు రు. 15 లు water rate ఎకరానికి వసూలుచేస్తున్నారు. 1962లో దానిని పెంచారు గనుక యిప్పుడు ఏమీ effect కాదు. ఇప్పుడు సెస్సులు మార్చడంలేదు, ఆ అక్టు వేరేఉన్నది. ఇక minimum తీసివేయడంవల్ల ఏభై అరవై లక్షలు relief వస్తుంది. ఇదివరకు చెప్పబడింది - ముఖ్యమంత్రిగారుకూడ సెలవిచ్చారు—రూ. 10 ల కన్సెషన్ యివ్వడంవల్ల దాదాపు 35 లక్షల నుంచి 40 లక్షల పట్టెదార్లకు relief దొరుకుతుంది.

శ్రీ టి. నాగిరెడ్డి:—ఏ ఏ జిల్లాలో ఎన్నెన్ని హోల్డింగ్సు ఆ క్లాజు క్రిందకు వస్తాయి. రెవిన్యూబోర్డులాంటి బ్రహ్మాండమైనటువంటి తెల్ల ఏనుగు మీకు ఉంది కాబట్టి—ఆ లెక్కలు మాకు యిస్తే—We will be very thankful. తెలంగాణాలో 1 జిల్లా—నల్లగొండగాని, వరంగల్‌గాని తీసుకొని వివిధ రేట్సు క్రింద ఏ విధంగా అప్పుడు పెరిగాయి, యిప్పుడు ఏ విధంగా పెరగబోతాయి, అదే విధంగా రాయలసీమ జిల్లాలకు ఒకటి, సర్కార్ జిల్లాలకు ఒకటి, ఆ జిల్లాలలో సోర్సెస్ 62 లో వేసిన పన్నువల్ల ఎంత పెరిగినది, యిప్పుడు దీనివల్ల ఎంత పెరుగుతుంది, లేక తరుగుతుంది :—వివరణ మాకు యిస్తేనే తప్ప యీ బిల్లు అర్థం చేసుకొనలేము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—ఈ అంకెలు యిస్తామని చెప్పారు, సప్లయి చేయించండి.

శ్రీ వి. బి. రాజు:—Wet land విషయంలో ఆంధ్ర ఏరియాకు సులభంగా దొరుకుతుంది. తెలంగాణాలో ఇబ్బంది ఉన్నది—Complicated system.

శ్రీ టి. నాగిరెడ్డి:—పోయినసారి జిల్లాలవారిగా యిచ్చారు.

శ్రీ వి. బి. రాజు:—అప్పుడు 4 భాగాలు చేసి ఆయకట్టు బేసిస్ మీద 62 లో చేశారు. అంతకుముందు తరంవారీ ఆనావారీ, పానీవారి జరిగింది. వాటిలో యిప్పుడు రాబోయేది పోల్చి చూడాలంటే పిలకజుట్టుకు గడ్డానికి ముడిపెట్టినట్లుంటుంది. కష్టమవుతుంది.

శ్రీ టి. నాగిరెడ్డి:—కాదు. పోయిన సారి 50, 60 పేజీలు ఒక్కొక్క జిల్లాకు సంబంధించి sources పేర్లు అక్కడ ఉన్న రేట్లు యిచ్చారు. అప్పుడు పెంచబోయే రేటు ఎంతో దానిమీద చర్చించడానికి సెలెక్టు కమిటీలో సాధ్యం అయినది. దానినిబట్టి చిన్న గుంటలకు తగ్గించడం జరిగింది.—because we had a basis and there were figures in our hands. ఇప్పుడు అట్లాగే ఆయా జిల్లాలవారీగా రేట్సు యిస్తే, 62 లో వచ్చిన చట్టంవల్ల పెరిగినదో, తరిగినదో యిప్పుడు ఈ చట్టంవల్ల ఎంత పెరుగుతుందో, ఎంత తరుగుతుందో అర్థం అవుతుంది.

Then we need not base ourselves on the simple statement of the Minister that in toto it is going to be reduced. I cannot say there fore about it unless we go into the figures in detail.

శ్రీ వి. బి. రాజు:— అవి తరువాత కూర్చొని చూద్దాము.

శ్రీ టి. నాగిరెడ్డి:— నాకు కావలసినది legal హామీ— in this Bill itself; which is going to be made into Act, so that on any day we will not base ourselves on his speech but on the Bill which we are going to pass.

శ్రీ ప్రగడకోటయ్య:— అధ్యక్షా, ఈ land revenue assessment percentage ప్రకారం పెరుగుతుంది. దానితోపాటు water rate పెరుగుతుందా? పెరగక పోతే consolidated wet ఉన్నచోట land revenue; water rate రెండూ కలసి ఉన్నవి. ఇప్పుడు యీ percentage ప్రకారం ఆ water rate, enhance అవుతుందా, కాదా?

శ్రీ వి. బి. రాజు:— ఆ consolidated rate—dry assessment' water rate రెండూ కలిపి ఒకేసారి settle చేశారు. ఒకచోట 10 రు.లు ఉన్నది. అది ఆంధ్రలో అయితే అప్పుడు standardisation of assessment యిప్పుడు రు. 20లు అవుతుంది. ప్రాజెక్టు క్రింద కొన్ని భూములున్నవి— వాటికి dry assessment రు. 2లు, water rate 15 లు ఉన్నది. ఇప్పుడు ఆ dry assessment మాత్రం 75% ఎక్కువ అవుతుంది; water rate—it is sufficiently high కొత్తగా ప్రాజెక్టు క్రింద ఖర్చు ఎక్కువగుతోంది గనుక— యీ రు. 15 లు యింకా ఎక్కువ చేస్తే యింకా వారికి ఎక్కువ యిబ్బంది అవుతుంది.

శ్రీ ప్రగడ కోటయ్య:— అందు వల్లనే water rate—consolidated wet ఉన్నచోట తక్కువరేటు ఉంటుంది. కృష్ణా గోదావరి డెల్టాలలో మొట్టమొదట ఆయకట్టలోకి వచ్చిన భూములు consolidated wet గా ఉన్నవి మిగతా భూములకు land and water rate వేరు వేరుగా ఉన్నవి. ఈ consolidated wet rate cent percent పెరుగుతుంది కాబట్టి యిప్పుడు దానిని విడదీసి land revenue పెరిగేట్లు చేసి, water rate పెరగవలసియుంటే అక్కడకూడ water rate ఎక్కువ చేయవచ్చును.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఆ details తరువాత చూడవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— Objects and Reasons లో ఒక మాట వ్రాశారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మీది ఒక మాట అంటే ఎట్లా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఓబ్జి అబ్‌జక్ట్స్ అండ్ రీజన్స్‌లో నాకు ఒక డవుట్ ఉన్నది. అబ్‌జక్ట్స్ అండ్ రీజన్స్‌లో — "In the cace of wet lands situated in the Andhra area, the enhancement proposed in the policy statement referred to above by about

50 percent of the wet assessment payable immediately before the first day of July, 1962 (which included the 37½ per cent enhancement made earlier in the wet essessment), would actualy amount to an enhancement of over 100 percent of the standard assessment in most cases" అన్నారు. అది మాకు అర్థం కాలేదు. జులై 62 క్రిందటి రోజువరకు వున్నదిఏమిటంటే: స్టాండర్ డైజేషన్ యాక్టు ప్రకారంగా నిర్ణయించిన ధర, యీ 37 న్నర పర్సెంట్ ఏదైతే ఉన్నదో, దానినికూడా కలుపుకొని ఉన్నదాని మీద ఇప్పుడు 70 పర్సెంట్ ఇస్తామని వారు చెప్పారు. ఇపుడు దానిని 100 పర్సెంట్ అయినది కనుక, మొత్తం సరిపోతుందంటే మేము ఎట్లా అర్థం చేసుకోవాలి? ఇంతవరకు మాకు అది బోధ పడటంలేదు. బోధపడకుండా మాట్లాడ మంటారా? అట్లాఅయితే—మేము మాట్లాడవలసిన అవసరమే ఉండదు.

శ్రీ వి. బి. రాజు:—100 పర్సెంట్ దేనిమీదనంటే—స్టాండర్డ్ ఎసెస్‌మెంట్ మీద. లాండ్ రెవిన్యూకు—డిఫినిషన్‌లో క్లియర్‌గా ఉన్నది. "Land Revenue" means in relation to the Andhra Area, the standard assessment payable under the Andhra Pradesh (Andhra Area) Land Revenue Assessments (Standardisation) Act, 1956." అని క్లియర్‌గా డిఫినిషన్ ఉన్నది. దాని ప్రకారం ఎంత ధారా, ఎంత ఎసెస్‌మెంట్ ఉండెనో, దాని మీద 100 పర్సెంట్, అందులో ఏమీ అనుమానం లేదు.

శ్రీ వై. వెంకటరావు:—100 పర్సెంట్ పెంచిన తర్వాత—సర్చార్జెస్ ఏమైనా ఉన్నవా?

శ్రీ వి. బి. రాజు:—సర్చార్జి లాండ్ మీద కాదు. సర్చార్జి పర్సన్ మీద సర్చార్జి అన్నది భూమి మీద వేయటంలేదు. సర్చార్జి డబ్బుమీద. ఆ మనిషి చెల్లించేటటువంటి డబ్బు మీద సర్చార్జి ఉంది. అందుచేత సర్‌చార్జెస్ ఎఫెక్ట్ కావు. క్రాప్స్‌పై వేసే కమర్షియల్ టాక్సెస్ ఎఫెక్ట్‌కావు. సెస్సులు ఎఫెక్ట్ కావు. ఏమీ లేదు. ఆంధ్ర ఏరియాలో 37 న్నర పర్సెంట్ ఏదైతే పెంచారో, అది కూడా కలిసి ఉన్నదాని మీద 50 పర్సెంట్ అని అపుడు అన్నాను. ఇపుడు 37 న్నర లేదు.

శ్రీ జి. లచ్చన్న:—ఆ రైతు పెట్టెలో ఉన్న డబ్బే ఎఫెక్ట్ అవుతుంది తప్ప మరేదీ ఎఫెక్ట్ కాదు. అధ్యక్షా, ఈ చట్టం గురించి మొట్టమొదట చెప్పాలంటే—ఇపుడు ఉన్నటువంటి మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క పాలసీ—62 జనరల్ ఎన్నికలలో ఏ పాలసీ అవలంబించారో 67 జనరల్ ఎన్నికలలో కూడ అదే పాలసీ అవిలంబించి—ఎన్నికల సందర్భంలో—అయ్యా, మీ సేవగురించే భగవంతుడు మమ్మల్ని పుట్టించాడు; మేమూ రైతుబిడ్డలమే; మేము రైతులయొక్క క్షేమం కోరుతున్నవారము-అని కబుర్లు చెబుతూ అసలు సమస్య దాచిపెట్టి—.ఎన్నికలు అయిన వెంటనే నెత్తిమీద చెయ్యివేసే యీ పద్ధతి—ఏరుదాటిన వెంటనే తెప్ప తగులవేసే యీ పద్ధతి—62 లో చూపించారు. అదే యీనాడు 67 లో కూడ చూపించారు అన్నది మనకు ప్రత్యక్షమైన నిదర్శనమని మనవిచేస్తున్నాను. మంత్రిగారు ఇపుడే కొన్ని విషయాలు చెప్పారు. భూమిశిస్తు వేసే శాసనమే లేనపుడు,—యీ ఎడిషనల్ ఎసెస్‌మెంట్ ఏమిటి, యీ ఎన్‌హాన్స్‌మెంట్ లాండ్ రెవిన్యూ ఏమిటి—అని పదేపదే

ప్రశ్నిస్తున్నారు. దానికి మేము యీ యొక్క బిల్లులో సంపూర్ణంగా అందరి సందేహాలు తీరిపోవటానికి ఒక మంత్రం, ఒక సూత్రం కనిపెట్టాము అని మంత్రిగారు చెయిహూ- సెక్షన్ 13 ఒకటి ఇందులో ప్రవేశపెట్టి ఉన్నారు. సెక్షన్ 13 లో—

"13 (1) For the removal of doubts, it is hereby declared that the Government shall have, and shall be deemed always to have had, the right to levy and collect the land revenue in respect of every land in the the State and all land revenue levied and collected shall be deemed to have been levied and collected by the Government under the authority of law. అని అన్నారు. అంటే ఏమిటి? మేము ఇంతవరకు అక్రమంగా చేసిన చర్యలు అన్నికూడ యీ సూత్రంతో సక్రమంగా అవుతాయని అందరు భావించవలసినది అన్నారు. ఒకవేళ ఆ విధంగా భావించటానికి ఎవరికైనా సందేహం వస్తే వారు పొరపాటునో, గ్రహపాటునో కోర్టుకు వెడతారేమోనని కోర్టుకు వెళ్లటానికి వీలులేదు అని 14 వ సెక్షన్ తగిలించారు. 14 వ సెక్షన్ ఏమి చెబుతున్నదంటే— "14. The rates of additional land revenue or of the land revenue levied in accordance with the provisions of this Act, shall not be questioned in any court of law." అని ఉంది. అంతా అధికారం మాదేతప్ప. మేము చెప్పిందే-వేమన్న చెప్పిందే వేదంగా పరిగణించ వలసినదే కాని అది ప్రశ్నించటానికి ఎవరికీ, ఏ కోర్టులో అధికారం లేదు అంటున్నారు. ఈ రెండింటిని బట్టిచూస్తే ఇది ఎంతటి అక్రమంగా, దుర్మార్గంగా (దుర్మార్గం అన్న మాట పార్లమెంటరీయే; దానికి ఏమీ డౌట్ లేదు; ఇపుడు లోక్ సభలో సంభాషణలు చూస్తే-దుర్మార్గం అన్న మాట పార్లమెంటరీ అనేదాంట్లో డౌట్ లేదు) ఉన్నదో చూడండి. అందువల్ల నేను మనవిచేసేది మొట్టమొదట ముఖ్యంగా—ముందు మన రెవిన్యూ మినిస్టర్ గారిని కంటెంప్ట్ ఆఫ్ కోర్టు క్రింద ముందు నిలబెట్టవలసిన అవసరం ఉంది.

శ్రీ వి. బి. రాజు:—హవుస్‌కు ప్రొటక్షన్ లేదా?

శ్రీ జి. లచ్చన్న :—నేను ఊరికే విమర్శకొరకు విమర్శ చేయటంకాదు. సుప్రీమ్ కోర్టు ఒక తీర్పు ఇచ్చింది. ఇదిగో మీరు యీ అన్యాయం చేశారు కాబట్టి, యీ చట్టం, చెల్లదు అని తీర్పు ఇచ్చింది. మీరు అక్రమంగా వసూలు చేసిన డబ్బు యావత్తు గురించి స్పష్టంగా చెప్పబడింది— "....Appellants undertaking that in the event of the dismissal of the intended appeals herein the amounts collected under the head of additional charge realised under the provisions of the aforesaid Acts shall be returned or set off according to further orders of the court"

స్టే ఆర్డర్ ఇచ్చినపుడు అది కండిషన్. ఆ కండిషన్ వల్ల—కోర్టువారు యిచ్చిన ఆర్డర్ ఏమిటంటే—"Having regard to the circumstances of this case, we think the proper course is to direct the appellant to set off the excess amounts collected towards tax payable for the subsequent year or years." ఆ రెండూ అండర్‌లైన్ చేస్తే ఇపుడు కంటెంప్టు ఆఫ్ కోర్టు క్రిందను ప్రస్తుతం రెవిన్యూ మినిస్టర్‌గారు వస్తారా, రారా అన్నది ప్రతివారు గమనించవలసిన

విషయమని నేను మనవి చేస్తున్నాను. భారతదేశంలో ఉన్నతమైన న్యాయస్థానము మన సుప్రీమ్‌కోర్టు. ఆ న్యాయస్థానము ఒక స్పష్టమైన ఆర్డర్ జారీచేసింది. మీరు ఇదివరకు ఒప్పుకొన్నటువంటి అపీల్ పెట్టేటప్పుడు ఏ ఆర్డర్ అడిగే సందర్భంలో — మీరు ఒప్పుకొన్న కండిషన్ ప్రకారం (అపీల్ డిస్మిస్ చేయటం అయింది కాబట్టి) ఏ యొక్క యాక్టు అయితే ఇపుడు అక్రమమని నిర్ధారించబడిందో, ఆ చట్టం క్రింద వసూలుచేసిన డబ్బు అంతా — పేయిబుల్ టాక్స్ — రైతు ఏదైనా చెల్లించవలసిన శిస్తు ఉంటే, దాని క్రిందను రాబోయే సంవత్సరాలకు జమ కట్టమని — స్పష్టంగా సుప్రీమ్ కోర్టు ఆర్డర్‌లో ఉన్నది. ఆ ఆర్డర్‌ను అధిగమించి, ధిక్కరించి, తిరస్కరించి, యీ రోజున యీ బిల్లులో సెక్షన్ 1-3 లో స్పష్టంగా చెప్పారు. "This Act, except section 6, shall be deemed to have come into force on the first day of July, 1962, and section 6 shall be deemed to have come iuto force on the first day of July, 1967." అని ఇది రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌గా తెచ్చారు. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ గురించి కొన్ని తీర్పులు, కొన్ని జడ్జిమెంట్స్ చదివారు. ఇందులో ఉన్న సమస్య ఏమిటంటే — ప్రభుత్వానికి ఒక శాసనం చేసేటప్పుడు దాని వెనకటి కాలంతో చేయవచ్చునా, లేదా అని — ఒక ప్రిన్సిపుల్ మీదను రెవిన్యూ మంత్రిగారు ఆధారపడి ఆర్గ్యుమెంట్ చేస్తున్నారు. ఇదివరకు ప్రభుత్వం ఒక శాసనం చేసినది. ఆ శాసనంలో equity అనేది లేదని Article 14, Article 19 క్రిందనో యిది భారత రాజ్యాంగ చట్టానికి విరుద్ధం కాబట్టి చెల్లదు, దీని ద్వారా వసూలు అయిన డబ్బు అంతా వాపసు యిమ్మని సుప్రీం కోర్టు తీర్పు యిచ్చినది. రాబోయే సంవత్సరాలలో రైతు చెల్లించవలసిన శిస్తు క్రింద అది జమకట్టమని స్పష్టమైన order. ఆ భాషలో క్రొత్త అర్థాలు, interpretations తీయడానికి వీలు లేదు. స్పష్టమైన భాష. ఆ విధంగా స్పష్టంగా ఒక order Supreme Court యిచ్చినప్పటికి యిప్పుడు మన రెవెన్యూ మంత్రిగారు, కొన్ని కొన్ని సందర్భాలలో Madras High Court, Supreme Court యిచ్చిన judgment ప్రకారంగా మాకు వెనుకటి నుండి శాసనాలు చేసే అధికారం శాసనసభకు ప్రభుత్వానికి ఉన్నదని స్థిరపడింది కాబట్టి మేము యిప్పుడు చేస్తున్నాము అని ఒక వాదన చేస్తున్నారు. కాని tax payment కు సంబంధించి ఎప్పుడైనా యిటువంటి సంఘటన జరిగిందని మన మంత్రిగారు తెలపీయగలరా ? అని నా ప్రార్థన. ఎప్పుడూ అది జరగలేదు. Supreme Court స్పష్టంగా ఒక order యిచ్చిన తరువాత దానిని అధిగమించడము నేను contempt of Court అంటున్నాను. ఎందుకంటె కోర్టువారు యిచ్చిన తీర్పును అమలు కాకుండా ఆ తీర్పువల్ల రైతులకు జరగవలసిన న్యాయం జరగనివ్వకుండా ఒక దురుద్దేశ్యంతో కావాలని మా చేతిలో అధికారం ఉన్నది, శాసనసభలో మాకు majority ఉన్నది ఈ కోర్టు తీర్పు ఏమి చేస్తుంది, ఇది ఎలా అమలు అవుతుందో చూస్తాము, అమలు కాకుండా చేస్తాము అనే ఒక సంకల్పము పెట్టుకొని, పట్టుదల పంతం పెట్టుకొని, ఈ రైతులు యింకెక్కడికి వెడతారో చూస్తాము, వీళ్ళ సంగతి తేలుస్తాము అని ఒక కక్షతో, మేము చేసినదే చెలాలి గాని మేము చేసినది చెల్లదు అని చెప్పడానికి ఎవరికైనా వీలుఉంటే దానిని మేము తిరగతోడుతాము అనే దురుద్ధేశ్యంతో ఈ నాడు తిరిగి ఈ శాసనసభలో ఈ

బిల్లు పెడుతున్నారు. కాబట్టి, cabinet లో pass చేసి యిక్కడ ప్రవేశపెట్టారు కాబట్టి ముఖ్యమంత్రిగారితో సహా మంత్రివర్గం 18 మందిని, అష్టాదశదిగ్గజాలను యావత్తుమందిని కోర్టు ముందు పెట్టి, ముందు contempt of Court క్రింద విచారణ చేయవలసిన పరిస్థితి ఈ శాసనంలో ఉన్నదని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :—ఇంతకుముందు వారిని clarificaton అడిగినాను. నాకు కూడ అనుమానం వచ్చినది. లచ్చన్నగారు చెపుతూ ఉండగా నాకు మరొక ఊహ వచ్చినది. మనదగ్గర ఉన్న డబ్బు జమకట్టకుండా ముందు ఈ rate ప్రకారం వసూలు చేయడము, తరువాత వాటికి future గా adjustment చేయడానికి అవకాశం ఉన్నదేమోనని, వారు చెప్పిన దానిమీద అనుమానం వస్తున్నది.

శ్రీ జి. సి. వెంకన్న :—లచ్చన్నగారు రైతులు రైతులు అంటారు ఎన్ని ఎకరాలనుంచి, ఎన్ని ఎకరాలు ఉంటే రైతో నిర్వచనం చేయమని కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—కాంగ్రెసులో చేరినతరువాత మా మిత్రుడికి రైతు నిర్వచనం యిప్పుడు తెలుసుకోవలసిన పరిస్థితి వచ్చినందుకు నేను అభినందిస్తున్నాను. ప్రభాకరరావుగారికి పరిస్థితిని బట్టి యిదివరకు మామూలు న్యాయవాదిగా పుట్టిన అనుమానం నా ఉపన్యాసంవల్ల తిరోగమనం అయినందుకు నేను చాల సంతోషిస్తున్నాను. వారు యింటికి వెళ్ళి న్యాయవాదిగా మరొకసారి ఆలోచన చేస్తే మంచిదేమోనని నా మనవి. ఇది అసలు మనకు Act లేదు. ఈ విషయంలో మనకు అనేక తీర్పులు ఉన్నాయి. క్రిందటి తడవ 1962, అదనపు శిస్తు బిల్లు వచ్చినప్పుడు Select Committee లో, అసెంబ్లిలో తర్జన భర్జనలు అయినాయి. High Court వారు దీనిమీద తీర్పు మాత్రం స్పష్టంగా యివ్వ లేదు గాని దానిని mention చేసిన సంగతి తమకు తెలిసినటువంటి విషయమే. The High Court though it elaborately considered the question whether the Additional Assessment was by authority of law within the msaning of article 265 of the Constitution did not express any final opinion thereon. అని Supreme Court వారు వారి తీర్పులో వ్రాశారు. వీరుకూడా దానిని endorse చేస్తున్నారు. High Court లో petitioners గాని, Supreme Court లో appellants గాని ఆ point మీద clarification అడిగే పరిస్థితి రానందువల్ల దాని మీద స్పష్టమైన అభిప్రాయము High Court గాని, Supreme Court గాని యివ్వలేదన్న ఒక్క అవకాశాన్ని తీసుకొని అది లేదు యిదిలేదు అని వాదించుకుంటే లాభంలేదు. వాస్తవం ఆలోచించాలి. మనకు Constitution లో స్పష్టంగా articles 265 క్రింద—No tax shall be levied or collected except byauthority of law. Law in this article as in Articles 21 and 31 refers to statute law or law made by the Legislature. A customary imposition is accordingly no longer valid. The observations in Gopalan Vs. the State of Madras to the effect that law in Article 265 also includes common law which continues to be in force under Article 33 overlooks the constitutional history of the doctrine embodied in Article 265 and also the fact that the continuous requirement of 372 (1) itself is subject to the other provisions of the Constitution. Authority of Law కు definition కూడ ఉన్నది.

"The words 'in law' of Articles 21, 31 and 265 means a valid Act with reference to a taxing law under Article 265. It means that the tax proposed to be levied by the Legislature must be within the legislative competence of such Legislature. The validity of the tax is to be determined with reference to the competency of the Legislature at the time when the law was enacted and not by any subsequent changes." మనకు independence వచ్చిన తరువాత Indian Constitution ప్రకారంగా Law అంటే ఒక శాసనసభలో చర్చింపబడి, ఆమోదింపబడి, గవర్నరుచేత ముద్రవేయబడి గెజిట్‌లో notify చేసేది Law అవుతుంది. అదివరకు మనకుస్వతంత్రం రాకముందు అమలులో వున్నవి Board of Revenue orders, Revenue Code అవి Law క్రింద గమనించండి, అది practice law క్రింద తీసుకోండి అనే ఈ arguments అన్నీ చెల్లవు అని నేను మనవిచేస్తున్నాను. అవి చెల్లడానికి వీలులేదు. ఇంతవరకు అరాచకం జరిగిపోతున్నదికాబట్టి, ఆ అరాచకం యుగయుగాల నుండి సాగిపోయింది కాబట్టి దానిమీద ఈనాడు మా ముద్రవేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము కాబట్టి అది Law గా పరిగణించండి అని చెప్పడం ఏ న్యాయశాస్త్ర ప్రకారం పరిశీలించినా అది చెల్లదు. మేము ఏదో చేశాము. మేము చేసినదల్లా కోర్టులు ఒప్పుకోవలసిందేననడం undemocratic way. ఈ రోజున ప్రజాస్వామ్యానికి ప్రధానమైన రక్ష న్యాయస్థానం. ఈ రాజ్యాంగ చట్ట ధర్మానికి లోబడి ప్రజాస్వామ్య విధానాన్ని majority party అనుసరించాలి గాని మాకు అధికారం ఉన్నది కాబట్టి మేము చేస్తాము అని చెప్పడం తప్పు. తప్పు అనే మాటకు ఉదాహరణగా మనవి చేయదలచుకొన్నాను. జడ్జిగారికి ఉరిశిక్ష యిచ్చే అధికారం ఉన్నది. ఉరిశిక్ష వేసే అధికారం ఉన్నది కాబట్టి case, సాక్ష్యం నిమిత్తం లేకుండా నాకు దొరికినవాడినల్లా నేను ఉరికంబం ఎక్కిస్తాను అని జడ్జిగారు అంటే ఎట్లా చెల్లదో అలాగే యీనాడు ప్రభుత్వానికి భూమిమీద పన్నుమీద పన్నువేసే అధికారం ఉన్నది కాబట్టి మా యిష్టం వచ్చినట్లు వేసుకుంటాము అంటే చెల్లదు. దానికి ఒక ధర్మాన్ని అనుసరించాలి: ఒక సిద్ధాంతాన్ని అనుసరించాలి. ప్రభుత్వానికి భూమిపై శిస్తువేసే అధికారం వుంది కాబట్టి మా యిష్టం వచ్చినట్టుగా వేస్తాం అంటే లాభం లేదు. దోపిడీ చేయడానికి వీల్లేదు. అంతేగాదు, యింతవరకూ మనకు అసలు శాసనబద్ధమైన భూమిశిస్తు అనేది అమల్లో లేదు. ఇదివరకు వున్న పద్ధతి న్యాయమైన పద్ధతిగాదని చెబితే దానిని పునరుద్ధరించడానికి ప్రయత్నించడం యింతకంటె అరాచకమైన చర్య యింకొకటి వుండదని నేను మనవిజేస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :—సుప్రీంకోర్టువారు మన శాసనం కొట్టివేసినది— చాలా హెల్దీగా వున్నటువంటి, తరంవారీ, అజావారీ రీసెటిల్‌మెంటు వదిలిపెట్టి కొత్త దోవ త్రొక్కారు అన్నారు. అది చాలా ఆరోగ్యవంతమైనపద్ధతి అన్నారు. ఆ అజావారీ, తరంవారీ, ఆ పద్ధతి, ఆ సెటిల్‌మెంటు సుప్రీంకోర్టు............

శ్రీ జి. లచ్చన్న :—అదికూడా వదలిపెట్టను, దానిదగ్గరకూవస్తాను. ఇందులో ఫుల్‌స్టాప్ కామాలతోసహా విడిచిపెట్టేది లేదు. దీనితో మీ జాతకం, మా జాతకం కూడా తేలిపోవాలి. సెక్షన్ 13 ప్రవేశపెట్టాముగదా అంటున్నారు. దీనితో

పాపాలన్నీ కడుక్కుపోతాయనుకుంటున్నారు. ఇంతవరకూ పంచమహాపాతకాలు చేస్తే ఇది షష్టమహాపాతకం అవుతుంది. రైతుకు లాభకరంగా ఉండేట్లుగా మేమిది చేస్తున్నామని చెప్పుకుంటూ ఒక సినిమా పోజు పెడుతున్నారు. ఈ బిల్లునొకసారి చూడండి. తహసిల్దారుకు సర్వాధికారాలు యిచ్చారు. ఎగ్జంప్షన్ యివ్వాలన్నా, శిస్తు నిర్ణయించాలన్నా, ప్రతి సంవత్సరం తహసిల్దారు పట్టేదారుకు నోటీసు యిచ్చి, చేసేవిధంగా సర్వ అధికారాలూ తహసిల్దారుకు యిచ్చారు. ప్రతి సంవత్సరమూ తహసిల్దారును శిస్తు నిర్ణయించమని చెప్పారు. ఇందులో చెప్పినదానికి, మన రెవిన్యూమంత్రిగారు తమ వాక్యాటిలో చెప్పినదానికి పరస్పర విరుద్ధంఉంది. అందుచేత దీనిని మంత్రివర్గం పూర్తిగా పునరాలోచించాలి. చాలా ప్రమాదకరమైన చర్యను యీనాడు ప్రభుత్వం తీసుకోబోతున్నది. ఇది తప్పు అని నేను మనవిజేస్తున్నాను న్యాయశాస్త్రానికి, ధర్మానికి వ్యతిరేకంగా వెళ్ళడమేనని మరొకసారి చెబుతున్నాను. ఇకపోతే, మొట్టమొదట మంత్రిగారు జూలై 16 న యిచ్చిన స్టేటుమెంటుకు ఇప్పటి బిల్లుకు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. రైతుకు లాభం చేకూర్చే విధంగా చేశామని అంటున్నారు. దానినేవిధంగా ప్రజలు అర్ధంచేసుకోవాలి? తెలంగాణాలో పదహారు భాగాలు, అణావారీ అని వున్నాయి.

మనకు ఆంధ్రలో తరాలు అని వున్నవి. అయితే యీ తరాలలో శ్రీకాకుళంలో ఒకటవతరం ఒకవిధంగా వుంటుంది; కృష్ణా జిల్లాలో ఒకటవతరం మరొకవిధంగా వుంటుంది. అదీ యిదీకూడా ఒకటవ తరమే. అంతేగాక, 56 స్టాండర్డ్స్. ఎసెస్‌మెంట్ రేట్ అన్ని జిలాలలోనూ ఒకేవిధంగా లేదు. అందులో చాలా వ్యత్యాసం వున్నది. 62 లో దీనిలో యాభై పర్సెంట్ పెంచితే అది ఎంతఅవుతుంది? 56 లో వున్నటువంటి స్టాండర్డు అసెస్‌మెంటుకు వంద పర్సెంట్ పెంచితే అది ఎంత అవుతుంది? అదేవిధంగా తెలంగాణాలోకూడా. 1917 వ సంవత్సరంలో—అంటే 1317 ఫసలీ రేట్సు, 1952 లో ప్రభుత్వం పాస్‌చేసిన భూమిశిస్తు విధానపు రేట్లతో కలుపుకుని దానిపై 35 పర్సెంట్ అంటున్నారు. ఆ లెక్కలూ, తెలంగాణాలో అణావారీగా వచ్చే రేట్లూ మొత్తం ఒక టాబ్యులర్ ఫారంగా ప్రభుత్వంవారు మాకు అందజేస్తే వారు చేస్తున్నదేమిటో మాకు స్పష్టంగా అర్థం అవుతుంది. ఆ విధంగా చేస్తే అది సరియైన మార్గం అవుతుందని నా మనవి. అందుచేత, సుప్రీం కోర్టు తీర్పువల్ల వచ్చిన భారాన్ని తొలగించుకుని వీలయినంత డబ్బు రైతులనుంచి రాబట్టుకోవాలనే సంకల్పంతో చేస్తున్న ఒక చర్యతప్ప యిది మరొకటి కాదని మనవి జేస్తున్నాను. సుప్రీంకోర్టు ఏమి చెప్పింది? అంటున్నారు. సుప్రీంకోర్టు నాలుగు భాగాలపై—62 అదనపు శిస్తుల చట్టమును కొట్టివేసినది. ఒకటి—తరాలవారీ పద్ధతి రద్దుచేశారని, తరాలు రద్దుచేయడం తప్పు, తరంవారీ పద్ధతిపై శిస్తునిర్ణయం జరుగుతూ వుండడం న్యాయం ధర్మం అనీ, అది జరగాలనీ; రెండు—శిస్తు పెంచడానికి సెటిల్మెంట్ ఆపరేషన్ ప్రాసెస్ వుంది; ఆ ప్రాసెస్ మీరు అవలంబించడం లేదనీ; మూడు—మీరు తీసుకున్న ఆయకట్టు ఆధారంపై శిస్తు నిర్ణయించడం తప్పు అనీ; నాలుగు—ఆయకట్టు సాధారంగా చేసుకుని నిర్ణయిస్తే ఆర్టికల్ 14 కు విరుద్ధంగా, ఒక వ్యక్తికి మరొక వ్యక్తికి శిస్తు నిర్ణయించడంలో వ్యత్యాసం చూపించడం జరుగు

తుందని యీ నాలుగు భాగాలుగా వారు చెప్పారు. ఇప్పుడు ఇందులో ఏమంటున్నారు? సెటిల్మెంటు ఆపరేషన్స్ జరగాలన్నదానికి తహసిల్దారు నోటిఫైచేస్తే సరిపోతుంది అంటున్నారు. శిస్తు పెంచడానికి ముందు సర్వే సెటిల్మెటు జరగాలి; సర్వే సెటిల్మెంటు చేసేటప్పుడు రైతుకు నోటీసు యివ్వాలి. ఆయన అబ్జెక్షన్స్ ఏమైనా వుంటే వాటిని వినాలి. భూసారం పెరిగినందువల్ల, పంట హెచ్చు అయినందువల్ల శిస్తు పెంచుతున్నామంటున్నారు. దానితోబాటు ఆయన పెట్టుబడి ఎంత పెరిగింది? అదికూడా చెప్పండి. ఒకవేళ, సర్వే సెటిల్మెంటు ప్రాసెస్ ప్రకారమే గనుక, ఎప్పుడయినా శిస్తు పెంచదలచుకుంటే రూపాయిలో నాలుగణాలకంటే ఎక్కువ పెంచకూడదు. ఆ పద్ధతిని పాటిస్తున్నారా? పాటించడం లేదు. వారి తీర్పులో అది ఎత్తిచూపించారు. ఒకచోట 37 పర్సెంట్ ఒకచోట వంద పర్సెంట్ అంటున్నారు. ఎందుకు? అంటే సమానం చేయడానికి అంటున్నారు. వీరు చెప్పే యీ లెక్కల ప్రకారం, యీ చట్టం ప్రకారం నిర్ణయించబోయే రేటు, వివరాలలోనికి వెళ్ళి ఆచరణలో జరిగేదేమిటో గనుక చూచినట్లయితే—ఒక తాలూకాలోనే, ఒక ఫిర్కాలోనే, ఒక ప్రక్క ప్రక్కన వుండే భూములకే తేడా వచ్చి తీరుతుందని నేను మనవి జేస్తున్నాను ఇది యదార్థమై వుండగా, యింకొరక విధంగా చెప్పడం ప్రజలను మోసం చేయడానికి చెప్పడం కాదా అని నేను అడుగుతున్నాను. వారు పొరపాటు పడుతున్నారు. అంతా సమానమని గారడిమంత్రం పాడదామనుకుంటున్నారు. అది సాధ్యంకాదు, 62వ సంవత్సరంలో వచ్చిన శాసనంవల్లనే కొన్నిచోట్ల 5 రెట్లు పెరిగింది, కొన్నిచోట్ల తగ్గింది. 50 ఎకరాలలోపు భూమి—ఆయకట్టు భూమి అనేసరికి తరాలు తీసుకోవాలంటే—విజయనగరం మహారాజాగారి చెరువు వుంది. 200 ఎకరాల పై చిల్లర ఆయకట్టు అది. రెండవ కేటగిరీక్రింద వచ్చింది. అన్నిచోట్ల రెండు పంటలు పండించడమే గొప్ప అనుకుంటుంటే విజయనగరం ఊరి చెరువుక్రింద వున్న భూమిలో మూడు పంటలు పండుతాయి. ఆ చెరువు ఎప్పుడూ ఎండదు. వాటికి రేటు తగ్గింది. కొన్నిచోట్ల తగ్గాయి. ఆ చట్టంవల్ల కొన్నిచోట్ల తగ్గడం, కొన్నిచోట్ల 5 రెట్లు పెరగడం జరిగింది. ఇప్పుడు యీ శాసనం వస్తే కూడ అదే చరిత్ర జరిగి తీరుతుందని, జాగ్రత్త పడండని మనవిచేస్తున్నాను. ఇది జరిగి తీరుతుంది. వారిని లెక్కలు తయారుచేసి చెప్పమనండి. మేమూ లెక్కలు తయారు చేస్తాము, ఇది మిమ్మలను—వారిని—సాధారణంగా విడిచి పెట్టే చరిత్ర కాదు. ఇనీక్విటీ ప్రిన్సిపుల్‌మీద 62వ శాసనం రద్దు అని హైకోర్టు చెప్పిన దానిని సుప్రీంకోర్టు ఖాయపరచిన తరువాత, ఇప్పుడు కూడ అదే చరిత్ర రిపీట్ అవుతుందని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

ఇదే శాసనసభలో ఒకే సిట్టింగ్‌లో 16 జూలైన యిచ్చిన స్టేటుమెంటుకు మొన్న బిల్లు ద్వారా ప్రవేశపెట్టిన బిల్లులోవున్న బేసిస్‌కూ పరస్పర వైరుధ్యం వుంది. ఒకటి, వారు కంటెప్టు ఆఫ్ కోర్టు క్రింద నిలబడాలి, రెండవది, బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి క్రింద చర్చింపబడవలసిన పరిస్థితి కూడ ఇందులో వుంది. ప్రభుత్వానికి డబ్బు లేకుండా ఎట్లా నడుపుతాము, ప్రజలకు ఎన్నో సేవలు, ఎన్నో సౌకర్యాలు చేయాలంటే

డబ్బు వుండాలికదా అంటారు. అందుకు యీ రైతును పట్టుకు పిండుతాము అంటారు. గుర్రం చినవెంకన్నగారు నల్లగుర్ర మెక్కారో, తెల్లగుర్రమో నాకు తెలియదు కాని రైతు అంటే చెప్పండి, మరచిపోయాను అంటున్నారు, కాంగ్రెసులో చేరిన తరువాత, రైతు అనేది ప్రభుత్వ లెక్కలలోనే స్పష్టంగా వుంది. నూటికి 75 మంది 5 ఎకరాలలోపు పట్టాదారులు, మాగాణి భూమి వున్నా, మెట్టభూమి వున్నా వారు పండించిన దానితో సంవత్సరమంతా బ్రతకగలుగుతున్నారని చెప్పలేముకదా. మన స్టాటిస్టిక్స్ ప్రకారమే రెండు మూడు మాసాలు, మహావస్తే 8 మాసాల కంటే యీ 5 ఎకరాల భూమి మీద పండిన పంట కుటుంబానికి సరిపోదుకదా. ఎంత మంచి రేగడినేల అయినా, వెట్ లాండ్ అయినా 8 మాసాలకంటె ఒక్క కుటుంబానికి ఎక్కువ రాదు అందుకే ఒక సూత్రం తెచ్చారు, సోషలిజం అని. లాండ్ రిఫారమ్స్ అని, ఎకనామిక్ హోల్డింగ్స్ ప్రిన్సిపుల్ తెచ్చారు. ఆ ప్రిన్సిపుల్ లోవున్న భావం ఏమిటి ? 5 మంది కుటుంబ సభ్యులు వుంటే, వారు బ్రతకాలంటే కనీసం యిన్ని ఎకరాలుండాలని యీ శాసన సభలోనేకదా శాసనం చేశారు. దానిమీద శిస్తు వేసే హక్కు ఎక్కడ వుంది ? నైతికంగా ఆలోచన చేయండి. పేదరైతుల దగ్గరకు వెడితే కనీసం పదిమంది పిల్లలకు తక్కువ వుండరు. ప్రభుత్వం నిర్ణయించిన ఎకనామిక్ హోల్డింగులో 5 మందిగల కుటుంబానికి సుక్షేత్రమైన భూమి 30 ఎకరాలు వుండాలని యీ శాసన సభలోనేకదా తీర్మానం చేశారు. తరువాత, ఇన్ కంటాక్సు ప్రిన్సిపుల్ ఏమిటి ? 4,500 రూ.లు నికరాదాయం వచ్చేవారికి ఇన్ కంటాక్సు వేయవద్దన్నారుకదా. ఆ పైన వచ్చేవారికే ఇన్ కంటాక్సు అంటున్నారు. ఆఫీసరుల దృష్టిలోకి వచ్చి, రికార్డ్సు ప్రకారం–దృష్టిలోనికి రానివి గాలిలో వుంటాయి–4,500 నికరాదాయం వచ్చేవారికి ఇన్ కంటాక్సు లయబిలిటీ–లెవీ లేదన్నారు. మరి, రైతుకు ఆధర్మం ఎందుకు వుండకూడదు ? ఒక విషయం సావధానంగా ఆలోచించాలని నా మనవి. ఈనాడు దేశంలో వున్న అన్నిరకాల శిస్తులలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని రైతు ప్రతి పన్నులోను కూడ చెల్లిస్తున్నాడు. భూమి శిస్తులో మాత్రం ఏ ఇతర పెద్దమనిషి కూడ భాగస్థుడు కాదు. ఒక్క రైతే, భూమి వున్నవాడే చెల్లించుకోవాలి కాని, మరొకడికి యీ పన్నులో భాగం లేదు. అన్నిరకాల శిస్తులు–సేల్సుటాక్సు, మార్కెట్ టాక్సు, స్టాంపు డ్యూటీలు–అన్నిటిలోను రైతు భాగస్థుడు. ఇన్ కంటాక్సులో ఏ విధంగా భాగస్థుడు అంటే పండించుకున్న పంట తీసుకువెళ్ళి అమ్మితే రూపాయికి అణా, కొంటే రూపాయికి అణా–రెండు విధాలుగా షావుకార్ల దగ్గర యివ్వవలసి వుంటుంది. బీరకాయలు పొలం గట్టున పండించుకుని అమ్ముకుంటే బజారుకు తెస్తే మునిసిపాలిటీ టాక్సు, పంచాయతీ అయితే పంచాయతీ టాక్సు, బండి తోలుకువస్తే కొట్టం పన్ను, పిడకలు అమ్ముకుంటే పన్ను. పేడ అమ్ముకుంటే పన్ను, గడ్డి అమ్ముకుంటే పన్ను–ఏ పన్నులో రైతు భాగస్వామి కాడో చెప్పండి. నూటిక 75 మంది 5 ఎకరాల రైతులు పండించుకునేది–దానివల్ల వచ్చే ఆదాయం 8 మాసాలలోపుకే సరిపోతుందికదా. మిగతాకాలం అప్పులు చేసుకోవాలికదా. బర్రో, ఆవో పెట్టుకొని పాలు, పిడకలు అమ్ముకోవాలి. తాను, భార్య, పిల్లలు పొలంలోకి వెళ్ళి పని చేస్తేగాని, కూలి చేస్తేగాని పొట్టగడవదు. ప్రకాశంగారు చెప్పిన సిద్ధాంతం ఇప్పుడు ఆచరణలో పెడుతున్నామని చెబుతున్నారు. దొంగపోయిన 6 నెలలకు

ఏదో మొరిగినట్లుగా దీనిని తెచ్చిపెట్టారు. ప్రకాశంగారు ఎప్పుడు చెప్పారు? పొరపాటునో, గ్రహపాటునో నేను ఆనాడు మంత్రివర్గములో మెంబరుగా వున్నాను. ఆ తీర్మానం అప్పుడే గాలికి ఎగిరిపోయింది. మమ్ములను ఎగరకొట్టించేటట్లు చేసినది, చేయించినది, మీరేకదా. ఇది సహజీవనము, సోషలిజము. 10 రు.లు శిస్తు చెల్లించే వారినందరినీ ఎగ్జంప్ట్ చేద్దామని ప్రకాశంగారు 1954 లో అంటే యీ బ్రహ్మానందరెడ్డి గారికి 67 లో బుద్ధిపుట్టింది. అదీ ఆ పది రూపాయలకే. ఈ మధ్యన పెంచినది లెక్కలలో లేదంటారు. ఇప్పుడు 10 రు.ల లోపు వారు ఎంతమంది పట్టాదార్లు వున్నారు. స్టేటుమెంటు చేసినప్పుడు లెక్కలు యిస్తామన్నారు. బిల్లు ప్రవేశపెట్టినప్పుడు పది రూపాయలలోపు వున్న మెట్ట రైతులు ఎంతమందో లెక్కలు చెబుతాము అన్నారు. ప్రతి పట్టాదారునుంచి అక్రమమైన యీ అదనపు శిస్తు శాసనం క్రింద భూమిశిస్తు అదనంగా ఎంత వసూలుచేశామో లెక్కలు చెబుతామన్నారు. ఒక లెక్క బయటపెట్టరు. ఒక్కరికైనా వాసను యివ్వరు. సివిలు దావాలు వేద్దామంటే పేదరైతులు, స్టాంపు డ్యూటీలు కట్టలేరు లేకపోతే యీ పాటికే మీ సంగతి సగం చూచివుందుము. రావలసిన 40 రు లకు దావా వేయాలంటే 15-20 రు.లు స్టాంపు డ్యూటీ, ప్లీడరు ఫీజు 30 రు.లు. ఏదో చేస్తారుకదా యని ఆలోచిస్తుండే మొదటికే మోసంచేసి, ఉన్న కొంప ఊడగొడతామనే పద్ధతిలోకి వచ్చారు. నీతులు చెబుతారు, మేము మాత్రం రైతులంకామా, మేము చెల్లించడం లేదా అంటారు. నిజమే. భూమి వున్నవారు రైతులే. కాని, ఒక్క భూమిమీద పండినదానివల్లనే బ్రతుకుతున్నామనే రైతులు ఎంతమంది వున్నారు. మరొక వ్యాపారంలో రాయల్టీతో—రూపాయికి బేడ నాది, రూపాయికి అణా నీది అని పెట్టుకొని, ఎక్స్‌పోర్టు, ఇంపోర్టు లైసెన్సులలో రాయల్టీ పుచ్చుకునేవారు ఎంతమంది? ఈనాడు పల్లెటూళ్లలో పరపతున్న రైతులు తాతలు సంపాదించిన డబ్బువుంటే అది పట్టుకొని. డబ్బు లేకపోతే పది ఎకరాలలో 5 ఎకరాలు తాకట్టు పెట్టుకొని బస్తీలకు ఎంతమంది చేరడంలేదు? అందువల్ల ప్రతివాడు ఒక వ్యాపారం పెట్టుకుంటున్నాడు. ఏమీ లేకపోతే కిళ్ళీకొట్టో cool drink shop నో పెట్టుకుంటున్నాడు. వీరందరు గ్రామాలనుంచి తరలివచ్చిన రైతులేకదా! భూమిమీద బ్రతుకలేము అనేకరు వచ్చారు! ఇది అబద్ధం అంటారా? మేము మాత్రం రైతులము కామా అంటే ఏమి పోయింది? మిరపకాయలు వ్యాపారం చేసేవాడికి పర్మిట్ దొరకదు. First class dinner ఇచ్చి తాంబూలం ఇచ్చిన వాడికి దొరుకుతుంది పర్మిట్ తెచ్చి అమ్ముకుంటాడు, ఎకరానికి రెండువందలు పెరిగితే వాడికేమి రోగం? మీరు పర్మిట్లు ఇస్తుంటే రెండువందలు వేసినా ఫరవాలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య :—వ్యవసాయ భూములుంటూ ఇతర వసరులలో కూడా సంపాదన ఉన్నవారిని సాధారణమైన రైతులతో కలిపి ఈ ప్రయోజనం పొందాలని మీ అభిప్రాయమా?

Mr. Speaker :—Discussion will be resumed tomorrow again. The House will now take up the half-an-hour discussion.

Half-hour discussion on L.A.Qs. Nos. 451 and 452 regarding the investment by R.T.C. and extension of nationalisation of Road Transport to East Godavari District

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, 1964-65 లో 8 లక్షల లాభం, 1965-66లో 35 లక్షల లాభం వచ్చిందని R.T.C. వారు చెప్పారు. దీనికిగాను ప్రభుత్వం పెట్టుబడి పెట్టింది 6 కోట్లు 69 లక్షలు; కేంద్ర ప్రభుత్వం వారు రైల్వేలు 2 కోట్ల 22 లక్షలు అని చెప్పారు. దీనికి సంబంధించిన accounts మాముందు పెట్టారు. The accounts figure as on 31-3-1966 has not been reconciled with the valued inventories of stores and materials. A final decision regarding assets and liabilities is still awaited. R.T.C. కి ఎంతడబ్బు ఇచ్చారో, వారి వ్యవహారం ఏమిటో లెక్కలు తేల్చినవారు లేరు. మనం వారికి ఇస్తున్నాము; వారు ఖర్చు చేస్తున్నారు. Operation లో earnings రోజు రోజుకు పెరుగుతున్నాయి అన్నారు. కిలో మీటరు రు. 190 లు అయినదన్నారు. Working expenses కూడా రు. 96-58 లు నుంచి రు. 103 కు వచ్చిందని అన్నారు. ఇదే మాకు అర్థంకానిది. Earnings పెరిగాయి; working expenses పెరిగాయి. ఉద్యోగులు జీతాలు అడిగితే ఈ సంవత్సరం లాభాలు 15 లక్షలే అన్నారు. మన లెక్కల ప్రకారం 35 లక్షలు. ఇట్లా ఎందుకు తేడా ఉంటున్నదో బోధ పడడంలేదు. బస్సు రేట్లను stages ప్రకారం పెంచారు. వెనుక గురుమూర్తిగారు transport మినిస్టరుగా ఉండగా పైస పెంచాలని అంటే ఆందోళన వచ్చింది. అప్పుడు ఆపివేసారు. కాని తరువాత stages పేరుతో పెంచారు. తిరుపతి నుంచి గుంటూరుకు గుంటూరు నుంచి హైదరాబాదుకు దాదాపు దూరం ఒక్కటె, డీలక్సు బస్సులో టికెట్టు ఛార్జిలో రెండు రూపాయలు తేడా ఉన్నది. అక్కడకు పాసింజెర్లు వస్తున్నారు; ఇక్కడకు రావడంలేదు కనుక రెండు తరహాలు చేస్తున్నాము అన్నారు. ఒక చోట ఎక్కువ ఎందుకు; ఒకచోట తక్కువ ఎందుకు ? income-tax చెల్లించ వలసిన అవసరం వచ్చింది. Claims by the Andhra Pradesh State Road Transport Corporation against the Tirumala Tirupathi Devasthanam and vice-versa in respect of servicing of vehicles and supplies made for the year 1964-65 and 1965-66 have not been assessed and adjusted in the accounts. అట్లాగే పైన మహారాష్ట్రనుంచి ఆంధ్రకు రావలసిన డబ్బులు రాలేదు అన్నారు. R. T. C. గురించి మనం ఏదైనా చెప్పుకోడానికి అధికారం ఉన్నదా అంటే లేదు. అక్కడ విచారించేవారు లేరు. క్రొత్త బస్సులను city లో ఉంచారు.

చెడిపోయినవి, కదలడానికి వీలులేనివి ముఫసిల్‌కు పంపారు. గుంటూరుకుపంపిన బస్సులుప్రయాణీకులుఎక్కడానికివీలులేనివి. ఒకసారిఒకబస్సును అక్కడఆపివేయడం కూడా జరిగింది. మెకానిక్సు ఏమీజవాబుదారీ లేనట్లు వ్యవహరిస్తారు. తొమ్మిదిగంటలకు బస్సు ఇచ్చి 12 గంటలకు 150 మైళ్ళు పూర్తిచేయాలి అంటారు, బస్సు వర్కుషాపును వదలడంతో పని తీరిపోయింది అనుకుంటున్నారు. బయటకు వచ్చిన తరువాత పాసింజెర్లు కదలడానికి లేక అవస్థపడుతున్నారు. బాధ్యత ఎవరికిలేదు. దానికి ఎవరుబాధ్యులో తెలియదు Luggage పై double charge వసూలు చేస్తున్నారు. మినిమమ్ అంటే డబుల్ ఛార్జి వసూలుచేస్తున్నారు. ఇది ఏమిన్యాయం?

పాసింజర్లకు ఎంతబాధగా ఉంటుందో ఊహించారా? 2,600 ప్రాంతంలో ఉన్న series చూస్తే line మీద నడుస్తున్నాయి 3,000 and odd ఉన్నవి చెడిపోయినవి అని చెప్పి వేలంవేసారు, నాలుగువేలకు వేలాంలో కొనినవాడు 1½ సంవత్సరాలు line మీద నడుపుతున్నాడు. ఎక్కడైనా malpractices చేస్తున్నారా? Latest buses అమ్మడానికి కారణం ఏమిటి? చెడిపోయిన పాతబస్సులను నడుపుతూండడానికి కారణం ఏమిటి? Over head charges ఇష్టంవచ్చినట్లుగా పెంచారు. మహారాష్ట్రనుంచి 13 లక్షలు రావాలని మైసూరునుంచి 11 లక్షలు రావాలని అన్నారు. రైల్వే, పోస్టల్, పోలీసు, పేపర్ పార్సెల్సు 10 లక్షలు- అంతాకలిసి 85 లక్షలు పైగా వసూలుచేయాలని account చెప్పారు.

(Mr. Deputy Speaker in the Chair)

ఎందుకు వసూలుచేయలేదు. హైదరాబాదు డిపోలో ఒక్క latrine లేదు. Lighting లేదు, పరిశుభ్రతలేదు, రోజుకు దాదాపు 5 లక్షల మంది పాసింజర్లు వస్తున్నారని లెక్కలు చెబుతారు. వారికి కావలసిన amenities పెట్టరు. ఏమైనా అడిగితే మెడపట్టి నెట్టుతారు, నాలాంటివాడుపోతే దబాయించవచ్చును, ordinary passengers అయితే విచారించేవారున్నారా అడుగుతున్నాను. The net profit in 1965–66 was Rs. 35,92,962 after adjustment of interest on Capital, compensation to private operators and contributions to Insurance Fund and Development Rebate Reserve as against Rs. 8,38,607 in 1964–65. After providing Rs. 3,61,980 towards income tax in respect of the previous years, i.e, upto 1961–62 the balance of net profit amounting to Rs. 32,30,982 was set off against the accumulated losses amounting to Rs. 32,63,562 as on 31–3–1965, thus reducing the net loss to Rs. 32,580 as on 31–3–1966.

నేషనలైజేషన్ తరువాత జవాబుదారీ ఎవరినిఅంటే వారిమీద కేసుపెడతారు. R.T.D. వారిని అడిగితే discriminate చేయడానికి లేదు అంటారు. పోలీసువారిని అడిగితే నువ్వు ఎక్కిపై కేసుపెడతారు; ఇతరులమీద కేసుపెట్టారు, రోడ్లు చెడిపోయాయి అంటే మేము ఏమిచేయాలి అంటారు. R.T.C. కి ఇచ్చినాము అన్నంతమాత్రంచేత ప్రభుత్వానికి బాధ్యత తీరిందా అని అడుగుతున్నాను. సరిగా నిర్వహించేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. నేషనలైజేషను చేయాలని తీవ్రంగా ప్రచారంచేసిన మేము యివన్నీ చూసినప్పుడు ప్రజలకు యేమి చెప్పారో తోచవిపరిస్థితి తయారైంది. నేషనలైజేషను అబ్యూజు చేసి నేషనలైజేషను అడగకుండా చేయాలనటట్లు తయారవుతున్నారు. నేషనలైజేషనువంటి ప్రొగ్రెసివు పాలసీస్ చేపట్టి మళ్ళి వెనక్కుపోవడానికి ఆలోచిస్తున్నారు నెల్లూరు అన్నారు. అది తమకు తెలుసును. కర్నూలు చెప్పారు. హైకోర్టుకి, సుప్రీంకోర్టుకి పోయారు. సంజీవరెడ్డిగారు రాజీనామా యిచ్చారు. దానిగురించి చెప్పనక్కరలేదు. దానితరువాత వచ్చినదానిలో యెక్కడకు పోతున్నామంటే క్రొత్తపాలసీ తీసుకుంటున్నారు. ఇదివరకు చైర్మనుగా ఉన్నవారు రెవిన్యూ మంత్రిగారు కావడం కదాచితుగా జరిగింధి

గావి దానికి దీనికి సంబంధంలేదు. వారు వచ్చినతరువాత నిర్ణయించడం ఏమిటంటే పార్టు రూట్ బస్సులను నేషనలైజు చేయము అంటున్నారు. ఇదేమిటి? నెపోటిజమా? మొట్టమొదట యెఫిషియంటుగా ఉన్నది అక్కరలేదంటే స్వతంత్రపార్టీ యీనాటికి కూడా వ్యతిరేకిస్తూన్నది నేషనలైజేషనును. చిన్నరూట్లను వేలంపాటకు పెడతామని యోచనచేసి స్వతంత్రం వచ్చిన 20 సంవత్సరాల తరువాత తిరోగమనం చేయడానికి యెందుకు ప్రయత్నం చేస్తున్నారని అడుగుతున్నాను. మేనేజిమెంటుకు యెవరిని వేస్తున్నారు. ఇంజనీరును వేశారు. తరువాత ఐ.ఎ.ఎస్. ఆయనను తీసుకువచ్చారు తరువాత పోలీసు ఆయనను తీసుకువచ్చారు. ఇంకా యెవరిని తీసుకువస్తారో తెలియదు. బస్సుల పరిస్థితి యెట్లా ఉన్నదంటే మేలైను యెక్కడికి పోతుందో తెలియదు. నాగార్జునసాగరుకు పోయేబస్సు యేరోజు ఆగిపోతుందో తెలియదు. డబ్బుకట్టలేదు, ఆగినది అంటారు. పర్మిషను లేదంటారు. ఆర్. టి. సి. కి రెస్పాన్సిబిలిటి లేదు, గవర్నమెంటుకు రెస్పాన్సిబిలిటీ లేదు. అది ఒక ఆర్ఫను చైల్డు క్రింద చూస్తున్నారు. వర్కర్సుకి వేజెసు యివ్వమంటే యింకా నిర్ణయం చేయలేదు. నేషనలైజేషను సక్రమంగా అమలుజరపలేకపోతే ప్రభుత్వం దిగిపోవలసి వస్తుంది. ప్రభుత్వం సవ్యంగా నిర్వహించకపోవడంవల్ల ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో ప్రజలు కోపబడుతున్నారు. ప్రభుత్వం ఫుడ్ పాలసీవల్ల రాళ్ళులేని అన్నం దొరకడంలేదు, నేషనలైజేషనువల్ల చెవులు చిల్లులు పడుతున్నాయి బస్సులను నెట్టలేక చచ్చిపోతున్నాము. దానినుండి రక్షించి అన్ని డిపార్టుమెంటులకు కోఆర్డినేషను కుదిర్చి నేషనలైజేషను విధానమును సక్రమంగా అమలుజరపాలని యెఫిషియంటుగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, తూర్పు గోదావరిజిల్లా రోడ్డు ట్రాన్సుపోర్టు నేషనలైజేషను గురించి మాట్లాడేటప్పుడు ప్రభుత్వ పాలసీ నేషనలైజేషను అయిన సర్వీసులలో యే విధముగా లోపాలున్నాయో నేషనలైజేషను ప్రిన్సిపులను అంగీకరించడం విషయంలో కూడా అదేవిధముగా లోపాలున్నందుకు నేను చాలా చింతిస్తున్నాను. ఇప్పుడు నేషనలైజేషను ప్రిన్సిపులు యీ ప్రభుత్వం దానియొక్క అధిపతులు నిర్వచించినటువంటిది, అంగీకరించినటువంటిది యేమయినాసరే అమలు పెట్టాలి. యెందుచేతనంటే నేషనలైజేషను అది దేశంలో యిటువంటి యింపార్టెంటు కమ్యూనికేషన్సుకు పూర్తిగా వర్తింపడం ద్వారా అది దేశంలో ప్రధానంగా రవాణా ప్రజలకు అందుబాటులో ఉంటుంది వ్యక్తులు తమ సొంత లాభాలకు ఉపయోగించుకోకుండా ఉంటుంది. అందుచేత నేషనలైజేషను ప్రిన్సిపులును అంగీకరించాము. అంగీకరించిన మీదట రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషను బయలుదేరినది. అయితే యిప్పుడు ఒక వాదన లేకపోలేదు. మనం నేషనలైజేషను చేసినచోట లోపాలు యెక్కువగా ఉంటున్నాయి. అధికారులు బాధ్యతారహితంగా తమకు జీతాలు వస్తే సరిపోతుంది అనుకొని సర్వీసు విషయంలో గాని ప్రజల విషయంలో గాని అంతగా పట్టించుకోని ధోరణి ఉన్నది వాస్తవం. ఇది ప్రభుత్వం తన పాలసీని అమలు పెట్టేటప్పుడు ఆ పాలసీని యిగ్జిక్యూటు చేసే అంశంలో ఉద్యోగధర్మాన్ని నిర్వహించే టటువంటి వారిని సరియైన మనుష్యులను పెట్టాలి. లోపం, యెప్పుడైతే జరుగుతుందో

ఆ లోపం మూలంగా పాలసీ దెబ్బతింటుంది కనుక నేషనలైజేషను యాజెమేటరాఫ్ పాలసీ దేశానికి చాలా అవసరమైనది కనుక యీ పరిస్థితులలో కొన్ని కంప్లయింట్సు లేకపోలేదు. నేషనలైజ్డు బస్సు ఆగి యెప్పుడు బయలుదేరుతుందో యెక్కడ ఆగి పోతుందో చెప్పలేకుండా ఉన్నాము. హైదరాబాదు సిటీలో చూసినాము. బస్సుల యొక్క మానేజిమెంటు సక్రమంగా లేదంటే దాని తప్పిదం నేషనలైజేషనులో లేదు. నడిపేటటువంటి మనుష్యులలో ఉంది. ప్రభుత్వం దీని విషయంలో అశ్రద్ధ వహిస్తున్నది. ఈ అశ్రద్ధ గురించి నేను ఒక్కడనికాదు, చెప్పడం. ప్రతిపక్షంలో ప్రభుత్వ లోపాలను యేదో విధముగా చెప్పాలని ఉద్దేశ్యముకాదు. యే పౌరుడైనా బస్సుల నిర్వహణ సక్రమంగా లేదంటే అది యెగ్జిక్యూషను రాంగు గాని పాలసీ రాంగు కాదని ప్రజలచేత యెన్నుకోబడిన ప్రతినిధులు జవాబు చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఇంకా మాట్లాడవలసిన సభ్యులున్నారు. రిప్లయి కావాలంటే త్వరగా ముగించండి.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, నేషనలైజేషను పాలసీని యెగ్జిక్యూటు చేయడంలో లోపభూయిష్టంగా ఉన్నది. అందుచేత దానిలో పెట్టే యెగ్జిక్యూటివు అథారిటీసుని అఫ్పిషియల్సును సమర్ధవంతం అయినవారికి పెట్టవలసినదని సూచనను గవర్నమెంటుకు చేస్తున్నాను. నష్టదాయకంగా ఉందా అంటే, లేదు. సర్వీసు లోపభూయిష్టంగా ఉన్నది. ప్రజలకు అనుకూలంగా లేవు. లాభం వస్తున్నదని లెక్కలవల్ల తెలుస్తున్నది. 64-65లో 8 లక్షలు లాభం వచ్చినది. 65-66లో 35 లక్షల రూపాయలు లాభం వచ్చిందనేటటువంటిది లెక్కలను బట్టి చూస్తే కూడా నేషనలైజ్డు యిండస్ట్రీసు, నేషనలైజ్డు సర్వీసెసు నష్టదాయకం కాదని స్పష్టంగా తెలియచేస్తున్నది. కనుక యీ లోటును గవర్నమెంటు దిద్దాలి. గవర్నమెంటు అవలంబించిన విధానంలో మొన్న నా ప్రశ్నకు తూర్పు గోదావరిజిల్లాలో బస్సు రూట్సును నేషనలైజు చేస్తున్నారా అని అడిగిన దానికి రెండు రకాలుగా చెప్పారు. షార్టు రూట్సును వేలం చేయడంలేదు, లాంగు రూట్సు నేషనలైజు చేస్తున్నామనే టటువంటి పాలసీ చెప్పారు. అయితే అసలు నేషనలైజేషను ఆఫ్ బసెసు యెందుకు వచ్చింది. పర్మిటు సిస్టంలో వాతావరణం కలుషితం అయింది. పర్మిటు యిచ్చిన వాడు బాగుపడడం లేదు. సర్వీసుకూడా దెబ్బ తింటుంది. రేట్సు ఫేర్సు పెరిగి పోవడం రాజకీయాలు ప్రవేశించి వాతావరణం కలుషితం అయింది. కృష్ణాజిల్లా నుంచి గుంటూరు, కృష్ణా నుంచి వెస్టు గోదావరి వరకు నేషనలైజు చేసిచేసి ఫేజ్డు ప్రోగ్రాంలో బస్సులను నేషనలైజు చేద్దామనుకున్నాము. నాకు యిది అర్థంకావడం లేదు. గవర్నమెంటు యీ విధానం అవలంబించినట్లయితే చాలా అపఖ్యాతి పాలవు తుంది. గవర్నమెంటుకు ఒక వార్నింగు యిస్తున్నాను. నేషనలైజుచేసి సర్వీసులను నడపడానికి సమర్థవంతులను నియమించి ప్రోత్సహించాలి. బస్సురూట్సును నేషనలైజు చేయకపోతే పర్మిటు సిస్టంలో పర్మిట్సును సంపాదించి లక్ష రూపాయలకు రెండు లక్ష రూపాయలకు అమ్ముకొనడం జరుగుతుంది. వాతావరణం కలుషితం అవుతుంది కనుక

గవర్నమెంటు నా హెచ్చరింగును లెక్క చేయకపోతే చాలా నష్టానికి గురి అవుతుందని హెచ్చరిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు:—అధ్యక్షా, ఈ విషయములో మా పార్టీకి ఒక నిశ్చితమైన సిద్ధాంతము వుంది. మేము అసలు nationalisation కు ఒప్పుకోము, nationalisation చేసినందువల్ల వచ్చిన పరిస్థితులు చూడండి. ఈనాడు హైదరాబాదు నుంచి విజయవాడ గాని, నెల్లూరుగాని పోతూవుంటే బస్సులు ఎక్కడి కక్కడ నిలబడి పోతున్నవి. మనిషికి ఎప్పుడూకూడ తనది అనే భావన ఏర్పడిన నాడే competetive spirit ఏర్పడుతుంది competetive spirit వుండాలనే భావన ప్రభుత్వానికి లేదు. T. V. S. కంపెనీకి సంబంధించిన లారీలు గాని, బస్సులు గాని చూసి గవర్నమెంటు run చేసే బస్సుల విషయము చూస్తే మనకు వ్యత్యాసము కన్పిస్తున్నది. దానికి కారణం competetive spirit లేకపోవడమే. డబ్బు వెచ్చించడము. డబ్బు పోవడము. ప్రజలకు సుఖం లేకపోవడము జరుగుతున్నది. విజయవాడలో చూస్తే చాల డొక్కు బస్సులు వుంటున్నవి. చేరతాయో, చేరవో తెలియదు. ఇంతకు ముందు nationalisation కావాలని వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పేవారు వారే ఇప్పుడు చెబుతున్నారు అంటే వారు నాకు support చేస్తున్నారు అనుకోవాలి. ఒకవేళ వారి సిద్ధాంతము ఏమివున్నా practical గా చూసినప్పుడు ప్రభుత్వానికి దాని యందు సరియైన భావన లేదని అనిపిస్తున్నది. భారీ పరిశ్రమలుగా వుండి, ఒక్క వ్యక్తి చేయలేని వాటి విషయములో ప్రభుత్వము తన డబ్బును వెచ్చించాలిగాని మిగతా వాటిలో పనికి రాదు. ఈ నేషనలైజేషన్ చేయకపోతే పెద్ద పెట్టుబడిదారులు గొప్ప ధనవంతులు అవుతున్నారు అని అంటున్నారు. సింప్సన్ కంపెనీ అధినేత అనంతరామన్ వంటి వారికి slab system లో income tax వేస్తే వారి భార్య చెప్పిందట ఆస్థి అంతయూ తీసుకొని పోయినా ఫరవాలేదు ఇంతటితో నన్నువదలి పెట్టండి, అని అన్నదట అటువంటి వారి మీద పన్నులు వేయవచ్చు. మొత్తము మైన ఈ నేషనలైజేషన్‌ను మేము వ్యతిరేకిస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. శివయ్య :—అధ్యక్షా, నేతిబీరకాయలో నెయ్యి ఎంత వున్నదో, ధర్మాసుపత్రిలో ధర్మము ఎంత వున్నదో, nationalisation of transport లో సోషలిజం అంత వున్నది అని నా అభిప్రాయము. Nationalise చేయాలని ప్రభుత్వము ఉద్దేశ్యము. మేనేజిమెంటు చాల తప్పులు చేస్తున్నది. ఈ మేనేజిమెంటు చేయడములో వున్న విషయములో మాలాంటి వారు ఒకటి అర్థము చేసుకోవలసి వుంటుంది. పైకి నేషనలైజు చేయాలని, మేమంతా సోషలిస్టులమని చెప్పుకొనడము లోలోపల దానిని mismanage చేసి loss చూపించడమువల్ల ప్రభుత్వానికి నష్టము వస్తున్నది. Private management కు ఇవ్వాలని చూపించడానికి మార్గమా అనే సందేహము వస్తున్నది. Proper management రావడము లేదు. Proper గా ఎందుకు manage చేయడము లేదనేది ప్రభుత్వము తీవ్రముగా ఆలోచించడము లేదు. ప్రభుత్వము చేసే పనులన్నీ బయటకు ప్రజల కోసము చేస్తున్నామని చెప్పడమే కాని లోలోపల స్వార్థం కోసము పని చేస్తున్నారనే సందేహము మాకు వున్నది. ఆ

సందేహమును పోగొట్టడానికి R. T. C. లో సక్రమమైన పరిపాలన ఎందుకు పెట్ట కూడదు. ఇది పెద్ద సంస్థయా? దానిని manage చేయలేక పోతే ఎట్లా? మద్రాసు వెళ్ళి చూసి రమ్మని మనండి. అక్కడ బ్రహ్మాండముగా పని చేస్తున్నవి. సరిగా గం 5-10 నిమిషాలకు బస్సు అంటే ఆ రోజునే గం 5-10 నిమిషాలకు బస్సు వస్తుంది. తిరుపతి నుంచి ఇక్కడకు బస్సులో రావాలంటే ఆ అవస్థ దేవునికీ తెలియాలి. రైలులో నిలబడి వచ్చినా బాగుంటుందేమో కాని బస్సులో ప్రయాణము చేయడము కష్టము అని మనవిచేస్తున్నాను. Bus లో ప్రయాణము చేయడానికి free passes ఇవ్వాలని సభ్యులు కోరుతున్నారు. కాని బస్సులలో ప్రయాణము ఎంత కష్టమో దేవునికే తెలియాలి ప్రభుత్వము తీవ్రముగా ఆలోచన చేసి సక్రమమైన సంస్థగా ఏర్పాటు చేస్తేనే దేశానికి మోక్షము లేకపోతే పెద్ద ప్రమాదమును ముందు ముందు ప్రభుత్వము నెత్తిన వేసుకోవలసివస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు):—అధ్యక్షా, ప్రభుత్వము చేపట్టిన ప్రతి దానిలో దుర్వినియోగము, లంచగొండి తనం mismanagement ఎక్కువ జరుగు తోందనే దానికి తార్కాణము మన R.T.C. అని మనవిచేస్తున్నాను. నేషనలైజేషన్ చేసిన తరువాత ప్రయాణీకులు చాల కష్టపడుతున్నారు. మాకు ప్రక్కన వున్న తూర్పుగోదావరి జిల్లాలో ప్రైవేటు బస్సులు నడుస్తున్నవి. రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు అను పెద్ద కంపెనీ వుంది వారు చాల correct గా బస్సులు నడుపుతు న్నారు. మా జిల్లాలో గవర్నమెంటు బస్సులే నడుస్తున్నవి. ఏ బస్సు టైముకు బయలుదేరదు. 2 రోజులలో పని వుందను కొంటే 10 రోజుల ముందు బయలు దేరితేగాని గమ్యాన్ని చేరుతామో లేదో చెప్పలేము. బస్సులు వస్తూవుంటే మా వాళ్లు అంటూవుంటారు. తప్పుకోండి ప్రక్కకు సంజీవరెడ్డిగారి బస్సు వస్తోందని అంటారు. ప్రజల సౌకర్యము కోసమే నేషనలైజేషన్ చేస్తున్నామని ప్రభుత్వము చెబుతుంది కాని నూటికి నూరు పాళ్ళు వ్యతిరేకముగా వుంది పరిస్థితి. ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు. ఒకనాడు రైలుకి ఒక ప్రయాణికుడు వెళ్ళాడుట బండి 2 గంటలకు ప్లాట్ ఫరమ్‌కి వచ్చింది. ప్యాసెంజర్సు అంతా వెళ్ళి driver కి ఒక దండ వేశారట ఎందుకు అని అడిగితే ఇండియన్ రైల్వేలో ఎప్పుడు ఇంతవరకు బండి కరెక్టుగా రాలేదు. ఇవాళ వచ్చింది కాబట్టి ఈ దండ వేస్తున్నామని చెబితే కాదు. నిన్న రెండు గంటలకు రావలసినది. ఈ రోజు 2 గంటలకు వచ్చింది అని చెప్పాడుట అలాగే R. T. C. buses ఏ టైముకు బయలు దేరుతాయో, ఏమిటో తెలియదు. Conductor దయవుండి బస్సు ఆపిస్తే బస్సు ఎక్కడము తప్ప ఈ బస్సు ఈ టైముకు వస్తుంది. వెళ్ల వచ్చును అనే గారంటీ లేదు. Private buses, Government buses రెండూ నడిపితే ఎవ్వరూ గవర్నమెంటు బస్సులలో ప్రయాణము చెయ్యరు. అనేక ప్రైవేటు బస్సుల యజమానులు ప్రభుత్వానికి taxes కట్టి, లంచాలు యిచ్చినా వారి లాభాలు వస్తున్నవి కాని corresponding గా ప్రభుత్వ బస్సులకు లాభాలు రావడము లేదు. లాభము వచ్చిందని audit లో చెప్పవచ్చు. ఖర్చు పెట్టిన దానిమీద వచ్చిన లాభమా? బస్సులు కొనడానికి ఎంత పెట్టుబడి పెట్టారు. టైర్లు

అరుగుదల ఎంత? ఇవన్నీ పోను నికరాదాయం చూస్తే తప్పకుండా loss మీద నడుస్తున్నట్లు తేలుతుంది ప్రైవేటుబస్సులు 20 సంవత్సరాల వరకుపాడు అవవు R.T.C. buses 5 సంవత్సరాలకే condemn అయిపోతాయి. ఎందుకూ పనికిరాని బస్సులు డిపోలలో చూస్తున్నాము. కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిన ఈ డిపార్టుమెంటు పైన ఎవ్వరికి బాధ్యత లేదు. ప్రజలకు సౌకర్యము కలుగుతున్నదనే భావము create చేయాలి. Private buses వద్దు అనే భావము తీసుకుని రావాలి. ఈనాడు nationalise చేసిన తరువాత గవర్నమెంటు బస్సులు వద్దు Private buses కావాలనే ధోరణి ప్రజలలో వుంది. Socialistic Pattern of Society కాంగ్రెసువారి ధ్యేయము అన్నారు కాని ఇది Congress Pattern of Socialism అని Socialistic Pattern of Society కాదని మనవిచేస్తున్నాను. సోషలిజంవలన ప్రజలకు సౌకర్యాలు కల్గాలి కాని అట్లా జరగడము లేదని మనవిచేస్తున్నాను.

The House then adjourned till Half-Past-Eight of the Clock, on Tuesday (the 1 st August 1967.)